RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 311, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 14 - ఫిబ్రవరి - 2026 , వెల రూ.5/-






**మున్సిపాలిటీల ఎన్నికల ఫలితాలు**

| మున్సిపాలిటీ | వార్డులు | కాంగ్రెస్ | భారాస | భాజపా | ఇతరులు |
|---|---|---|---|---|---|
| జనగామ | 30 | 12 | 13 | | సీపీఎం 1, ఇతరులు 4 |
| స్టేషన్‌ఘన్‌పూర్ | 18 | 13 | 5 | | – – |
| నర్సంపేట | 30 | 21 | 6 | 1 | సీపీఎం 1, ఇతరులు 1 |
| వర్ధన్నపేట | 12 | 5 | 6 | – | 1 |
| పరకాల | 22 | 13 | 6 | 3 | – |
| డోర్నకల్ | 15 | 11 | 4 | – | – |
| కేసముద్రం | 16 | 8 | 8 | – | – |
| మహబూబాబాద్ | 36 | 13 | 11 | 1 | సీపీఎం 3, సీపీఐ 3, ఇతరులు 5 |
| మరిపెడ | 15 | 9 | 5 | – | 1 |
| తొర్రూరు | 16 | 7 | 9 | – | – |
| భూపాలపల్లి | 30 | 16 | 10 | 2 | సీపీఐ 1, ఇతరులు 1 |
| ములుగు | 20 | 12 | 5 | 1 | 2 |
| చొప్పదండి | 14 | 10 | 1 | 3 | – |
| హుజూరాబాద్ | 30 | 16 | 8 | 5 | 1 |
| జమ్మికుంట | 30 | 10 | 12 | 4 | ఏఐఎఫ్‌బీ 1, ఇతరులు 3 |
| ధర్మపురి | 15 | 15 | – | – | – |
| జగిత్యాల | 50 | 23 | 4 | 6 | ఎంఐఎం 2, ఇతరులు 15 |
| కోరుట్ల | 33 | 18 | 8 | 6 | 1 |
| మెట్‌పల్లి | 26 | 6 | 6 | 10 | 4 |
| రాయికల్ | 12 | 3 | 3 | 5 | 1 |
| సిరిసిల్ల | 39 | 6 | 27 | 5 | 1 |
| వేములవాడ | 28 | 13 | 5 | 8 | 2 |
| మంథని | 13 | 11 | 1 | – | ఏఐఎఫ్‌బీ 1 |
| పెద్దపల్లి | 36 | 27 | 1 | 1 | ఏఐఎఫ్‌బీ 5, ఇతరులు2 |
| సుల్తానాబాద్ | 15 | 12 | 1 | 1 | ఏఐఎఫ్‌బీ 1 |
| ఆదిలాబాద్ | 49 | 11 | 6 | 21 | ఎంఐఎం 6, ఇతరులు 5 |
| భైంసా | 26 | 1 | – | 6 | ఎంఐఎం 12, ఇతరులు 7 |

# హస్తానికి 'పుర'స్కారం

- ★ మూడు కార్పొరేషన్లు, 66 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్‌కు స్పష్టమైన ఆధిక్యం
- ★ ఇతరుల మద్దతుతో మరో మూడు నగరపాలికలు, మరికొన్ని మున్సిపాలిటీలను చేజిక్కించుకునే అవకాశం..
- ★ భారాసకు 13 పురపాలికల్లో మెజారిటీ
- ★ కరీంనగర్ కార్పొరేషన్ ఒక్కటే భాజపాకు దక్కే ఛాన్స్
- ★ 37 మున్సిపాలిటీల్లో హంగ్ పరిస్థితి



**ఎవరికెన్ని**

| | కాంగ్రెస్ | భారాస | భాజపా | ఇతరులు |
|---|---|---|---|---|
| మొత్తం వార్డులు: 2582 (ఒక వార్డు ఎన్నిక వాయిదా పడింది) | 1347 | 716 | 261 | 257 |
| మొత్తం డివిజన్‌లు: 414 (ఒక డివిజన్ ఫలితం రావాల్సిఉంది) | 191 | 63 | 76 | 83 |

| మున్సిపాలిటీ | వార్డులు | కాంగ్రెస్ | భారాస | భాజపా | ఇతరులు |
|---|---|---|---|---|---|
| ఏదులాపురం | 32 | 24 | 2 | – | సీపీఎం2, సీపీఐ3, ఇతరులు1 |
| కల్లూరు | 20 | 12 | 7 | – | 1 |
| మధిర | 22 | 18 | 1 | – | 3 |
| సత్తుపల్లి | 23 | 17 | 6 | – | – |
| వైరా | 20 | 12 | 5 | – | సీపీఎం1, సీపీఐ1, ఇతరులు1 |
| అశ్వారావుపేట | 22 | 17 | 2 | 1 | 2 |
| ఇల్లెందు | 24 | 19 | 3 | – | 2 |

హైదరాబాద్: తెలంగాణలో హోరాహోరీగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసింది. అత్యధిక నగరపాలక, పురపాలక సంఘాలను కైవసం చేసుకుంది. కొన్ని చోట్ల స్వీప్ చేసింది. విపక్ష భారాస ఏ నగరపాలక సంస్థనూ గెలుచుకోలేకపోగా.. పురపాలక సంఘాల్లో కూడా ఓ మేరకు మాత్రమే ఫలితాలు సాధించింది. భాజపా ఏ కార్పొరేషన్‌లోనూ పూర్తి ఆధిక్యం సాధించలేకపోయినా.. మిగతా..2లో

## సేవా తీర్థ్ ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ

- మహిళా, యువత, రైతులకు సంబంధించిన ఫైళ్లపై ప్రధాని మోదీ సంతకాలు
- లక్పతి దీదీ పథకం లబ్ధిదారుల సంఖ్య ఆరు కోట్లకు పెంపు
- యాక్సిడెంట్ల బాధితులకు లక్షన్నర వరకు నగదు రహిత చికిత్స పథకానికి ఆమోదం


2

## 'ఏఐ' ఎఫెక్ట్... స్టాక్ మార్కెట్లకు భారీ నష్టాలు



2లో

వరుసగా రెండో రోజూ భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

1,048 పాయింట్లు పతనమైన సెన్సెక్స్, 336 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ

భారత ఔట్‌సోర్సింగ్ మోడల్‌పై ఏఐ ప్రభావం చూపుతుందనే ఆందోళనలే కారణం

## తారిఖ్ రెహ్మాన్‌కు ప్రధాని మోదీ అభినందనలు


2లో

న్యూఢిల్లీ: బంగ్లాదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ఏకపక్ష విజయాన్ని నమోదు చేస్తున్న నేపథ్యంలో, ఆ పార్టీ అధినేత రెహ్మాన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందించిన మోదీ.. ఈ విజయం తారిఖ్ రెహ్మాన్ నాయకత్వంపై బంగ్లాదేశ్ ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు.


2

## 'వందేమాతరం' పూర్తి గీతాన్ని పంచుకున్న విజయసాయిరెడ్డి... కీలక వ్యాఖ్యలతో ట్వీట్!

- పూర్తి 'వందేమాతరం' పాడాల్సిందేనన్న విజయసాయిరెడ్డి
- సగం గీతం పాడటం బానిసత్వమేనని వ్యాఖ్య
- విదేశీ మతాల కోసం మన సంస్కృతిని వదులుకోవద్దని పిలుపు
- పూర్తి గీతాన్ని ఆలపించాలన్న కేంద్రం నిర్ణయాన్ని స్వాగతించాలని సూచన

## తిరుమలలో అపచారాలకు నాటి పాలక మండలే కారణం: పవన్ కల్యాణ్


2

- ★ రూ.10 కోట్లతో నిర్మించిన శ్రీకాళహస్తి గిరిప్రదక్షిణ మార్గాన్ని ప్రారంభించిన పవన్ కళ్యాణ్
- ★ పాలకమండళ్లు బాధ్యతగా ఉంటే ఆలయాల్లో అపచారాలు జరగవని వ్యాఖ్య
- ★ గత ప్రభుత్వ హయాంలో తిరుమలలో అనేక తప్పులు జరిగాయని విమర్శ
- ★ ఆలయాల అభివృద్ధి, ధర్మ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని వెల్లడి
- ★ రూ.40 కోట్లతో 22 ప్రధాన ఆలయాలకు రహదారుల నిర్మాణం చేపడుతున్నట్లు ప్రకటన

## ఫీజు రీయింబర్స్‌మెంట్ పై మండలిలో రచ్చ.. వాకౌట్ చేయడం తమకు ఫ్యాషన్ కాదన్న బొత్స


2

- ప్రభుత్వంలో మార్పు వస్తుందనే వాకౌట్ చేస్తున్నామన్న బొత్స
- ఫీజు రీయింబర్స్‌మెంట్ 8 విడతల బకాయిలు ఉన్నాయన్న వైసీపీ ఎమ్మెల్సీ భరత్

## రష్యాతో రక్షణ ఒప్పందం.. ఇక శత్రు దేశాలకు చుక్కలే..



2

న్యూఢిల్లీ: భారత రక్షణ రంగంలో మరో కీలక ముందడుగు పడింది. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అధ్యక్షతన సమావేశమైన డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ (డీఏసీ) రష్యా నుండి 288 ఎస్-400 క్షిపణుల కొనుగోలుకు 'యాక్సెప్టెన్స్ ఆఫ్ నెసెసిటీ' (ఏఓఎన్) కింద పచ్చజెండా ఊపింది. సుమారు 10 వేల కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న

## వాకౌట్ చేయడం వైసీపీకి ఫ్యాషన్‌గా మారింది: నారా లోకేశ్


2

వైసీపీ హయాంలో రూ.4064.59 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయన్న మంత్రి

వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడి

ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదన్న మంత్రి నారా లోకేశ్

శాసనమండలిలో వైసీపీని నిలదీసిన మంత్రి నారా లోకేశ్

# మున్సిపల్ ఎన్నికల విజయం వేళ, ప్రియాంక గాంధీతో రేవంత్ రెడ్డి భేటీ

- మున్సిపల్ ఎన్నికల్లో విజయంపై ప్రియాంక గాంధీ అభినందన
- సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల కారణంగానే ప్రజలు పట్టం కట్టారన్న ముఖ్యమంత్రి
- ప్రజాపాలనకు ఈ ఫలితాలు నిదర్శనమన్న మల్లు భట్టివిక్రమార్క


2లో

## మా గెలుపుతో కల్వకుంట్ల కవితకు సంబంధం లేదు

వడ్డేపల్లి శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు


2లో

వడ్డేపల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకున్న ఫార్వర్డ్ బ్లాక్

ఫార్వర్డ్ బ్లాక్ తరపున పోటీ చేసిన కవిత మద్దతుదారులు

కవిత తమ తరపున ప్రచారం చేయలేదన్న శ్రీనివాస్

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



# రష్యాతో రక్షణ ఒప్పందం.. ఇక శత్రు దేశాలకు చుక్కలే..

మొదటి పేజీ తరువాయి

సుమారు 10 వేల కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న ఈ కొనుగోళ్లలో 120 స్వల్ప శ్రేణి, 168 సుదీర్ఘ శ్రేణి క్షిపణులు ఉన్నాయి. గత ఏడాది మే నెలలో జరిగిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో వినియోగించిన క్షిపణుల నిల్వలను పునరుద్ధరించడంతో పాటు, వైమానిక దళాన్ని మరింత బలోపేతం చేయడం ఈ ఒప్పందపు ప్రధాన ఉద్దేశం. ఈ ప్రక్రియను ఫాస్ట్ ట్రాక్ ప్రొసీజర్ (ఎఫ్‌టీపీ) ద్వారా వేగవంతంగా పూర్తి చేయాలని నిర్ణయించారు. గత ఏడాది పాకిస్తాన్‌తో తలెత్తిన ఉద్రిక్తతల (ఆపరేషన్ సిందూర్) సమయంలో ఎస్-400 వ్యవస్థ తన విశ్వరూపాన్ని ప్రదర్శించింది. పంజాబ్ సరిహద్దు నుంచి ఏకంగా 314 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాక్ యుద్ధ విమానాన్ని కూల్చివేసి రికార్డు సృష్టించింది. ఆదంపూర్, భుజ్ సెక్టార్లలో మోహరించిన ఈ వ్యవస్థకు భయపడి పాక్ తన యుద్ధ విమానాలను అఫ్గానిస్థాన్, ఇరాన్ సరిహద్దులకు తరలించాల్సి వచ్చింది. తాజాగా కొనుగోలు చేయబోయే 400 కి.మీ, 200 కి.మీ, 150 కి.మీ, 40 కి.మీ శ్రేణి క్షిపణులు భవిష్యత్తులో డ్రోన్ దాడులను, శత్రు విమానాలను సమర్థవంతంగా తిప్పికొట్టడానికి సహకరించనున్నాయి. భారత వైమానిక దళం క్షిపణి రక్షణ వ్యవస్థను మరింత పటిష్టం చేసే దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే ఉన్న ఎస్-400 వ్యవస్థలతో పాటు, రష్యాకు చెందిన 'పాంత్సిర్' (ఘుత్ంఅతీ) స్వల్ప శ్రేణి వ్యవస్థలను కూడా అనుసంధానం చేయాలని ప్రతిపాదించింది. ఈ రెండు వ్యవస్థల కలయికతో సరిహద్దుల్లో 'టూ-లేయర్' రక్షణ కవచం ఏర్పడనుంది. ఇది ముఖ్యంగా కామికాజ్ డ్రోన్లు, ఇతర వైమానిక దాడుల నుండి భారత గగనతలాన్ని కాపాడుతుంది. ఈ ఏడాది జూన్, నవంబర్ నెలల్లో భారత్ కు మరిన్ని ఎస్-400 వ్యవస్థలు అందనున్నట్లు సమాచారం. కేవలం క్షిపణులే కాకుండా, త్రివిధ దళాల ఆధునీకరణ కోసం మొత్తం 3.60 లక్షల కోట్ల రూపాయల విలువైన ప్రతిపాదనలకు రక్షణ మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా వైమానిక దళం కోసం మల్టీ-రోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఎంఆర్ఎఫ్ఏ), రాఫెల్ యుద్ధ విమానాలు, హై-ఆల్టిట్యూడ్ శాటిలైట్లను కొనుగోలు చేయనున్నారు. వీటిలో మెజారిటీ యుద్ధ విమానాలను 'మేక్ ఇన్ ఇండియా' కింద భారత్‌లోనే తయారు చేయనున్నారు. అదేవిధంగా నౌకాదళం కోసం పి-8ఐ విమానాలు, ఆర్మీ కోసం విభవ్ యాంటీ-ట్యాంక్ మైన్లు, టీ-72 ట్యాంకుల ఆధునీకరణకు కూడా నిధులు కేటాయించారు.

# వాకౌట్ చేయడం వైసీపీకి ఫ్యాషన్‌గా మారింది: నారా లోకేశ్

మొదటి పేజీ తరువాయి

అమరావతి: వైసీపీ హయాంలో రూ.4064.59 కోట్ల మేర ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని విద్య, ఐటీ శాఖల మంత్రి మంత్రి నారా లోకేశ్ అన్నారు. వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే వీటిపై చర్చించేందుకు రావాలని, తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదని హితవు పలికారు. వాకౌట్ చేయడం వైసీపీకి ఫ్యాషన్‌గా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. ముందుగా మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, విపక్ష నేత బొత్స సత్యనారాయణ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు అన్న కాంటీన్లు మూసివేయబోమని సభలో చెప్పి మాటతప్పారని, ఇప్పుడు వైసీపీ పాలనలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేవంటూ నీతులు చెబుతున్నారని అన్నారు. దీనిపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ, మండలి వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేవని చెబుతున్నారని, 2020-2021 ఏడాది క్యూ-4 పెండింగ్ 683.1 కోట్లు, 2023-24 క్యూ-2, క్యూ-3, క్యూ-4 బకాయిలు 1753.98 కోట్లు, 2023-24 ఏడాది గమనిస్తే ఎంటీఎఫ్ ఎరియర్లు సుమారు రూ.895 కోట్లు బకాయిలు పెట్టారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించినట్లు సభ్యులు చెబుతున్నారని, ప్రభుత్వం మారే సమయంలోనూ రూ.645 కోట్ల బకాయిలు చెల్లించలేదని అన్నారు. తాను ఈ విషయాలను పూర్తి ఆధారాలతో చెబుతున్నానని లోకేశ్ అన్నారు. విద్యాశాఖ మంత్రిగా మాట్లాడేందుకు



తనకు హక్కు ఉందని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలపై బొత్స స్పందిస్తూ, వైసీపీ హయాంలో రూ.4 వేల కోట్ల బకాయిలు లేవని, రెండు వాయిదాలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఈ ప్రభుత్వం ఇంటర్ విద్యను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నట్లు చెప్పారు.

వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం

వైసీపీ వాకౌట్ చేయడంపై నారా లోకేశ్ స్పందించారు. "నిజాలు చేదుగా ఉంటాయి. వైసీపీ సభ్యులు అబద్ధాలు చెప్పి బయటకు వెళుతున్నారు. ఇంటర్ విద్యపై దృష్టి పెట్టడం లేదంటున్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 70 వేల మంది విద్యార్థులు పెరిగారు. అదీ ఈ ప్రభుత్వ చిత్తశుద్ధి. వైసీపీ ఐదేళ్ల కాలంలో కనీసం పుస్తకాలు, బ్యాగ్స్ ఇవ్వలేదు. మధ్యాహ్న భోజనం రద్దు చేసి వెళ్లిపోయారు. ఇప్పుడు మమ్మల్ని ప్రశ్నించే నైతిక హక్కు లేదు. మేం ఇంటర్ లో మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్ధరించాం. పుస్తకాలు ఇస్తున్నాం. టెన్త్, ఇంటర్ విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నాం. వాకౌట్ చేయడం వైసీపీకి ఫ్యాషన్. ఈ తలుపు నుంచి వెళతారు. హాయిగా టీ తాగి ఆ తలుపు నుంచి వస్తారు" అని ఎద్దేవా చేశారు. చిత్తశుద్ధి ఉంటే వైసీపీ మా ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తమకు చిత్తశుద్ధి ఉంది కాబట్టే సమాధానం ఇస్తున్నామని అన్నారు. సమస్యలు లేవని మేం చెప్పడం లేదన్నారు. వాటిని వినడానికి అలాగే పరిష్కరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. పరదాలు కట్టుకుని తాము తిరగడం లేదని మంత్రి లోకేశ్ అన్నారు. ఇప్పుడు అసెంబ్లీకి ముఖ్యమంత్రి వస్తుంటే ప్రజలు నవ్వుతూ చేతులు ఊపుతున్నారని, గత ముఖ్యమంత్రి మాత్రం రోడ్లపై 3వేల మంది పోలీసులను పెట్టేవారని ఎద్దేవా చేశారు. నాడు యుద్ధవాతావరణం ఉండేదని అన్నారు. ఇప్పుడు ప్రజలు ప్రశాంతంగా, హాయిగా తిరగగలుగుతున్నారని, ఇదీ తమ చిత్తశుద్ధి అన్నారు. ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదని, విపక్ష నేతను పిలిపించాలని అన్నారు. వైసీపీ హయాంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరం అయ్యారని విమర్శించారు. ప్రశ్నించే హక్కు తనకు ఉందని, వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

## తారిఖ్ రెహ్మాన్‌కు ప్రధాని మోదీ అభినందనలు

మొదటి పేజీ తరువాయి

ఈ విజయం తారిఖ్ రెహ్మాన్ నాయకత్వంపై బంగ్లాదేశ్ ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. పొరుగు దేశంతో ఉన్న సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు, ఉమ్మడి అభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు కొత్త ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రభుత్వానికి భారత్ పూర్తి సహకారం అందిస్తుందని ప్రధాని మోదీ తన పోస్ట్‌లో స్పష్టం చేశారు. 'ప్రగతిశీల, సమ్మిళిత బంగ్లాదేశ్‌కు భారత్ ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తుంది' అని ఆయన తన సందేశంలో ఉద్ఘాటించారు. 2024లో చెలరేగిన విద్యార్థి ఉద్యమం తర్వాత షేక్ హసీనా ప్రభుత్వం పతనమై, అనంతరం జరిగిన సాధారణ ఎన్నికలు ఇవే కావడం విశేషం. ఈ చారిత్రాత్మక మార్పు నేపథ్యంలో, ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో కొత్త అధ్యాయం మొదలవుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. బంగ్లాదేశ్‌లోని మొత్తం 299 నియోజకవర్గాలకు గాను, ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం బీఎన్‌పీ, దాని మిత్రపక్షాలు 177 స్థానాల్లో విజయం సాధించి స్పష్టమైన మెజారిటీ దిశగా దూసుకుపోతున్నాయి. మొత్తం 237 స్థానాల లెక్కింపు పూర్తి కాగా, మిగిలిన 62 స్థానాల్లో లెక్కింపు కొనసాగుతోంది. ఈ ఎన్నికల ద్వారా 17 ఏళ్ల ప్రవాసం తర్వాత తారిఖ్ రెహ్మాన్ తిరిగి అధికార పీఠాన్ని అధిష్టించేందుకు మార్గం సుగమమైంది. బీఎన్‌పీకి ప్రధాన పోటీదారుగా భావించిన జమాతే ఇస్లామీ, దాని మిత్రపక్షాలు కేవలం 53 స్థానాలకే పరిమితమయ్యాయి. షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ పోటీలో లేకపోవడంతో, ప్రధాన పోరు బీఎన్‌పీ, జమాతే ఇస్లామీ మధ్యే నెలకొంది. అయితే, బంగ్లాదేశ్ ఓటర్లు తారిఖ్ రెహమాన్ నేతృత్వంలోని బీఎన్‌పీకే పట్టం కట్టారు.

## 'ఏఐ' ఎఫెక్ట్... స్టాక్ మార్కెట్లకు భారీ నష్టాలు

ఢిల్లీ: భారత ఈక్విటీ మార్కెట్లు వరుసగా రెండో రోజు కూడా భారీ నష్టాల్లో ముగిశాయి. శుక్రవారం ట్రేడింగ్‌లో అమ్మకాల సునామీ వెల్లువెత్తడంతో సూచీలు కుప్పకూలాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కారణంగా భారత ఔట్‌సోర్సింగ్ మోడల్‌కు ముప్పు వాటిల్లుతుందనే అంతర్జాతీయ ఆందోళనలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను తీవ్రంగా దెబ్బతీశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 1,048 పాయింట్లు నష్టపోయి 82,626 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 336 పాయింట్లు పతనమై 25,471 వద్ద ముగిసింది. బెంచ్‌మార్క్ సూచీలతో పాటు మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లలోనూ అమ్మకాల ఒత్తిడి కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 1.71 శాతం పడిపోగా, స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 1.79 శాతం మేర క్షీణించింది. రంగాల వారీగా చూస్తే అన్ని సూచీలు నష్టాల్లోనే ముగిశాయి. ముఖ్యంగా నిఫ్టీ మెటల్ ఇండెక్స్ 3.31 శాతం పతనమై టాప్ లూజర్‌గా నిలిచింది. రియల్టీ, ఐటీ, ఎఫ్ఎంసీజీ రంగాలు కూడా భారీ నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ 50లోని 44 షేర్లు నష్టాల్లో ముగియడం మార్కెట్ బలహీనతను సూచిస్తోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 6 పైసలు బలహీనపడి 90.61 వద్ద ట్రేడ్ అయింది. సాంకేతికంగా నిఫ్టీ తన కీలకమైన 21, 50, 100-రోజుల చలన సగటుల దిగువకు పడిపోయిందని విశ్లేషకులు తెలిపారు. "బ్యాంక్ నిఫ్టీ స్వల్పకాలిక కన్సాలిడేషన్ రేంజ్ నుంచి కిందకి జారింది. ఇది స్వల్ప లాభాల స్వీకరణను సూచిస్తుంది. అయితే, 59,700 వద్ద ఉన్న 20-రోజుల చలన సగటు కీలక మద్దతుగా కొనసాగుతోంది" అని ఎల్కేపీ సెక్యూరిటీస్ టెక్నికల్ అనలిస్ట్ వత్సల్ భువా వివరించారు.

# మున్సిపల్ ఎన్నికల విజయం వేళ, ప్రియాంక గాంధీతో రేవంత్ రెడ్డి భేటీ

హైదరాబాద్: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన వేళ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీతో భేటీ అయ్యారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ భారీ విజయం సాధించడంపై వారి మధ్య చర్చ జరిగింది. అత్యధిక మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను దక్కించుకోవడంపై హర్షం వ్యక్తం చేసిన ప్రియాంక గాంధీ... రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి అభినందనలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కారణంగానే ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించారని ఈ సందర్భంగా ప్రియాంక గాంధీతో రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ గెలుపుపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క స్పందించారు. రెండున్నరేళ్ల ప్రజాపాలనకు ఈ ఫలితాలు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ సంక్షేమ, అభివృద్ధి పాలనకు ప్రజలు పట్టం కట్టారని అన్నారు. ఈ ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకం, విశ్వాసం ఆదరణగా మారిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా శ్రమించారని ప్రశంసించారు.

## బీఆర్ఎస్ మంచి ఫలితాలు సాధించింది.. కొత్తగూడెంలో వారికి ఓపెన్ ఆఫర్ ఇచ్చాం: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

కొత్తగూడెం కార్పొరేషన్‌లో 60 స్థానాలకు గాను సీపీఐ 29 సీట్లు గెలుచుకుందని, తాము 8 నుంచి 10 చోట్ల గెలిచామని కేటీఆర్ అన్నారు. సింగరేణిలో జరుగుతున్న అక్రమాలకు వ్యతిరేకంగా పోరాటం చేసేందుకు కొత్తగూడెంలో తాము బేషరతుగా సీపీఐకి మద్దతిస్తామని ఆయన ప్రకటించారు. ఈ మేరకు ఎమ్మెల్యే సాంబశివరావుతో మాట్లాడినట్లు చెప్పారు. సింగరేణిలో రూ.6 వేల కోట్ల బొగ్గు కుంభకోణం జరిగిందని, దీనిని అడ్డుకునేందుకు మీతో కలిసి వస్తామని సీపీఐకి ఓపెన్ ఆఫర్ ఇచ్చామని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి సింగరేణికి అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ దోపిడీ చేస్తుంటే బీజేపీ ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు.

మేం మాత్రమే ప్రత్యామ్నాయం

తెలంగాణలో బీఆర్ఎస్ మాత్రమే ప్రత్యామ్నాయమని ప్రజలు నిన్న పంచాయతీ, నేడు మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో స్పష్టం చేశారని కేటీఆర్ అన్నారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మాత్రమే సమస్యలపై పోరాడుతుందని ప్రజలు తేల్చి చెప్పారని అన్నారు. కలిసొచ్చే లౌకికవాద పార్టీలను కలుపుకుని ముందుకు సాగుతామని ఆయన అన్నారు. ఇదే ఉత్సాహంతో జీహెచ్ఎంసీ, జిల్లా పరిషత్ ఎన్నికల్లో పోటీ చేస్తామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి మంచి భవిష్యత్తు ఉందనడానికి ఈ ఫలితాలు నిదర్శనమని అన్నారు. ఓడిపోయిన వారు నిరాశపడవద్దని ఆయన సూచించారు. అధికార పార్టీ అంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో 80 నుంచి 90 సీట్లు గెలుచుకోవాలని అన్నారు. బీఆర్ఎస్ 15, హంగ్ 30 మున్సిపాలిటీలు పోను కాంగ్రెస్ ఎన్ని గెలుచుకుందో ఆలోచించాలని అన్నారు.

## 'వందేమాతరం' పూర్తి గీతాన్ని పంచుకున్న విజయసాయిరెడ్డి... కీలక వ్యాఖ్యలతో ట్వీట్!

అమరావతి: ఇప్పటివరకు మనం పాడుతున్న వందేమాతరం గీతం సగమేనని తెలుసా?... అయితే పూర్తి గీతం ఎలా ఉంటుందో రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి తన ట్వీట్ లో పంచుకున్నారు. వందేమాతరం' పూర్తి గీతాన్ని తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంటూ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటివరకు పాడిన సగం గీతం బానిసత్వానికి నిదర్శనమని, ఈ దుస్థితిని మార్చి పూర్తి 'వందేమాతరం' గీతాన్ని ఆలపించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతిఒక్కరూ సమర్థించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విజయసాయి తన అభిప్రాయాన్ని వివరిస్తూ, "విదేశీ పాలకులు వెళ్లిపోయినా, విదేశీ మతాలు మన మధ్యే మిగిలిపోయాయి. అవి మన సంస్కృతిపై పరిపాలన చేయాలని చూస్తున్నాయి. భారతదేశంలో పుట్టిన మనకు మనసు ఉండదా? ఇప్పటికీ బానిసత్వపు సంకెళ్లేనా?'' అని ప్రశ్నించారు. గత 120 సంవత్సరాలుగా విదేశీ మతాల వారు ఏమనుకుంటారోనన్న భయంతోనే సగం 'వందేమాతరం' గీతాన్ని పాడామా..? అని ఆయన నిలదీశారు. "మన జాతీయ గేయంలో మన అమ్మవార్ల పేర్లు ఉండకూడదా?" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుస్థితిని మార్చి, పూర్తి 'వందేమాతరం' గీతాన్ని పాడాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అందరూ స్వాగతించాలని విజయసాయిరెడ్డి కోరారు.

## సేవా తీర్థ్ ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ సేవా తీర్థ్ ప్రారంభించారు. గణపతి పూజతో పీఎంవో కార్యాలయం ప్రారంభమైంది. మహిళా, యువత, రైతులకు సంబంధించిన ఫైళ్లపై ప్రధాని మోదీ సంతకాలు చేశారు. యాక్సిడెంట్ల బాధితులకు లక్షన్నర వరకు నగదు రహిత చికిత్స పథకానికి ఆమోదం తెలిపారు. లక్పతి దీదీ పథకం లబ్ధిదారుల సంఖ్య ఆరు కోట్లకు పెంచారు. అగ్రికల్చర్ మౌలిక సదుపాయాల నిధి 2 లక్షల కోట్లకు పెంపు ఫైళ్లపై మోదీ సంతకాలు చేశారు. సౌత్ బ్లాక్ నుంచి నూతన చిరునామాకు పీఎంవో మారింది. పీఎంఓతోపాటు జాతీయ భద్రతా మండలి సచివాలయం, కేబినెట్ సెక్రెటేరియట్ కూడా సేవా తీర్థ్‌లోనే కొలువుదీరాయి. సేవా తీర్థ్‌తో పాటు కర్తవ్య భవన్ 1,2ను మోదీ ప్రారంభించనున్నారు. బ్రిటిష్ కాలం నాటి సౌత్ బ్లాక్‌లో ప్రధాని కార్యాలయంలో కొనసాగుతుంది. కార్యాలయం పాతబడడం, మారుతున్న కాలానికి అనుగుణంగా లేకపోవడంతో నూతన కార్యాలయం ఏర్పాటు చేశారు. కర్తవ్య భవన్‌లో ఆర్థిక, రక్షణ, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్పొరేట్ వ్యవహారాలు ,విద్య, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, న్యాయ శాఖ, ఐఅండ్‌బి శాఖ, వ్యవసాయం, రసాయనాలు ఎరువుల మంత్రిత్వ శాఖ, గిరిజన మంత్రిత్వ శాఖ సహా పలు కార్యాలయాలు ఏర్పాటయ్యాయి. ఉద్యోగులు మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేలా అధునాతన సౌకర్యాలతో నూతన కార్యాలయాలు ఏర్పాటు చేశారు. భవన సముదాయంలో స్మార్ట్ యాక్సెస్ కంట్రోల్, నిఘా నెట్వర్క్, అత్యవసర ప్రతిస్పందన మౌలిక సదుపాయాలు, సమగ్ర భద్రత సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

## మా గెలుపుతో కల్వకుంట్ల కవితకు సంబంధం లేదు
### వడ్డేపల్లి శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత మద్దతు పలికిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి చెందిన అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు. మొత్తం 10 వార్డులకు గాను 8 వార్డుల్లో సింహం గుర్తుపై గెలిచి సంచలనం సృష్టించారు. ఈ గెలుపు చర్చనీయాంశంగా మారుతున్న వేళ, కవిత విజయం గురించి చర్చ ప్రారంభమైన వేళ... ఆమెకు షాక్ తగిలింది. తమ విజయంతో కవితకు ఎలాంటి సంబంధం లేదని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తరపున గెలిచిన వడ్డేపల్లి శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం ఓ న్యూస్ చానల్ తో వడ్డేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... తమ విజయంతో జాగృతికి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి బీఫారం తీసుకోవడానికి వెళ్లినప్పుడు కవిత తమకు జాగృతి కండువా కప్పారని... కానీ, ఆమె తమ తరపున ప్రచారానికి వచ్చిందే లేదని చెప్పారు. ప్రచారంలో తాము కవిత కండువా వేసుకున్నది కూడా లేదని, ఆ రోజు తర్వాత కవితతో తాము మాట్లాడింది కూడా లేదని తెలిపారు. ఈ గెలుపు తమ సొంతమని చెప్పారు. శ్రీనివాస్ వ్యాఖ్యలపై కవిత ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# హస్తానికి 'పుర'స్కారం

కరీంనగర్‌లో మాత్రం స్వతంత్రుల మద్దతుతో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునే అవకాశం ఉంది. మిగిలిన ఆరు కార్పొరేషన్లలో మూడు చోట్ల కాంగ్రెస్ పూర్తి ఆధిక్యం సాధించగా, మరో మూడుచోట్ల ఇతరుల మద్దతుతో అధికారాన్ని దక్కించుకునే సూచనలున్నాయి. మొత్తం 116 పురపాలక సంఘాలకు ఎన్నికలు జరగ్గా.. 66 చోట్ల హస్తం పార్టీ పూర్తి ఆధిక్యాన్ని సాధించింది. భారాస 13 స్థానాలను గెలుచుకోగా, భాజపాకు ఒక్క మున్సిపాలిటీ కూడా దక్కలేదు. 83 మున్సిపాలిటీల్లో ఆధిపత్యం తమకే దక్కబోతోందని అధికార పార్టీ ప్రకటించింది. ఈ ఫలితాలు కాంగ్రెస్‌లో ఉత్సాహాన్ని రెట్టింపు చేశాయి. ఈ ఎన్నికల ఫలితాలు నిదర్శనమంటూ ఆ పార్టీ శ్రేణులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు. మొత్తం 26 జిల్లాల్లో కాంగ్రెస్ హవా కొనసాగింది. ఉమ్మడి ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లోని మొత్తం మున్సిపాలిటీలు 'హస్త'గతమయ్యాయి. ఉమ్మడి నల్గొండ, కరీంనగర్ జిల్లాల్లో ఒక్కొక్కటి మినహా మిగిలిన స్థానాల్లోనూ ఆ పార్టీ విజయం సాధించింది. ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్, రంగారెడ్డిలో అత్యధిక స్థానాలు కాంగ్రెస్‌కే దక్కాయి.

### 16నే అసలు లెక్క తేలేది..

మొత్తం ఏడు కార్పొరేషన్లలోని మొత్తం 414 డివిజన్లలో కాంగ్రెస్‌కు 190, భాజపాకు 75, భారాసకు 60 దక్కాయి. మున్సిపాలిటీల్లోని 2581 వార్డులకు గాను.. 1347 చోట్ల కాంగ్రెస్ గెలిచి సత్తా చాటింది. భారాసకు 716, భాజపాకు 261 వార్డులు దక్కాయి. మజ్లిస్, సీపీఐ, సీపీఎం, స్వతంత్రులు, ఇతరులకు 257 వార్డులు వచ్చాయి. నగరపాలక సంస్థల్లో డీలా పడిన భారాసకు.. పురపాలక సంఘాల్లో గెలిచిన వార్డులు ఊరటనిచ్చాయి. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ.. గద్వాల జిల్లా వడ్డేపల్లి పురపాలికలో 10 స్థానాలకు గాను 8 చోట్ల గెలిచి సంచలనం సృష్టించింది. 116 మున్సిపాలిటీలను గాను 79 స్థానాల్లో పార్టీలకు స్పష్టమైన మెజారిటీ రాగా.. మిగిలిన 37 స్థానాల్లో హంగ్ ఏర్పడింది. అంతిమంగా ఈ నెల 16న ఏ పార్టీకి ఎన్ని పీఠాలు దక్కుతాయనేది తేలనుంది.

### ఫలించిన కాంగ్రెస్ ప్రచారవ్యూహం

ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. నగరపాలికలను ఆనుకుని ఉన్న జిల్లాల్లో పర్యటించారు. ప్రతి రోజు మంత్రులు, నేతలు, అభ్యర్థులతో టెలికాన్ఫరెన్స్, జూమ్ మీటింగుల ద్వారా అప్రమత్తం చేశారు. పార్టీ అభ్యర్థుల విజయానికి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కార్యక్షేత్రంలోకి దూకారు. తమ రెండేళ్ల పాలనలో సాధించిన విజయాలు, అమలు చేసిన పథకాలపై విస్తృత ప్రచారం చేశారు. 2020 మున్సిపల్ ఎన్నికల్లో అతి తక్కువ సీట్లు పొందిన కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో తన బలాన్ని నిరూపించుకుంది. పురపాలికల్లో 52%వార్డులను సాధించింది.

భారాస వెనకబాటు..

ప్రతిపక్ష భారాస పార్టీ ఈ ఎన్నికల్లో బలం చాటేందుకు ఉత్సాహంగా రంగంలోకి దిగినా ప్రచారంలో వెనకబడింది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, హరీశ్‌రావులు కొన్ని ప్రాంతాల్లోనే ప్రచారం చేయగలిగారు. మిగిలినచోట్ల స్థానికుల నాయకులే ఆ బాధ్యతలు తీసుకున్నారు. పార్టీ నాయకులంతా ప్రభుత్వ వైఫల్యాలనే అస్త్రాలుగా చేసుకొని ప్రచారం చేసినా ఫలితం లేకపోయింది. ఉమ్మడి మెదక్, వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఆ పార్టీకి 13 మున్సిపాలిటీలు దక్కగా.. మరికొన్నిచోట్ల గట్టి పోటీ ఇచ్చింది. 27% మున్సిపల్ వార్డులను భారాస గెలుచుకుంది.

### భాజపా పోరాడినా..

భాజపా కూడా ఈ ఎన్నికలను కీలకంగా భావించింది. తమకు పట్టున్న నగరాలు, పట్టణాల్లో బలాన్ని మరింత పెంచుకునేందుకు పోరాడింది. కిషన్‌రెడ్డి, సంజయ్ సహా పలువురు కేంద్ర మంత్రులు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడణవీస్ సైతం ఎన్నికల ప్రచారపర్వంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాలనలో లోపాలు, కేంద్ర ప్రభుత్వపరంగా రాష్ట్రానికి చేస్తున్న సాయం గురించి వీరంతా విస్తృతంగా ప్రచారం చేసినా.. ఆ పార్టీకి పురపాలక ఎన్నికల్లో 10.10 శాతం వార్డులు మాత్రమే దక్కాయి.ృతికి, వారసత్వానికి చిహ్నాలు. వాటి పరిరక్షణ మనందరి బాధ్యత. గత ప్రభుత్వం ఆలయాల పరిరక్షణను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నేతృత్వంలో ఆలయాల అభివృద్ధికి, ధర్మ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నాం," అని అన్నారు. అరుణాచలంలో మాదిరిగా శ్రీకాళహస్తిలోనూ గిరిప్రదక్షిణ చేయాలన్న కోరిక తనకు ఉందని, త్వరలోనే క్షేత్రాన్ని సందర్శించి స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటానని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గనిర్దేశకత్వంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ వివరించారు. దేవాదాయ శాఖ సహకారంతో రూ.40 కోట్లకు పైగా నిధులతో 22 ప్రధాన దేవాలయాలకు రహదారి వసతి కల్పిస్తున్నామని తెలిపారు. కోటప్పకొండ, వాడపల్లి సహా అనేక క్షేత్రాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల అనంతరం గిరిప్రదక్షిణ మార్గంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామని చెప్పారు. అరుణాచలం తరహాలో ప్రతి పౌర్ణమికీ శ్రీకాళహస్తిలో కైలాసగిరి ప్రదక్షిణ నిర్వహించాలని నూతన పాలక మండలికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నుంచి తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆలయ ఛైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, ఆలయ ఈవో బాపిరెడ్డి, ఇతర అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు.

## తిరుమలలో అపచారాలకు నాటి పాలక మండలే కారణం: పవన్ కల్యాణ్

అమరావతి: పాలక మండళ్లు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే దేవాలయాల్లో ఎలాంటి అపచారాలు, తప్పులు జరగవని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల వంటి పుణ్యక్షేత్రంలోనే ఎన్నో అపచారాలు జరిగాయని, నాటి పాలక మండలి సరిగ్గా పనిచేసి ఉంటే ఆ పరిస్థితి వచ్చేది కాదని ఆయన విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా ఆలయాలను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని సూచించారు. శుక్రవారం సచివాలయం నుంచి శ్రీకాళహస్తి గిరిప్రదక్షిణ మార్గాన్ని పవన్ కల్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించారు. సుమారు రూ.10 కోట్ల వ్యయంతో ఈ రహదారిని నిర్మించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, దేవాదాయ శాఖ కార్యదర్శి డాక్టర్ హరి జవహర్ లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. "మన ఆలయాలు నాగరికతకు, సంస్కృతికి, వారసత్వానికి చిహ్నాలు. వాటి పరిరక్షణ మనందరి బాధ్యత. గత ప్రభుత్వం ఆలయాల పరిరక్షణను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నేతృత్వంలో ఆలయాల అభివృద్ధికి, ధర్మ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నాం," అని అన్నారు. అరుణాచలంలో మాదిరిగా శ్రీకాళహస్తిలోనూ గిరిప్రదక్షిణ చేయాలన్న కోరిక తనకు ఉందని, త్వరలోనే క్షేత్రాన్ని సందర్శించి స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటానని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గనిర్దేశకత్వంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ వివరించారు. దేవాదాయ శాఖ సహకారంతో రూ.40 కోట్లకు పైగా నిధులతో 22 ప్రధాన దేవాలయాలకు రహదారి వసతి కల్పిస్తున్నామని తెలిపారు. కోటప్పకొండ, వాడపల్లి సహా అనేక క్షేత్రాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల అనంతరం గిరిప్రదక్షిణ మార్గంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామని చెప్పారు. అరుణాచలం తరహాలో ప్రతి పౌర్ణమికీ శ్రీకాళహస్తిలో కైలాసగిరి ప్రదక్షిణ నిర్వహించాలని నూతన పాలక మండలికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నుంచి తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆలయ ఛైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, బీజేపీరాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, ఆలయ ఈవో బాపిరెడ్డి, ఇతర అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ పై మండలిలో రచ్చ.. వాకౌట్ చేయడం తమకు ఫ్యాషన్ కాదన్న బొత్స

అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై రచ్చ మొదలైంది. ప్రభుత్వం అసత్యాలు మాట్లాడుతోందని శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఫైర్ అయ్యారు. తమకు వాకౌట్ చేయడం ఫ్యాషన్ కాదని, అలా చేస్తే అయినా కూటమి ప్రభుత్వంలో మార్పు వస్తుందని భావిస్తున్నామని తెలిపారు. తాము సమాధానాలు చెబితే వినాలని, అవాస్తవాలు మాట్లాడటం సరికాదన్నారు. వైసీపీ ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ, రూ.8,500 కోట్లు బకాయిలున్నాయని, కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.700 కోట్లు మాత్రమే చెల్లించిందని, ఇంకా రూ.7,800 కోట్లు పెండింగ్ ఉన్నాయని ఆరోపించారు. జగన్ హయాంలో బకాయిలు ఎప్పటికప్పుడు చెల్లించామని, కూటమి ప్రభుత్వం 8 విడతల బకాయి పెట్టిందని మండిపడ్డారు. మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి స్పందిస్తూ, వైసీపీ సభ్యులు అవాస్తవాలు చెబుతున్నారని, ఏ క్వార్టర్‌కు ఆ క్వార్టర్ చెల్లింపులు చేశామనడం అబద్ధమని అన్నారు. ఇప్పటివరకు రూ.1,859 కోట్లు చెల్లించామని, ఈ విద్యా సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల బకాయిలు పూర్తిగా క్లియర్ చేశామని వివరించారు. కాలేజీలకు ఇప్పటికే చెల్లింపులు చేసిన విద్యార్థుల ఖాతాల్లోకి నగదు జమ చేస్తామని తెలిపారు. బొత్స సత్యనారాయణ మళ్లీ స్పందిస్తూ, గత ప్రభుత్వం రూ.4,000 కోట్లు బకాయి పెట్టిందని చెప్పడం అసత్యమని, ఎన్నికల కోడ్ వల్ల ఒక్క క్వార్టర్ మాత్రమే పెండింగ్ అయిందని, అది కూడా అప్పటి ప్రతిపక్షం (టీడీపీ) ఈసీకి ఫిర్యాదు చేయడం వల్ల జరిగిందని అన్నారు. పెండింగ్ బకాయిలు ఎప్పటికి చెల్లిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి నారా లోకేశ్ కౌంటర్ ఇస్తూ, బొత్స బకాయిలు లేవని చెప్పడం నిజం కాదని, రికార్డుల ప్రకారమే మాట్లాడుతున్నామని అన్నారు. గత ప్రభుత్వం రూ.4,064.59 కోట్లు బకాయిలు పెట్టి వెళ్లిందని, అన్ని ఆధారాలు సభ ముందు ఉంచుతామని స్పష్టం చేశారు.


## ఇప్పుడైనా చెప్పండి... అవి చిన్న మాటలా? మండలిలో నిప్పులు చెరిగిన నారా లోకేశ్

అమరావతి: "ఒక తల్లిని అవమానిస్తూ మాట్లాడితే అవి రెండు చిన్న మాటలు ఎలా అవుతాయి?" అంటూ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి తల్లిని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి అంబటి రాంబాబును అరెస్ట్ చేయడాన్ని సమర్థించారు. వైసీపీ అధినేత జగన్ ఈ అంశాన్ని చిన్నదిగా చూపే ప్రయత్నం చేస్తున్నారంటూ నిప్పులు చెరిగారు. శుక్రవారం నాడు శాసనమండలిలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో, రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని వైసీపీ నేతలు బొత్స సత్యనారాయణ, బొమ్ము ఇజ్రాయేల్ చేసిన ఆరోపణలను లోకేశ్ గట్టిగా తిప్పికొట్టారు. అధికార, ప్రతిపక్ష సభ్యులెవరైనా మహిళలను కించపరిచేలా మాట్లాడకూడదని, అలాంటి వారిని ఎవరూ ప్రోత్సహించవద్దని ఆయన సభకు విజ్ఞప్తి చేశారు. "ఇప్పుడైనా చెప్పండి, అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు తప్పా ఒప్పా? మీరు దాన్ని సమర్థిస్తున్నారా?" అని వైసీపీ సభ్యులను సూటిగా ప్రశ్నించారు. జగన్ రెడ్డి తల్లి అయినా, ఎవరి తల్లైనా, అక్కాచెల్లెళ్లయినా వారిని కించపరిస్తే ప్రజాప్రభుత్వం సహించబోదని ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇప్పటికే స్పష్టం చేశారని లోకేశ్ గుర్తుచేశారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, "మాజీ మంత్రి అంబటి రాంబాబు గౌరవ ముఖ్యమంత్రి గారి తల్లిని అవమానించారు. ఇది వాస్తవమా కాదా? ముఖ్యమంత్రి తల్లిని అంత దారుణంగా మాట్లాడితే ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటుందా? అలాంటి వాళ్లను వదిలిపెడతామా? సభ లోపలైనా, బయటైనా మహిళలను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని స్పష్టం చేశారు. మహిళల గౌరవానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పునరుద్ఘాటించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ ఈ అంశాన్ని తేలికపరిచే ప్రయత్నం చేస్తున్నారని లోకేశ్ మండిపడ్డారు. "అంబటి రాంబాబు కేవలం రెండు చిన్న మాటలు అన్నారని జగన్ రెడ్డి ప్రెస్ మీట్‌లో చెప్పడం సిగ్గుచేటు. ఒక తల్లిని అవమానిస్తూ మాట్లాడిన మాటలు చిన్నవి ఎలా అవుతాయి? సొంత తల్లిని, చెల్లిని గౌరవించే అలవాటు మీకు లేకపోవచ్చు, కానీ మాకు ఆ సంస్కారం ఉంది, బాధ్యత ఉంది. మహిళల జోలికి వెళితే వదిలిపెట్టే ప్రసక్తే లేదు" అని లోకేశ్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఈ విషయంలో తమ ప్రభుత్వం ఎలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం లేదని, కేవలం మహిళల గౌరవాన్ని కాపాడేందుకే కఠినంగా వ్యవహరిస్తోందని వివరించారు. తమ ప్రభుత్వ చిత్తశుద్ధిని వివరిస్తూ, "మా సొంత పార్టీ కార్యకర్త ఒకరు వైఎస్ భారతీరెడ్డి గారి గురించి సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే, తక్షణమే చర్యలు తీసుకుని జైలుకు పంపించాం. అదీ మహిళల పట్ల మాకున్న గౌరవం, మా చిత్తశుద్ధి. కానీ మీరు ఐదేళ్లలో ఏం చేశారు? మా పార్టీ కార్యాలయంపై దాడి చేసినప్పుడు, ఇదే సభలో మా తల్లిని అవమానించినప్పుడు మీరు ఏం చర్యలు తీసుకున్నారు?" అని లోకేశ్ వైసీపీ నేతలను నిలదీశారు.

## వచ్చేది వేసవి కాలం... నిప్పుతో జాగ్రత్త

హైదరాబాద్: రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని అగ్ని ప్రమాదాల పట్ల నగర ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. నిప్పుతో ఊహించని ప్రమాదం పొంచి ఉంటుందని, ప్రతిఒక్కరూ అగ్నిమాపక నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఓ అవగాహనా కార్యక్రమంలో ఏవీ రంగనాథ్ మాట్లాడుతూ, "కేవలం 30 సెకన్ల వ్యవధిలోనే మంటలు వేగంగా వ్యాపించే అవకాశం ఉంది. నగరంలో గతంలో జరిగిన అనేక అగ్ని ప్రమాదాలను విశ్లేషిస్తే, నిబంధనలను ఉల్లంఘించడమే ప్రధాన కారణంగా స్పష్టమవుతోంది" అని తెలిపారు. వేసవిలో పొడి వాతావరణం కారణంగా ప్రమాద తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ నేపథ్యంలో హైడ్రా అగ్ని ప్రమాదాల నివారణపై ప్రత్యేకంగా దృష్టి సారించిందని కమిషనర్ వివరించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## శ్రీ కరీమాణిక్య స్వామి కి సుమారు నాలుగు లక్షల 50 వేల రూపాయలు విలువచేసి బంగారు తాపడం కవచకుండలాలు గత వారం తమిళనాడు రాష్ట్రం చెన్నై పట్టణంలోని పల్లవరం ప్రాంత వాసులైన శాంతి నటరాజన్ దంపతులు స్వామి వారికి సమర్పించుకున్నారు




నేటి శుభోదయ. చిత్తూరు జిల్లానగరి శ్రీ కరీమాణిక్య స్వామి కి సుమారు నాలుగు లక్షల 50 వేల రూపాయలు విలువచేసి బంగారు తాపడం కవచకుండలాలు గత వారం తమిళనాడు రాష్ట్రం చెన్నై పట్టణంలోని పల్లవరం ప్రాంత వాసులైన శాంతి నటరాజన్ దంపతులు స్వామి వారికి సమర్పించుకున్నారు ఈరోజు ఏకాదశి సందర్భంగా శాంతి నటరాజన్ దంపతులు శ్రీ కరిమాణిక్య స్వామి ఆలయానికి వచ్చి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు స్వామివారికి ఈ బంగారు తాపడం కవచకుండలాలు వారు సమర్పించడంలో టెంపుల్స్ ఇన్స్పెక్టర్ రమణ కృషి ఎంతో ఉందని వారి అభ్యర్థన మేరకు మేము శ్రీ కరిమాణిక్య స్వామి వారికి సమర్పించగలిగామని ఇలాంటి మహాభాగ్యం మాకు దక్కినందుకు చెప్పలేనంత ఆనందంగా ఉందని శాంతి నటరాజన్ తెలిపారు

## దేవుడిచ్చిన మానవజీవితాన్ని చేతులారా పాడు చేసుకోవద్దు



### పాటంశెట్టి సూర్యచంద్ర ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి

కాకినాడ జిల్లా, జగ్గంపేట ఫిబ్రవరి 13 నేటి శుభోదయ: ఎన్నో జన్మల పుణ్యఫలం మానవ జీవితం.అటువంటి మానవ జీవితాన్ని చేజేతులారా పాడు చేసుకుని చింతించవద్దని పాటంశెట్టి సూర్యచంద్ర కోరారు. బూరుగుపూడి గ్రామంలో పాస్టర్ డేవిడ్ అభిషేకం.పర్యవేక్షణలో లిటిల్ ఫ్లాక్స్ పెంతుకోస్త మహాసభలో పాల్గొని దేవుడు ప్రసాదించిన మన శరీరాన్ని మనం కాపాడుకోవాలని సారా, బ్రాందీ, చుట్ట బీడి ,సిగరెట్ , గంజాయి,పాన్ పరాగ్ ,వ్యభిచారం , సోమరితనం వంటి దుర్వ్యసనాలకు లోనవకుండా ప్రతి ఒక్కరూ ఆనందంగా, ఆరోగ్యంగా, ఆర్థిక అభివృద్ధి చెందుతూ ఆదర్శంగా జీవించాలని పాటంశెట్టి సూర్యచంద్ర ప్రజలను కోరారు. పాస్టర్ అభిషేకం. సేవలను అభినందించారు మానవసేవయే మాధవ సేవగా భావించి ప్రతి ఒక్కరూ పరోపకారం దిశగా ఆలోచించాలని కష్టాల్లో ఉన్నవారిని, రోగగ్రస్తులను ఆదుకోవాలని, అందరూ సన్మార్గంలో నడిచే విధంగా మంచి సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పాటంశెట్టి సూర్యచంద్ర తెలియచేసారు

## గ్రామపంచాయతీలలో పారిశుద్ధం నిర్వీర్యం అవుతున్న
# పట్టించుకోని అధికారులు



కాకినాడ జిల్లా, జగ్గంపేట ఫిబ్రవరి 13 నేటి శుభోదయ: జగ్గంపేట నియోజకవర్గ పరిధిలో ఈరోజు బహుజన సమాజ్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ అలాగే కాకినాడ జిల్లా అడ్వైజర్ నాగేశ్వరరావు గుర్రంపాలెం గ్రామాన్ని సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా ఏ పేటలోకి వెళ్ళిన ఏ వీధిలోకి వెళ్లిన పారిశుద్ధ్యం చాలా దరిద్రంగా కనబడింది ఎక్కడకక్కడే రోడ్లపై నీరు రావడం కొన్నిచోట్ల నీరు నిలవడం ఎలా దర్శనమిస్తూ గ్రామమంతా పారిశుద్ధ్యం నాట్యమాడుతుంది అయితే ఒక ప్రక్కన పారిశుద్ధ కార్మికులకు జీతాలు లేక పంచాయతీ అకౌంట్లో డబ్బులు ఉన్నా తీలేని పరిస్థితి గతంలో వైసిపి పార్టీకి సంబంధించినటువంటి ప్రెసిడెంట్లు ఉండడం వలన అలాగే అధికారం ఉన్న ఈ కూటమి ప్రభుత్వం పని చేయలేని పరిస్థితి గడచిన ఈ 18 నెలల నుండి ప్రతి గ్రామము కూడా అల్లాడిపోతూ ఉంది ప్రజలందరూ కూడా ఎంతో నిరాశ చెందుతూ గ్రామాలలో ఏ పనులు చేయలేక చేయగలిగిన చేయడానికి డబ్బులు ఉన్నా దానిని బయటకు తీయలేక






ఓపక్క అధికారులు మరోపక్క కూటమి నాయకులు ఓ ప్రక్క ప్రస్తుత కొనసాగుతున్న వైసిపి ప్రెసిడెంట్లు తో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ఈ వర్షాకాలం అంతా దోమలతో అనేకమైనటువంటి మలేరియా వ్యాధులతో బాధపడుతూ ఈ ఎండాకాలంలో కూడా సరైనటువంటి గ్రామాలకు సంబంధించినటువంటి పనులను పూర్తి చేయలేక అధికారులు ఉండి ఉన్నట్టుగా వ్యవహరిస్తూ ఏ ఒక్క అధికారి కూడా చొరవ తీసుకుని గ్రామాలను అభివృద్ధి చేసే పనిని విరమించుకుంటున్నారు గ్రామాల పరిస్థితి ఎలా ఉందంటే రెండింటికి చెందని రేవల్ల లా తయారయ్యింది ఇప్పటికైనా పంచాయితీ అధికారులు గ్రామాలపై గ్రామపంచాయతీల పారిశుద్ధ్యం పై శ్రద్ధ చూపించాలని అలాగే ఈరోజు గుర్రం ఇదే గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనే కార్యక్రమాన్ని కూడా ఇక్కడ నిర్వహించడం అధికారులకు ఈ పారిశుధ్యం కనిపించలేదా అక్కడికి వచ్చినటువంటి ఈ నాయకులకు ప్రజల సమస్యలతో పాటు గ్రామ పారిశుద్ధ్యం గ్రామ అభివృద్ధి కుంటుపడిపోతున్న ఇటువంటి కార్యక్రమాలు చేసే ముందు గ్రామాన్ని కూడా ఒక్కసారి అంతా సందర్శించి అప్పుడు ఈ సమస్యల పరిష్కార వేదిక అనేది నిర్వహించే బాగుంటుందని ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అడ్వైజర్ మరియు జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ జుత్తుక నాగేశ్వరరావు మాట్లాడినారు

## గుర్రంపాలెంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం

### ప్రజల అవసరాలు గుర్తించి వారి సమస్యలను పరిష్కరించడమే మీకోసం ముఖ్య ఉద్దేశం... మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు



కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 13 నేటి శుభోదయ: ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారింది అని జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీనుమణి బాబు అన్నారు. జగ్గంపేట మండలం గుర్రంపాలెం గ్రామ సచివాలయం కార్యాలయాలో మీకోసం కార్యక్రమం ప్రతి శుక్రవారం గ్రామ సచివాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జరుగుతోంది. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, కూటమి నాయకులు గ్రామ సచివాలయంలో అందుబాటులో ఉంటారని ఈ వేదిక ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సత్వర పరిష్కారం పొందవచ్చు అని ఆయన అన్నారు. ఈ వేదికను ఉపయోగించుకుని గ్రామంలోని ప్రజలందరూ మీ సమస్యలను, గ్రామ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, దేవరపల్లి మూర్తి, అడబాల వెంకటేశ్వరరావు, పిలా మహేష్ దాట్ల సూరిబాబు రాజు , పడాల రాంబాబు, పడాల బాలాజీ, పడాల ఈశ్వరరావు, పోంద్రు బాలనాగు గ్రామ పంచాయతీ సెక్రెటరీ, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## నగిరి లోనే ఆటోలకు ఎఫ్ సి చేయాలని , ఆటో కార్మికులకు ఆర్థిక ఇబ్బందులు తగ్గించాలని కోరుతూ నగరి మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది




నేటిశుభోదయ: ఈరోజు నగిరి నింద్ర విజయపురం మండలాల్లో ఉన్న ఆటోలకు ఎఫ్ సీ చేసుకోవాలంటే గతంలో ఉమ్మడి జిల్లాలో పుత్తూరు చేసుకోవడం జరుగుతుండేది కానీ జిల్లా విభజన తర్వాత ఎఫ్ సి లు చేసుకోవాలన్న ఆటో కార్మికులు బంగారుపాళ్యం వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడింది దీని వలన ఒక రోజుల్లో పని అవదు ఆర్థిక భారం కూడా అధికంగా పడి కార్మికుల ఇబ్బంది పడుతున్నారు అందువలన ఈరోజు నగిరి ఊా గారికి టాక్సీ ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు భాష గోపాల్ అధ్యక్షతన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఆటో టాక్సీ వర్కర్స్ యూనియన్ నాయకులు బాషా రవి మాట్లాడుతూ ఆటో కార్మికుల తరపున నగరి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గారికి వినతిపత్రం జరిగింది అనంతరం నాయకులు మాట్లాడుతూ నగిరి లో ఊా కార్యాలయం ఉన్నందున ఇక్కడే ఆటోలకు టాక్సీలకు ఎఫ్ సి చేసే విధంగా పై అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని కోరారు. నగిరి లో ఎఫ్ సి చేయడం వలన నగిరి డివిజన్ పరిధిలో ఉన్న అన్ని మండలాల ఆటో కార్మికులను సమయం పరంగా ఆర్థికపరంగా ఆదుకున్న వారు అవుతారని కోరారు అనంతరం ఊా గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఊా గారు మాట్లాడుతూ మీరు ఇచ్చిన వినతి పత్రాన్ని పై అధికారులకు పంపిస్తామని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పరిష్కరించే విధంగా నా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య టాక్సీ యూనియన్ నాయకుల భాష ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రవి నాయకులు ఏసు లాజర్ గోపాల్ జార్జ్ రాజేష్ సల్మాన్ పాల్గొన ఆటో కార్మికులు

## విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడిగా కోటాచారి




ఏన్కూర్,( నేటి శుభోదయ):: ఏన్కూరు మండల విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడిగా ఏన్కూర్ కి చెందిన అత్తులూరి కోటా చారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా రుద్రాక్షల నాగాచారి, బండపల్లి బ్రహ్మచారి, ప్రధాన కార్యదర్శిగా బాలబత్తుల శివకుమార్, గౌరవ అధ్యక్షులుగా జుజ్జూరి కృష్ణమాచారి, రామోజు నరసింహాచారి, చిట్టోజు రామాచారి, ఉరిమెళ్ళ వెంకటాచారి, మల్లెల కోటాచారి, ప్రచార కార్యదర్శిగా అనంతోజు కృష్ణ చారి, కోశాధికారులుగా కొనపర్తి కోటాచారి, మల్లెల నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులుగా పదిలం రామకోటయ్య, సత్తెనపల్లి నరసింహచారి, తవిటి వెంకటేశ్వర్లు, మదూరి వెంకటేశ్వర్లు, కోడకంటి వెంకట నరసయ్య, మదూరి రవీంద్రాచారి, తుమాటి పుల్లాచారి, తునికి పాటి మాధవాచారి, కొరివి భాస్కరాచారి, మద్దోజు బ్రహ్మం, మద్దోజు రామాచారి, కన్నె కంటి రామకృష్ణ, మోదేపల్లి బాలకృష్ణ, బండారు గోపికృష్ణ, శివయ్య, సత్యనారాయణ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు తిప్పర్తి శివ, తల్లాడ మండల అధ్యక్షులు రుద్రాక్షల నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

## బంధువుల లేని మృతదేహానికి అంత్యక్రియలు పూర్తిచేసిన యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



యాడికి ఫిబ్రవరి 13 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీలో నివసిస్తున్న పూజారి శ్రీనివాసులు అనారోగ్యంతో గురువారం సాయంత్రం మరణించడం జరిగింది. మృతుడికి ఇద్దరు కుమార్తెలు మాత్రమే ఉండడం చేత, అంత్యక్రియలు చేయడానికి అయినవాళ్లు ఎవరూ లేకపోవడంతో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారికి సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న ఫౌండేషన్ సభ్యులు పూజారి శ్రీనివాసులు అంత్యక్రియలను వారి సంప్రదాయ పద్ధతిలో శుక్రవారం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయించడం రక్తదాన క్యాంపులు నిర్వహించడం,అంత్యక్రియల కార్యక్రమాలు తదితర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఫౌండేషన్ సభ్యులు తెలియజేశారు. అయినవాళు లేని వారికి ఆప్త మిత్రులవలె వచ్చి అంత్యక్రియల కార్యక్రమం పూర్తి చేసినందుకు



పూజారి శ్రీనివాసులు కుటుంబ సభ్యులు ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు చందగాని ధృవనారాయణ, సాయి వరపు నాగరాజు, టి లక్ష్మి కాంతమ్మ, సాకరే శంకరప్ప, రాజస్థాన్ టీ స్టాల్ హరీష్ బాయ్ పాల్గొనడం జరిగింది..

## గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహాశివరాత్రి సందర్భంగా భద్రతా ఏర్పాట్లు



గుడివాడ, ఫిబ్రవరి 13 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) కృష్ణాజిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్టు వన్ టౌన్ సిఐ కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం గుడివాడ ఎమ్మార్వో కిరణ్ , ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజు, మున్సిపల్, దేవాదాయశాఖ అధికారుల ఆధ్వర్యంలో స్టేషన్ పరిధిలోని అన్ని శివాలయాలను సందర్శించామన్నారు. ఈ సందర్భంగా దేవాలయాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, శాంతి భద్రతలు పరిరక్షించేలా, ట్రాఫిక్ నియంత్రణ, వంటి చర్యలు తీసుకున్నామన్నారు. భక్తులు మహాశివరాత్రి వేడుకలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునేలా పోలీసు శాఖ అన్ని విధాలుగా సహకరిస్తుందని అధికారులు తెలిపారు.

## ఉచిత పిల్లల వైద్య శిబిరం ఏర్పాటు.




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 13.: ధర్పల్లి మండలం రామడుగు(ప్రాజెక్టు) గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచిత పిల్లల వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రమేష్ గౌడ్ ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతంలోని పిల్లలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ప్రముఖ పీడియాట్రిషన్ డాక్టర్ నిహారిక చిన్నారులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

## భీంగల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన తీర్పు ఇచ్చరని తెలిపిన పిసిసి చీఫ్



నిజామాబాద్ జిల్లా భీంగల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ) ఫిబ్రవరి13.: భీంగల్ మున్సిపాలిటీ ప్రజలు అభివృద్ధి, పరదర్శక పాలన, సంక్షేమ కార్యక్రమాలకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన తీర్పించారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ గెలుపు ప్రజల ఆశయాల తెలుపు అని పేర్కొంటూ భీంగల్ ప్రజలు తనపై ఉంచిన నమ్మకన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు.

## నందు పల్లి గ్రామ ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఎకిగ్రీవంగా ఎన్నిక

### షేక్ హాజీ బాబా మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 13:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నందు పల్లి గ్రామంలో ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా ముఖ్యఅతిథిగా పాల్గొని నందు పల్లి గ్రామ ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షునిగా షేక్ ఎజాస్. ఉపాధ్యక్షునిగా మహమ్మద్ సాదిక్. ప్రధాన కార్యదర్శిగా షేక్ ఖాజ పాషా. కార్యదర్శిగా షేక్ హబీబ్. కోశాధికారిగా మమ్మద్ ఖయ్యూం ఖాన్. కార్యవర్గ సభ్యులుగా మహమ్మద్ షాబు. మహమ్మద్ ఖాజాపాషా . సలహాదారులుగా మహమ్మద్ సాబీర్. మొహమ్మద్ సలీమ్ మియా. మొహమ్మద్ అబ్దుల్ కరీం. మహమ్మద్ గౌస్ ఖాన్. మహమ్మద్ ఖాజా మియా. సయ్యద్ అలీ. మహమ్మద్ రియాసత్ ఖాన్. మహమ్మద్ ఉస్మాన్ మియా. షేక్ ఉస్మాన్. మహమ్మద్ అజీజ్. మొహమ్మద్ ఖలీల్ అహ్మద్. మహమ్మద్ అన్ను బాబా. మహమ్మద్ ఇస్మాయిల్. మహమ్మద్ ఫకీర్ పాషా. తదితరులను ఎన్నుకున్నామని మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా అన్నారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల ఉపాధ్యక్షులు మొహమ్మద్ సాబీర్ .ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జలాలుద్దీన్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల్ నాయకులు మహ్మద్ ఆరిఫ్. మొహమ్మద్ యూసుఫ్. మహమ్మద్ హబీవద్దీన్. మహమ్మద్ వాజిద్. నందు పల్లి గ్రామ మజీద్ ఇమామ్ మహమ్మద్ ఫుల్ ఖాన్ . గ్రామ పెద్దలు మహమ్మద్ అజర్. షేక్ గౌస్. షేక్ ఆరిఫ్ పాషా. షేక్ ఆసిఫ్. షేక్ అమ్జాద్. సయ్యద్ ఆసిఫ్. మొహమ్మద్ అన్వర్. మహ్మద్ అయుబ్ ఖాన్. షేక్ ఖాజా పాషా. తదితరులు పాల్గొన్నారు

## భీంగల్ మున్సిపాలిటీ ప్రజల తీర్పును గౌరవిస్తున్నమని తెలిపిన ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా భీంగల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ) ఫిబ్రవరి13.: భీంగల్ మున్సిపాలిటీ ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం. ఓడిన సరే ప్రజల పక్షనే నిలబడి, ప్రజలకు ఇచ్చిన హామీల సాధన కోసం అనంతరం పోరాడుతూనే ఉంటామని బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. భీంగల్ మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ పార్టీ చేస్తుందన్నారు.

## మాణికమ్మగూడ గ్రామానికి 16 లక్షలు నిధులు విడుదల ఏనుగు లోకేశ్వర్ రెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 13:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల మాణికమ్మగూడ గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఏనుగు లోకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి చొరవతో గ్రామానికి డెవలప్మెంట్ కి హెచ్ఎండిఏ కింద కే ఎల్ ఆర్ స్పెషల్ ఫండ్ సహకారంతో 5 లక్షలు సీసీ రోడ్ల కోసం మరియు డ్రైనేజ్ 5 లక్షలు గ్రామంలో లైటింగ్ కొరకు 6 లక్షలు మొత్తం గ్రామానికి 16 లక్షల రూపాయలను గ్రామానికి మంజూరు చేయించినందుకు ప్రత్యేకంగా కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి గ్రామస్తులు తరపున ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు ఏనుగు లోకేశ్వర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, మండల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ చైర్మన్ మల్లేష్ యాదవ్, ఉప్పుగడ్డ సర్పంచ్ రాజు నాయక్, వడ్డేమోని దావీద్,దాసు తదితరులు పాల్గొన్నారు

## వాలంటైన్స్ డే వేడుకలను నిషేధించాలని భజరంగ్ సేన నిరసన




హైదరాబాద్, ఫిబ్రవరి 13: ఫిబ్రవరి 14న నిర్వహించే 'వాలెంటైన్స్ డే' ను నిషేధించాలని డిమాండ్ చేస్తూ భజరంగ్ సేన ఆధ్వర్యంలో శుక్రవారం కాచిగూడ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాలెంటైన్స్ గ్రీటింగ్ కార్డులను, వాలెంటైన్స్ పోస్టర్లను భజరంగ్ సేన కార్యకర్తలు, నేతలు దగ్ధం చేశారు. వాలెంటైన్స్ డే వేడుకలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా భజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. ఆర్. లక్ష్మణ్ రావు మాట్లాడుతూ.. వాలెంటైన్స్ డే వేడుకలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, విలువలకు పూర్తి విరుద్ధమని పేర్కొన్నారు. వాటిని నియంత్రించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, సనాతన ధర్మాన్ని కాపాడటంతో భజరంగ్ సేన ముందుంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో భజరంగ్ సేన నేతలు ప్రభు బిరాదర్, రాఘవ, ఆర్తీ, మనోజ్ మెగల్గిద్ది, నరేష్, సునీల్, శ్రీనివాస్, రవి కుమార్, కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన గుమ్మడి నరసయ్య



దమ్మపేట ప్రతినిధి నేటి శుభోదయ-: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లిలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శుక్రవారం మంత్రి నివాసంలో జరిగిన ఈ భేటీ స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా ఇరువురు నేతలు కాసేపు ఆత్మీయంగా చర్చించుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయ పరిణామాలు, ప్రాంతీయ అభివృద్ధి అంశాలు, పలు ప్రజా సమస్యలపై చర్చ జరిగినట్లు సమాచారం. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా పేరొందిన గుమ్మడి నరసయ్య, మంత్రి నివాసానికి స్వయంగా రావడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఈ కార్యక్రమంలో ఫోట్రు రంగారావు, పైడి వెంకటేశ్వరరావు, కె.వి. సత్యనారాయణ, కాసాని నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీ పీఠం హస్తగతం

### కాంగ్రెస్ ప్యానెల్ 13 వార్డులో విజయ కేతనం
### 7 వార్డుల్లో గెలుపొందిన బీఆర్ఎస్ కూటమి



వైరా నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయభేరి మోగించింది వైరా మున్సిపాలిటీ పీఠం హస్తగతమైంది మున్సిపాలిటీలోని 20 వార్డులలో కాంగ్రెస్ ప్యానెల్ 13 వార్డులో విజయం సాధించగా బి ఆర్ఎస్ ప్యానల్ ఏడువార్డులలో గెలుపొందింది మున్సిపాలిటీలోని 1 3 4 6 7 9 13 14 16 17 18 20 వార్డుల్లో కాంగ్రెస్ విజయం సాధించింది 19 వ వార్డులో కాంగ్రెస్ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు బి ఆర్ఎస్ పార్టీ 2 5 8 11 13 వార్డుల్లో విజయ సాధించింది పదో వార్డును బీఆర్ఎస్ బలపరిచిన సిపిఎం 15వ వార్డును సిపిఐ కైవసం చేసుకున్నాయి 14వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ధీరావత్ వెంకటేశ్వర్లకు అత్యధికంగా 430 మెజారిటీ రాగా 15వ వార్డులో సీపీఐ అభ్యర్థిని నల్లమోతు శైలజాకు అత్యల్పంగా 18 ఓట్లు మెజార్టీ లభించింది వైరా మున్సిపాలిటీలో ఒకటవ వార్డులో బి ఆర్ ఎస్



అభ్యర్థి మద్దెల రవి పై కాంగ్రెస్ అభ్యర్థి 121 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు శ్రీకాంత్ కు 618 మద్దెల రవికి 497 ఓట్లు లభించాయి రెండో వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని బత్తులగీత పై బి ఆర్ ఎస్ అభ్యర్థిని తిరుపతి శివకుమారి 402 ఓట్ల మెజార్టీతో గెలుపొందింది శివ కుమార్ కి 717 బత్తుల గీతకు 315 ఓట్లు లభించాయి మూడో వార్డులో బి ఆర్ ఎస్ అభ్యర్థి కారుకొండ బోసు పై కాంగ్రెస్ అభ్యర్థిని బొర్రా ఉమాదేవి 154 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు బొర్ర ఉమాదేవికి 531 కారుకొండ బోస్ కు 377 ఓట్లు లభించాయి నాలుగో వార్డులో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ని నిమ్మ తోట జయమ్మ పై కాంగ్రెస్ అభ్యర్థిని నిమ్మతోట శ్రావణి 253 ఓట్లతో మెజార్టీతో గెలుపొందారు శ్రావణి కి 504 జయమ్మకు 281కు ఓట్లు లభించాయి ఐదో వార్డులో సీపీ అభ్యర్థి మిట్టపల్లి రాఘవరావు పై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని కట్టా స్వరూపరాణి 17, 8 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు

## డాక్టర్ కాపా చంద్రకళ విజయకేతనం



### 20 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఉండ్రు వరలక్ష్మి 420 ఓట్లతో విజయ్ గెలుపు

వైరా నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆరో వార్డు కాపా చంద్రకళ 20వ వార్డులో అభ్యర్థి వుంద్రు వరలక్ష్మి విజయ కేతనం ఎగరేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ చంద్రకళ 250 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు అంతేకాకుండా 20వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఉంద్రు వరలక్ష్మి 428 ఓట్లతో గెలుపొందారు

## రాజకీయాలకు అతీతంగా అందరికీ అందుబాటులో వుంటా
### - లంక లక్ష్మీకాంత్ రెడ్డి




నేటిశుభోదయ వికారాబాద్ 13 ఫిబ్రవరి : మున్సిపాలిటీ 22వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయం సందర్భంగా పార్టీ అభ్యర్థి లంక లక్ష్మీకాంత్ రెడ్డి హృదయపూర్వక ఆనందం వ్యక్తం చేస్తూ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ విజయం తనది కాదని ప్రజల విశ్వాసానికి వచ్చిన గౌరవమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తానని, వార్డులో ఉన్న ప్రతి సమస్యను స్వయంగా గుర్తించి వాటిని శాతం వంద పూర్తి చేసే దిశగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజల ఆశలు, అభిలాషలను నెరవేర్చడం తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని, అందరి సహకారంతో 22వ వార్డును అభివృద్ధిలో ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని లంక లక్ష్మీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విజయానికి కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రతి ఒక్కరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇకపై రాజకీయాలకు అతీతంగా అందరికీ అందుబాటులో ఉంటూ సేవ చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

## మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సన్మానించిన ఖేడ్ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ ఫిబ్రవరి 13 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన అభ్యర్థులను ఎమ్మెల్యే స్వగృహంలో సన్మానించిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన అభ్యర్థులలో 2.వ వార్డులో సురేఖ విట్టల్, 4.వ వార్డు దారం శంకర్, 5 వ వార్డు మహేష్ చౌహన్, 6 వ వార్డు భగవాన్ లక్ష్మణ్ 8.వ వార్డులో నగేష్ కుమార్ షేట్కార్,9.వ వార్డులో బాణపురం రాజు,10.వ వార్డులో ఫర్హానబేగం, 11.వ వార్డులో రుక్మిణి గోపాల్ రెడ్డి, 12.వ వార్డులో షారుక్ ఖాన్, 13 వ వార్డులో మహేందర్కార్ వివేకానంద, 14.వ వార్డులో అజియా తరుణ్ణం, మొత్తం 15 స్థానాలకు గాను 11 స్థానాలను గెలిచి మరొకసారి నారాయణఖేడ్ గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డ అని నిరూపించిన ఖేడ్ పట్టణ ప్రజలకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పై నమ్మకం ఉంచి ఇంత పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించినందుకు ఖేడ్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తాం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నియోజకవర్గ కీలక అభివృద్ధికి సీఎం ఆదేశాలు


- చంద్రబాబుతో చర్చించిన అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్
- ఔట్ ఫాల్ స్లూయిజుల నిర్మాణానికి సాస్కి నిధుల మంజూరుకు చంద్రబాబు ఆదేశం
- పర్యాటక అభివృద్ధికి ఘంటసాల శయన బుద్ధ ప్రాజెక్టు పూర్తికి సీఎం ఆదేశాలు
- విజయవాడ- పులిగడ్డ కరకట్ట రోడ్డు అభివృద్ధికి సీఎం హామీ
- అనాధిన, 22ఏ భూములపై సమగ్ర నివేదికకు జిల్లా కలెక్టరుకు ఆదేశం



అవనిగడ్డ, ఫిబ్రవరి 13 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : ఔట్ ఫాల్ స్లూయిజుల పునర్నిర్మాణానికి సాస్కి నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. సీఎం చంద్రబాబు రాజధానిలో నిర్వహించిన కృష్ణాజిల్లా ఎమ్మెల్యేల సమావేశంలో వారి దృష్టికి అవనిగడ్డ నియోజకవర్గ ఔట్ ఫాల్ స్లూయిజుల సమస్యను తీసుకువెళ్లగా, ఆయన తక్షణమే స్పందించి ఔట్ ఫాల్ స్లూయిజుల పునర్నిర్మాణానికి సాస్కి నిధులు విడుదల చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అవనిగడ్డ నియోజకవర్గంలో కీలకమైన సమస్య పరిష్కారానికి నిధులు మంజూరు కోరిన వెంటనే ఆమోదం తెలిపిన సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. కృష్ణానది పక్కన పులిగడ్డ నుంచి విజయవాడ వరకూ ఉన్న కరకట్ట డబుల్ లైన్ రోడ్డుకు అవసరమైన మరమ్మత్తులు చేయించాలని కోరగా సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించి నిధుల మంజూరుకు హామీ ఇచ్చారని తెలిపారు. ఘంటసాల గ్రామ పర్యాటక రంగాభివృద్ధికి కీలక అవసరమైన శయన బుద్ధ ప్రాజెక్టు పూర్తి చేయాల్సిన ఆవశ్యకతను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సీఎం చంద్రబాబుకు వివరించగా తగిన నిధుల మంజూరుకు సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అనాధీన భూములు, 22ఏ భూమిల సమస్యలు పరిష్కారం కోసం సమగ్ర నివేదిక తయారు చేయాలనీ కోరగా, కృష్ణా జిల్లా సమగ్ర నివేదిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ బాలాజీకి ఆదేశించారని తెలిపారు. నియోజకవర్గంలో కీలక సమస్యల పరిష్కారం కోసం సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ చూపి నిధుల విడుదలకు ఆమోదం తెలపటం పట్ల నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు.

## మద్యం కుంభకోణంలో కింగ్ పిన్ వెనుక ఉన్న కింగ్ ను కూడా బయట పెట్టాలి

### అసెంబ్లీలో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



విజయవాడ, ఫిబ్రవరి 13 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) మద్యం కుంభకోణంలో కింగ్ పిన్ వెనుక ఉన్న కింగ్ ను కూడా బయట పెట్టాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ దశల వారీగా మద్యపాన నిషేధం అంటూ 2019-24 వరకు అప్పటి ప్రభుత్వ మద్యం పాలసీ అమలు రాష్ట్ర ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెట్టిందన్నారు. అప్పట్లో నాణ్యమైన బ్రాండ్ లు అందుబాటులో లేవన్నారు. నాసిరకం మద్యంతో పాటు ధరలు కూడా భారీగా పెంచడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. మద్యం తయారీ కంపెనీల నుంచి లిక్కర్ కేసుపై రూ.250లు, బీరు కేసుపై రూ.150లు కమిషన్ల రూపంలో వసూలు చేసి, మద్యం వ్యాపారాన్ని ఒక వ్యవస్థీకృత నేరంగా మార్చారని అన్నారు. రూ.3500 కోట్ల భారీ మద్యం కుంభకోణం కాబట్టి నిందితులకు 300 రోజులు అయినా కూడా బెయిల్ ఇవ్వడం సాధ్యం కాదని సుప్రీంకోర్టు కూడా నిన్న స్పష్టం చేసిందన్నారు. అప్పటి ప్రభుత్వం అమలు చేసిన అసంబద్ధమైన విధానంతో నాణ్యమైన మద్యం ఇక్కడ లభించక ప్రజలు పక్క రాష్ట్రాల నుంచి వాహనాల ద్వారా మద్యం తరలించారన్నారు. ఆనాటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న మద్యం పాలసీ వల్ల పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం తరలించే వేలాది ప్రజల వాహనాలు సీజ్ చేశారన్నారు. ఆయా వాహనాలు నిరుపయోగంగా పడి ఉన్నాయన్నారు. మద్యం అక్రమ రవాణాను తను సమర్ధించడం లేదన్నారు. ఇదే క్రమంలో ఆనాటి పాలకులు చేసిన తప్పుల వల్ల సామాన్య ప్రజలు వాహనాలు సీజ్ అయ్యి నష్టపోయారని అన్నారు. అప్పట్లో సీజ్ చేసిన వాహనాలకు కనీస అపరాధ రుసుం విధించి వాటిని విడుదల చేసి ప్రజలకు తిరిగి స్వాధీనం చేయాలని కోరారు. గత ప్రభుత్వ తప్పుడు నిర్ణయాల కారణంగా బలై పోయిన వారిని దోషులుగా నిర్ధారించవద్దన్నారు. దీనిపై రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సమాధానం ఇస్తూ 26,846 వాహనాలు సీజ్ చేశారని, ఇందులో ఇప్పటికే నాయస్థానాల ఆదేశాల ప్రకారం 4,358 వాహనాలు విడుదల చేసినట్లు స్పష్టం చేశారు. మరో 18,047 వాహనాలు వేలం వేసినట్లు వివరించారు. మరో 4,041 వాహనాలు కోర్టు ఉత్తర్వుల ప్రకారం విడుదల చేస్తామని అన్నారు.

## మదర్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జాతీయ అవార్డులు ప్రధానం




విజయవాడ;ఫిబ్రవరి13:(**నేటి శుభోదయ**): స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు జాతీయ సేవ పురస్కార ప్రధానోత్సవం వివిధ రంగాల్లో విశిష్టమైన సామాజిక సేవలను అందిస్తున్న సేవాభావి వ్యక్తులకు గౌరవార్థం మదర్ సర్వీస్ సొసైటీ (చీ+హా) ఆధ్వర్యంలో డాక్టర్ మల్లాది ప్రసాదరావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని విజయవాడలోని హనుమంతరావు గ్రంథాలయంలో "స్వతంత్ర సమరయోధుడు శ్రీ అల్లూరి




సీతారామరాజు జాతీయ సేవ పురస్కారం" ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ పురస్కారం ద్వారా విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, మహిళా శక్తీకరణ, యువజన సేవ, పర్యావరణ పరిరక్షణ, సామాజిక న్యాయం వంటి రంగాల్లో నిస్వార్థంగా సేవలందిస్తున్న వ్యక్తులను గుర్తించి ప్రోత్సహిస్తూ సత్కరించడం మా సంస్థ యొక్క ప్రధాన ఉద్దేశ్యం.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ సినిమా హీరోయిన్ సంధ్య ఉప్పలపాటి, హీరో కొప్పిశెట్టి, చంటి, శ్రీదేవి డ్రామా కంపెనీ బుల్లితెర నటి సునీత ప్రసాద్, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వరరావు గౌడ్, ప్రముఖ సినీ నిర్మా తలు డాక్టర్.మూస అలీఖాన్ ఖాన్, డాక్టర్.ఎస్.కే. జలీల్, స్వచ్ఛంద సేవకులు కంచర్ల బుల్లి బాబు, డాక్టర్ బి. దాస్, డాక్టర్ కుటుంబ రాజు, ఐవిఎఫ్ రాష్ట్ర నాయకులు వీరాంజనేయులు పాల్గొని 50 మంది స్వచ్ఛంద సేవకులకు అల్లూరి సీతారామరాజు జాతీయ సేవ పురస్కారం అతిథుల చేతుల మీదుగా ప్రధానం . పురస్కార గ్రహీతలకు ప్రశంసాపత్రం, అల్లూరి సీతారామరాజు జ్ఞాపక మరియు శాలువాతో ఘనంగా సత్కరించారు . మదర్ సర్వీసెస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు డా. మల్లాది ప్రసాదరావు మాట్లాడుతూ, స్వతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుకు సాగుతున్న వారిని ప్రోత్సహించడం మా సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడే సేవకులందరికీ ఈ అవార్డు ఒక ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తున్న వారిని గుర్తించి వారిని ప్రోత్సహిస్తూ మహనీయులు పేరుమీద అవార్డులు ప్రధానం చేయటం మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ యొక్క దేశభక్తికి నిదర్శనమని కొనియాడారు. సామాజిక సేవ కార్యక్రమాలతో పాటు స్వచ్ఛంద సంస్థల మధ్య ఐక్యతను మిమ్మల్ని కోసం స్వచ్ఛంద సంస్థలు నవభారత్ నిర్మాణం కోసం మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల మదర్




సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ సేవ కార్యక్రమాలు అత్యంత ప్రశంసనీయమని అభినందనలు తెలిపారు. అవార్డు గ్రహీతలు వివిధ సామాజిక, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రెండు తెలుగు రాష్ట్రాల నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 12వ వార్డులో మాది నేని సునీత గెలుపు



వైరా నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో 12వ వార్డులో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మిట్టపల్లి కృష్ణవేణిపై 30 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు మాది నేని సునీతకు 393 ఓట్లు మిట్టపల్లి కృష్ణవేణికి 363 ఓట్లు లభించాయి ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ 12 వార్డులో నన్ను గెలిపించిన వార్డు ప్రజల రుణం తీర్చుకోలేనని నా విజయం కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి నాయకులకు కార్యకర్తలకు వార్డులో బాధ్యతలు చేపట్టిన ఇన్చార్జిలకు ప్రతి ఒక్కరికి మీరు పడ్డ కష్టాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆమన్గల్ మున్సిపాలిటీలో (బి ఆర్ ఎస్) విజయం

### బి ఆర్ ఎస్ పార్టీకి స్పష్టమైన తీర్పు ఇచ్చరని తెలిపిన- ఉప్పల వెంకటేష్



తలకొండపల్లి (నేటిశుభోదయ) ఫిబ్రవరి13.: రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీలో ప్రజలు అభివృద్ధి, పరదర్శక పాలన,సంక్షేమ కార్యక్రమాలకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీకి స్పష్టమైన తీర్పించారని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉప్పల వెంకటేష్ అన్నారు. ఈ గెలుపు ప్రజల ఆశయాల తెలుపు అని పేర్కొంటూ అమనగల్ ప్రజలు తనపై ఉంచిన నమ్మకన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు



జగ్గంపేట, ఫిబ్రవరి 13: నేటి శుభోదయ: బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవని జగ్గంపేట ఎస్సై టి. రఘునాథరావు హెచ్చరించారు. జగ్గంపేటలోని పలు ప్రాంతాలను ఎస్సై రఘునాథరావు తన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వేర్వేరు చోట్ల మద్యం సేవిస్తున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకున్నామన్నారు. వీరిని కోర్టులో హాజరు పరుస్తామన్నారు. ప్రతిరోజు ప్రత్యేక నిఘా ఉంచుతున్నామని ఎక్కడ బహిరంగ ప్రదేశంలో మద్యం తాగిన సహించబోమని ఎస్సై పేర్కొన్నారు.

## నేరేడుచర్ల 14వ వార్డులో జనసేన అభ్యర్థి సరికొప్పుల విజయలక్ష్మీ విజయం



నేరేడుచర్ల, ఫిబ్రవరి 13 (**నేటి శుభోదయ**): మున్సిపల్ ఎన్నికల్లో నేరేడుచర్ల 14వ వార్డు నుంచి జనసేన పార్టీ తరపున పోటీ చేసిన సరికొప్పుల విజయలక్ష్మి నాగేశ్వర రావు గెలుపొందారు. ఈ సందర్భంగా జనసేన నుంచి గెలుపొందిన విజయలక్ష్మీ నాగేశ్వర్ రావుకు విబిజి ఫౌండర్ మడిపడిగె రాజు అభినందనలు తెలియజేశారు. విజయలక్ష్మి గెలుపునకు సహకరించిన ఓటర్లకు, జనసేన కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విజయలక్ష్మీ కి పార్టీ టికెట్ ఇచ్చి ఎన్నికల్లో గెలిపించే విధంగా తొడ్పాటు అందించిన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు విబిజి ఫౌండర్ మడిపడిగె రాజు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మున్సిపల్ ఎన్నికల్లో భారాసకు మంచి ఫలితాలు

**వచ్చే హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం..**

**శేరిలింగంపల్లి బిఆర్ ఎస్ నేత, ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్..**



శేరిలింగంపల్లి నేటి శుభోదయ : మున్సిపల్ ఎన్నికల్లో భారాస మంచి ఫలితాలను సాధించిందని శేరిలింగంపల్లి యువ నేత, భారాస పార్టీ సీనియర్ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ అన్నారు. ఈ ఎన్ననికల ఫలితాలు భవిష్యత్ అంతా బి ఆర్ ఎస్ దేనని ప్రజలు కాంగ్రెస్ పార్టీ కీ సంకేతాలు పంపారని అన్నారు. బారాస కార్యకర్తలు వీరోచితంగా పోరాడారని కితాబిచ్చారు. కాంగ్రెస్, బీజేపీని అడ్డుకున్నామన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడి కాంగ్రెస్ పార్టీ కొన్ని చోట్ల గెలిచిందన్నారు. ఈ ఎన్నికల్లో గులాబీ కార్యకర్తలు వీరోచితంగా పోరాడారని, కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అడ్డం పెట్టుకొని చేసిన కుట్రలను తట్టుకొని భారాస 750 పైగా వార్డుల్లో విజయం సాధించిందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించామన్న ఆయన.. తమ విజయంతో కాంగ్రెస్ నేతల నోళ్లు మూతపడ్డాయని అన్నారు. చాలాచోట్ల అధికార దుర్వినియోగం జరిగిందని ఆరోపించారు. డబ్బుతో గెలిచిన ఎన్నికలు ఎప్పటికి నిలబడవన్నారు. వచ్చే హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లోనూ గట్టి పోటీని ఇవ్వడమే కాకుండా అన్ని డివిజన్ లను గెలుచుకునేలా పోరాటం చేస్తామని చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

## సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలసిన బి ఆర్ ఎస్ శ్రేణులు



శేరిలింగంపల్లి నేటి శుభోదయ: సైబరాబాద్ మునిసిపల్ తొలి కమిషనర్ జి సృజన ఐఏఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బి ఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు, మహిళా నేతలు శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి , కొండాపూర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ అల్లావుద్దీన్ పటేల్, చారి , లక్ష్మీ, కమల, రాము, షబ్బీర్ , ముఖిద్, కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించగలరని సైబరాబాద్ కమిషనర్ ని కోరిన మిద్దెల మల్లారెడ్డి అందుకు కమిషనర్ స్పందించి శేరిలింగంపల్లి సర్వతోముఖాభివృద్ధికి అన్ని రాజకీయ పార్టీల నాయకుల సలహా సూచనలు పరిగణలోకి తీసుకుని అభివృద్ధికి అన్నీ విధాల సహకరిస్తాం అని తెలిపారు. ఈ సందర్భంగా వారికి మిద్దెల మల్లారెడ్డి ధన్యవాదాలు తెలియజేసారు.

## భీంగల్ మున్సిపాలిటీలో ఎన్నికల ఫలితాలు వెల్లడి



నిజామాబాద్ జిల్లా భీంగల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ)ఫిబ్రవరి 13.: భీంగల్ పట్టణంలో మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు నువ్వా నేనా అన్నట్టుగా జోరుగా సాగాయి. బుధవారం ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ ముగిసినంతరం శుక్రవారం ఫలితాలు వెల్లడించడం జరిగింది. భీంగల్ పట్టణంలో 12 వార్డులలో 8 వార్డులు కాంగ్రెస్, 4 బిఆర్ఎస్, సీట్లు కైవసం చేసుకున్నాయి. పట్టణంలో 1వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీజనాగేంద్రబాబు, 2వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కుశలత అనంతరావు, 3వవార్డు కాంగ్రెస్ అభ్యర్థి తోటసతీష్, 4వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి బాలలక్ష్మి, 5వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి బోదిరే లావణ్య, 6వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బొదీరే నాగమణి, 7వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అంజుమ్ అలీ, 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి సందీప్, 9వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి నీలం రవి, 10వ వార్డు అభ్యర్థి కాంగ్రెస్ జె జె లత నర్సయ్య, 11వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మాలవత్ సంధ్య, 12వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి మల్లెల అనుపమప్రసద్ తమ ప్రత్యర్థులపై ఉత్కంఠభరిత పోటీలో స్పష్టమైన ఆధిక్యంలో భారీ మెజారిటీతో గెలుపొందారు. ఫలితాలు వెలవడగానే అభ్యర్థులు ఆనంద ఉత్సవలతో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలిచిన 12 వార్డుల అభ్యర్థులు తమ వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలిపుతు మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.


## ప్రజాసేవే ప్రధానలక్ష్యంగా పనిచేయండి - మెతుకు ఆనంద్



నేటి శుభోదయ వికారాబాద్ 13 ఫిబ్రవరి : వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ పట్టణంలోని ఆయన నివాసంలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపినారు. ఈ సందర్భంగా 8వ వార్డు (మద్గుల్ చిట్టెంపల్లి) కౌన్సిలర్ పాండు, 13వ వార్డు (ఆలంపల్లి) కౌన్సిలర్ హరిప్రియ ప్రశాంత్, 3వ వార్డు (ఎన్నెపల్లి) కౌన్సిలర్ తహెరా బేగం కలిసి తమ విజయాన్ని పార్టీ నాయకత్వానికి అంకితం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ గెలుపొందిన కౌన్సిలర్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. వార్డుల అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేయాలని, ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించాలని దిశానిర్దేశం చేశారు. ప్రజాసేవే ప్రధాన లక్ష్యంగా ఉండాలని, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా కట్టుబడి పనిచేస్తే భవిష్యత్తులో మరింత మంచి అవకాశాలు వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వార్డు స్థాయి నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని, నూతన కౌన్సిలర్లను అభినందించారు. సమావేశం ఉత్సాహభరితంగా సాగి, పార్టీ ఐక్యత మరియు అభివృద్ధి పట్ల నిబద్ధతను ప్రతిబింబించింది.

## జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ట్రోమా సెంటర్ ఏర్పాటు చేయాలి..

**అసెంబ్లీలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



కాకినాడ జిల్లా జగ్గంపేట అమరావతి ఫిబ్రవరి 13 నేటి శుభోదయ: రాష్ట్ర శాసనసభ శీతాకాల సమావేశాల్లో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జాతీయ రహదారి లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని కానీ ప్రమాదాలు జరిగినప్పుడు రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి వైద్య సదుపాయం సకాలంలో అందటం లేదని అందుచేత ప్రతి 50 కిలోమీటర్లకు ట్రోమా సెంటర్ ఏర్పాటు చేయాలని ముఖ్యంగా రాజమండ్రి కి తునికి సెంటర్ పాయింట్ గా ఉన్నటువంటి జగ్గంపేటలో జాతీయ రహదారిని అనుకుని నూతనంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని అక్కడ ట్రోమా సెంటర్ ఏర్పాటు చేసుకోవడానికి అనువుగా సకల సదుపాయాలు కలవని కాబట్టి జగ్గంపేటలోట్రోమా సెంటర్ ఏర్పాటు చేయాలని కోరిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

# డబుల్ బెడ్ రూం ఇండ్లలో నివసించకపోతే రద్దు

**అర్హులైన ఇతరులకు కేటాయింపు......**

**హౌసింగ్ కార్పొరేషన్ ఎండి శ్రీ విపి గౌతం స్పష్టీకరణ**



సంగారెడ్డి, ఫిబ్రవరి 13 నేటి శుభోదయ ప్రతినిధి : డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో లబ్ధిదారులు నివసించక పోతే, వాటి కేటాయింపు ను రద్దు చేసి అర్హులైన ఇతరులకు మంజూరు చేస్తామని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి. పి. గౌతమ్ స్పష్టం చేశారు. వివిధ దశల్లో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

**శుక్రవారం ఆయన పఠాన్ చెరు అసెంబ్లీ నియోజక**

వర్గం లోని పలు డబల్ బెడ్ రూమ్ కాలనీ లను సందర్శించి, పనుల పురోగతిని సమీక్షంచారు. హౌసింగ్ కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ ఎం.చైతన్య కూమార్, సంగారెడ్డి ప్రాజెక్టు డైరక్టర్ సి. చలపతి రావు, ఎగ్జుక్యూటివ్ ఇంజనీర్లు రవీందర్, డి.నర్సయ్య తదితరులతో కలిసి కర్దనూరు, పోచారం, అమీన్ పూర్, రామేశ్వరం బండ తదితర ప్రాంతాల్లో పర్యటించి ఆయా కాలనీల్లోని స్థితిగతులను తెలుసుకున్నారు.

**తొలుత కర్దనూనూర్ లో సుమారు 9 ఎకరాల విస్తీర్ణం లో దాదాపు**

రూ. 140 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న కాలనీ లోని పనులన్నీ నెల రోజుల్లో పూర్తి చేసి నివాస యోగ్యంగా తీర్చిదిద్దాలని సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు. ఇక్కడ ప్రధానంగా మౌలిక వసతుల పనులు మాత్రమే మిగిలి ఉన్నందున, వాటన్నిటిని పూర్తి చేసి, వచ్చే నెలలో లబ్దిదారులకు కేటాయించేలా చూడాలన్నారు. శంకరపల్లి ప్రధాన రహదారిలో, అవుటర్ రింగ్ రోడ్డుకు అత్యంత సమీపంలో ఉన్న ఈ కాలనీ మంచి ల్యాండ్ మార్క్ గా రూపొందుతుందని,కాలనీలో మెరుగైన వసతులతో పాటు, ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చూడాలని సూచించారు. మొదటి ఫేస్ లో పూర్తి చేసి లబ్ధిదారులకు కేటాయించిన 540 ఇండ్ల కాలనీని ఆకస్మికంగా తనిఖీ చేసి, లబ్ధిదారులే నివసిస్తున్నారా, లేదా అన్న అంశం పై సమాచారాన్ని తెలుసుకున్నారు. ఇక్కడ చాలామంది నివసించటం లేదని, వారు రాకుంటే రద్దు చేస్తామని స్పష్టం చేస్తూ, ఇకపై ఆకస్మికంంగా తనిఖీ లు చేస్తామన్నారు. స్థానికులతో మాట్లాడుతూ, వెల్ఫేర్ అసోసియేషన్ వారు సీసీ కెమెరా లు ఏర్పాటు చేసుకుని, సెక్యూరిటీ సిబ్బందిని కూడా నియమించుకోవడం పట్ల అభినందించారు. ఆయ బ్లాక్ లో ఏ ఫ్లాట్ లో ఎవరు ఉంటున్నారన్న లిస్టును కూడా ఏర్పాటు చేసుకోవడాన్ని ప్రశంసిస్తూ,ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన ఇండ్లలో నివసించకుండా కేవలం తాళాలు వేసుకుని, లేదా అద్దెకు ఇవ్వడం వంటి చర్యలకు పాల్పడితే కఠింగా వ్యవహరించ నున్నామని ఎండి గౌతం పేర్కొన్నారు. ఇదే విషయాన్ని బల్డింగ్ అసోసియేషన్ వారు సభ్యులందరికీ గట్టిగా చెప్పాలని, ఇప్పటికే ఈ కాలనీల్లో నివసించని వారి వివరాలను తెలుసు కున్నామని, ఇకపై ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి, ఇండ్లలో ఉండని వారికి ఇండ్లను రద్దు చేస్తామని అన్నారు. అనంతరం పోచారంలో మూడు ఎకరాల విస్తీర్ణంలో సుమారు 62 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 720 ఇండ్ల నిర్మాణపు పనులను పరిశీలించారు. ఈ పనులన్నీ వచ్చే నెలలో పూర్తి కానున్న నేపథ్యంలో, పాఠశాలలు, అంగన్ వాడీ సెంటర్, కమ్యూనిటీహాల్ వంటివి కూడా నిర్మించాలని అధికారులకు సూచించారు. పిమ్మట అమీన్ పూర్ లో ప్రాంతంలో ఇప్పటకే లబ్ధిదారులకు కేటాయించినడబుల్ బెడ్ రూం కాలనీలో విస్తృతంగా పర్యటించి, నిర్మాణంలో ఉన్న ఇండ్ల పనులపై సమీక్షించారు. ముఖ్యంగా ఎంతో సుందరంగా, ప్రతి వీధిలోను ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా పచ్చని మొక్కలు, పాఠశాల వంటివి ఏర్పాటు చేసినప్పటికీ ఇంకా అనేక మంది ఇక్కడ నివాస ముండకుండా వేరే చోట ఉంటున్నారంటూ స్థానికులు చెప్పారు. దీనిపై స్పందిస్తూ, ఇండ్ల కేటాయించిన వారికి ఇక్కడి నివాసం ఉండటానికి ఇష్టపడకపోతే, రద్దు చేసి, ఇండ్లు కావాలని వేచి చూస్తున్న ఇతర పేదలకు కేటాయిస్తామని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని అందరికీ అర్థం అయ్యేలా నోటీసు బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రామేశ్వరం బండ లోని జెఎన్ ఎన్ యుఆర్ ఎం కాలనీలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

## భక్తులకు సౌకర్యాలు కల్పించాలి ఆర్డీవో గ్లోరియా



బాపట్ల నేటి శుభోదయ ఫిబ్రవరి 13 : మహాశివరాత్రిని పురస్కరించుకుని స్వామి వారిని దర్శించుకునే భక్తులకు ఏటువంటి సమస్యలు తలెత్తకుండా దేవస్థానం కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేయాలని బాపట్ల ఆర్డిఓ గ్లోరియా అన్నారు.బాపట్ల జిల్లా కలెక్టర్ ఆదేశాలతో బాపట్ల మండలం అప్పికట్ల గ్రామంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి డీఎస్పీ జగదీష్ నాయక్,తహసిల్దార్ షలీమా, దేవస్థానం కమిటీ సభ్యులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో గ్లోరియా మాట్లాడుతూ శివరాత్రి పురస్కరించుకొని స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకోవడానికి వస్తారని వచ్చే ప్రతి ఒక్కరికి ఏటువంటి అవంతరాలు ఎదురవకుండా పగడ్బందీగా చర్యలు తీసుకోవడంతో పాటు గుంటూరు బాపట్లకు ప్రధాన రహదారి అయిన దారిలో ట్రాఫిక్ సమస్య లేకుండా పోలీసులు జాగ్రత్త తీసుకోవాలన్నారు. భక్తులకు దేవస్థానం నుండి మెడికల్ క్యాంప్, మంచినీటి సౌకర్యం,బయో టాయిలెట్స్, తదితర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా పూజా కార్యక్రమాలు జరగాలని అందుకు తగ్గట్టుగా దేవస్థానం కమిటీ సభ్యులు ప్రణాళికతో కార్యక్రమాలను రూపొందించుకోవాలని వివరించారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ శ్రీనివాసరావు గ్రామస్తులు ఉన్నారు.

## మహాశివరాత్రి అత్యంత వైభవంగా జరగాలి మహాశివరాత్రి ఉత్సవాల్లో భక్తులకు ఇబ్బంది పడకుండా వారికి సౌకర్యంగా ఏర్పాటు చేయాలని



బాపట్ల నేటి శుభోదయ ఫిబ్రవరి 13 : మండల రెవెన్యూ అధికారి ధూళిపూడి వెంకటేశ్వరరావు కోరారు ఈ సందర్భంగా ఎమ్మార్వో గ మాట్లాడుతూ పిట్టలవానిపాలెం మండలంలో కల కాశీ విశ్వనాథ స్వామి దేవస్థానం కాజీ పాలెం రామలింగేశ్వర స్వామి దేవస్థానం మంతెనవారిపాలెం లింగోద్భవ స్వామి వారి దేవస్థానం సందోలు శేషాచల స్వామి దేవస్థానం అల్లూరు ఈ నాలుగు శివాలయాల్లో ఉత్సవాల ఏర్పాటు పక్కాగా చేయాలన్నారు తొక్కిసలాట జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు క్యూలైన్లు బరిగేడ్లు పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలన్నారు భక్తులకు ఇబ్బంది లేకుండా తాగునీరు ఏర్పాటు ప్రసాదముల పంపిణీ ఏర్పాట్లు చేయాలని భక్తులకి ఎలాంటి అసౌకర్యాలు జరగకుండ చూడవలసినదిగా సూచించారు ఈ సమీక్ష సమావేశమునకు దేవాదాయ శాఖ తరపున మండల ఇన్చార్జి నరసింహమూర్తి చందోలు స్టేషన్ హౌస్ ఆఫీసర్ మర్రి శివకుమార్, ఎంపీడీవో శ్రీమతి పద్మావతి మండలములోకల వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు మహిళా పోలీసులు ఇతర అధికారులు వెంకటేశ్వరరాజు ఖాజీ పాలెం చైర్మన్ పరిమి రామకృష్ణ సాయిబాబు చందోలు టెంపుల్ చైర్మన్ నాగరాజు మంతెన వారి పాలెం టెంపుల్ చైర్మన్ పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశం

**డా. సిద్దార్ద అమలు చేస్తున్నారు**




బాపట్ల నేటి శుభోదయ ఫిబ్రవరి 13 : బాపట్ల ఏరియా వైద్యశాలకు నూతన స్వీకారం చుట్టిన బాపట్ల జిల్లా కలెక్టర్ డా. వాసుదేవ వినోద్ కుమార్ వైద్యశాలలో ఎవరు చనిపోయిన ఏరియా వైద్యశాల నిధులు వాడి ఆంబులెన్స్ లో వారి స్వగృమానికి చేర్చాలని ఆదేశించారు. బాపట్ల ఏరియా వైద్యశాలకు పది కిలోమీటర్ల లోపు వ్యక్తి వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందారు . మృతదేహాన్ని గౌరవప్రదంగా వైద్యశాల నుండి సూపర్నెంట్ డాక్టర్ సిద్ధార్థ ఆధ్వర్యంలో రూ.1400 ప్రైవేట్ అంబులెన్స్ కు చెల్లించి మృతదేహాన్ని మృతిడి నివాసానికి చేరుస్తున్న బాపట్ల ఏరియా వైద్యశాల సిబ్బంది.

## రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

**వ్యాసరచన పోటీలు విద్యార్థులలో విషయపరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి దోహదపడతాయని రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు చెప్పారు.**



బాపట్ల నేటి శుభోదయ ఫిబ్రవరి 13 : రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల ఆధ్వర్యంలో యువజన వారోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు విద్యార్థులకు సోషల్ మీడియా పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలకు పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటిరోజు డ్రాయింగ్, రెండవ రోజు బాలికలకు స్లో సైక్లింగ్, మూడోరోజు బాలురకు స్లో సైక్లింగ్, నాలుగవ రోజు వ్యాసరచన ఫోటోలు నిర్వహించడం జరిగిందని, ఈ పోటీలలో గెలుపొందిన అభ్యర్థులకు 17వ తేదీ రోటరీ కళ్యాణ మండపం నందు రోటరీ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ డాక్టర్ రాంప్రసాద్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులు మున్ముందు జిల్లా, రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, బాపట్ల జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు కావాలని కోరారు. అనంతరం కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్ మాట్లాడుతూ మన రోజువారి జీవనసరిలో సోషల్ మీడియా భాగంగా మారింది వ్యాపారాలు విద్యా ఉద్యమాలు రాజకీయాలపై అది గణనీయ ప్రభావాన్ని చూపుతుంది. సామాజిక మాధ్యమాలు మాధ్యమాల రంగాల్లో కొత్త అవకాశాలను ఆవిష్కరించాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ బాపట్ల కోశాధికారి కొత్త సుబ్బారావు, యువజన వారోత్సవాల చైర్మన్ ఎస్ రమేష్ బాబు, సీనియర్ సభ్యులు ఇ. హరిబాబు, బూర్లే రామసుబ్బారావు, జేవి కృష్ణారావు, కె ఉపేంద్ర గుప్త, జిట్టా శ్రీనివాసరా,వు కొల్లా శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, షేక్ మస్తాన్ వలి(ఖాసిం), పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంబీర్ చెరువు అభివృద్ధి కోసం సైబరాబాద్ కమిషనర్‌కు వినతిపత్రం..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ : ప్రగతి నగర్‌లో ఉన్న అంబీర్ చెరువు సమగ్ర అభివృద్ధి కోసం లేక్ వ్యూ కాలనీ, ఆదిత్య నగర్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల నివాసులు కలిసి సైబరాబాద్ కమిషనర్ శ్రీమతి సృజన ఐఏఎస్ కి వినతిపత్రం సమర్పించారు. స్థానికులు వివరించిన సమస్యలను కమిషనర్ శ్రద్ధగా ఆలకించి, అంబీర్ చెరువు అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, చెరువును స్వయంగా సందర్శించి పరిస్థితులను పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంబీర్ లేక్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాంబశివరావు, లేక్ వ్యూ కాలనీ ప్రతినిధులు రామచంద్రరావు, శ్రీమతి ధనలక్ష్మి, గోవిందరాజు, ఆదిత్య నగర్ ప్రతినిధి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆమన్గల్ మున్సిపాలిటీ ప్రజల తీర్పును గౌరవిస్తున్నమని తెలిపిన



తలకొండపల్లి (నేటిశుభోదయ) ఫిబ్రవరి13.: ఆమన్గల్ మున్సిపాలిటీ ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం. ఓడిన సరే ప్రజల పక్షనే నిలబడి,ప్రజలకు ఇచ్చిన హామీల సాధన కోసం అనంతరం పోరాడుతూనే ఉంటామని జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి పేర్కొన్నారు. ఆమన్గల్ మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఆమనగల్లు మున్సిపాలిటీ 15 స్థానాలకు 1-15 వార్డుల్లో విజేతలు,బిఆర్ఎస్- 8 -బిజెపి- 6- కాంగ్రెస్- 1 విజయం సాధించడం జరిగింది. బిజెపి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని తెలిపారు.

## శ్రీ వాహిని ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ విద్యార్థుల ఫేర్వెల్ కార్యక్రమం




విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): శ్రీ వాహిని ఇంజనీరింగ్ కళాశాల లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగ ఆధ్వర్యంలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఫేర్వెల్ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ వేడుకలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్.నాగేంద్ర బాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు విద్యార్థులు తమ విద్యను సమాజ అభివృద్ధికి వినియోగించుకోవాలని,ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా పయనించి కళాశాలకు తల్లిదండ్రులకు కీర్తి తేవాలని సూచించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి అనంతరం ఫైనల్ ఇయర్ విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు,సెక్రటరీ ఊటుకూరు సుబ్రహ్మణ్యం, కరస్పాండెంట్ పోట్రూ నాగేశ్వరరావు మరియు ట్రెజరర్ ముత్యాల కిషోర్ బాబు లు విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సి.ఎస్.ఇ హెచ్.ఓ.డి వెంకటేశ్వరరావు,సి.ఎస్.ఇ (డేటా సైన్స్) హెచ్.ఓ.డి శ్రీమతి చైతన్య,పీజీ ఇన్‌చార్జ్ శ్రీమతి రాజేశ్వరి తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు. కార్యక్రమం ఆద్యాంతం ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది.

## ఖేడ్ లో: బాలికల పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



నారాయణఖేడ్ ఫిబ్రవరి 13 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినులే ఉన్నత స్థాయి అధికారులుగా, ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి తమ ప్రతిభను, నాయకత్వ గుణాలను చాటిచెప్పారు. పాఠశాల ప్రాంగణం మొత్తం ఆనందోత్సాహాలతో కళకళలాడింది. ఈ సందర్భంగా వి. కీర్తన ప్రధాన కార్యదర్శిగా, మేవీన్ విద్యాశాఖ మంత్రిగా, మునజ్జ జిల్లా: అధికారిగా, సోబియా ప్రాంతీయ సంయుక్త అధికారిగా,చందన ఉప జిల్లా: అధికారిగా, జ్ఞానవర్షిత జిల్లా విద్యా అధికారిగా,స్వాతి ప్రధానోపాధ్యాయురాలిగా బాధ్యతలు నిర్వర్తించారు. వివిధ విషయాల ఉపాధ్యాయులుగా కూడా విద్యార్థినులే. వ్యవహరించి తరగతులను సమర్థవంతంగా నిర్వహించారు. వారి ఆత్మవిశ్వాసం,సమయపాలన, బాధ్యతాభావం అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖేడ్ పట్టిన ఎస్సై రాశుల శ్రీశైలం హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న పదవ తరగతి పరీక్షల్లో ప్రతి విద్యార్థిని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. నిరంతర కృషి, క్రమశిక్షణ, దృఢ సంకల్పం ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమని ప్రేరణాత్మకంగా వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు తమ అనుభూతులను పంచుకుంటూ, స్వపరిపాలన దినోత్సవం ద్వారా బాధ్యతలను ఎలా నిర్వహించాలో, నాయకత్వ లక్షణాలను ఎలా అభివృద్ధి చేసుకోవాలో నేర్చుకున్నామని తెలిపారు.భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతామని చెప్పారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం సమగ్ర సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. మొత్తం మీద ఈ స్వపరిపాలన దినోత్సవం విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, వారికి విలువైన అనుభవాన్ని అందించారు అన్నారు.

## బీఆర్ఎస్ గెలుపులో కార్యకర్తల పాత్ర మరువలేనిది

### కారు గుర్తుకు ఓటు వేసిన ప్రతి ఓటర్ కు ప్రత్యేక ధన్యవాదాలు

### గెలుపొందిన కౌన్సిలర్లకు అభినందనలు

### ఓడిన కౌన్సిలర్ అభ్యర్థులు అధైర్య పడవలసిన అవసరం లేదు

### గెలిచిన కౌన్సిలర్లు ప్రజాసేవకే ప్రాధాన్యత నివ్వాలి

### మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 13 : షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు గెలుపుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తీవ్రంగా శ్రమించారని, వారి పాత్ర వెలకట్టలేనిదని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం వెలువడిన మున్సిపల్ ఫలితాలపై తమ అభిప్రాయాన్ని పంచుకున్నారు. 28 స్థానాలకు గాను 11 స్థానాలను గెలుచుకున్నామని, మిగతా స్థానాలలో గట్టి పోటీ ఇచ్చి పార్టీ సత్తాను చాటామని తెలిపారు. గెలుపొందిన కౌన్సిలర్లు ప్రజా సేవలో తరించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల పక్షాన నిలవాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. ఓడిన కౌన్సిలర్ అభ్యర్థులు అధైర్య పడవలసిన అవసరం లేదని, పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో తిరుగులేని శక్తిగా బీఆర్ఎస్ పార్టీ ఉందని విషయం ఎన్నికల ద్వారా తేటతెల్లమైందని, రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు

## బిఆర్ఎస్ సీపీఎం సిపిఐ కూటమికి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు



వైరా నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్), సీపీఎం, సిపిఐ కూటమికి ఓటు వేసి అండగా నిలిచిన ప్రతి ఒక్క ఓటర్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని కూటమి నాయకులు తెలిపారు.ఎన్నికల ఫలితాల అనంతరం శుక్రవారం వైరాలో కట్టా నాగేశ్వరరావు గృహంలో నిర్వహించిన సమావేశంలోబిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు,సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం,సిపిఐ వైరా డివిజన్ కార్యదర్శి ఎర్రబాబు,వైరా మాజీ ఎంపీపీకట్టాకృష్ణార్జునరావు,మాట్లాడుతూ.వైరా మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అధికార దాహంతో డబ్బు పంపిణీ వంటి అనైతిక పద్ధతులను అనుసరించడం వల్లే కొన్ని స్థానాల్లో విజయం సాధించిందని ఆరోపించారు. కేవలం స్వల్ప ఓటింగ్ తేడాతో పలు స్థానాల్లో కూటమి ఓటమిపాలైనప్పటికీ, ప్రజల మద్దతు పరంగా నైతిక విజయం పూర్తిగా బిఆర్ఎస్ వామపక్ష కూటమిదేనని స్పష్టం చేశారు.మొత్తం 20 స్థానాలున్న వైరా మున్సిపాలిటీలో బిఆర్ఎస్, వామపక్ష కూటమి 7 స్థానాలు గెలవడం హర్షణీయమని తెలిపారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో కూటమికి ఓటు వేసిన ప్రతి ఒక్క ఓటర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్, సీపీఎం, సిపిఐ పార్టీలు కలిసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరింత బలంగాపోరాడుతాయని, ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తామని తెలిపారు. ఎన్నికల్లో సైనికుల్లా పనిచేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు.ఈసమావేశంలోఎనమిదో వార్డు కౌన్సిలర్ చిలక చిన్న కొట్టయ్య ,కామినేని శ్రీనివాసరావు, లాల్ అహ్మద్, ఏలూరు శ్రీను, అమరనేని కృష్ణ, వజనేపల్లి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికలపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కీలక వ్యాఖ్యలు

### కాంగ్రెస్ కు ఓటిచ్చారు.. ప్రగతికి చోటిచ్చారు..

### చైర్మన్ నియామకం అధిష్టానం చూసుకుంటుంది..

### కౌన్సిలర్లు నిరంతరం ప్రజల్లో ఉండి పనిచేయండి..

### ప్రజాస్వామ్యబద్ధంగా మున్సిపాలిటీ ఎన్నికలు

### షాద్ నగర్ మీడియాతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 13: ప్రజల సహృదయంతో కాంగ్రెస్ పార్టీకి ఓటు ఇచ్చి ప్రగతికి చోటు కల్పించారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల అనంతరం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలు పూర్తిగా ప్రజాస్వామ్యబద్ధంగా జరిగాయని అన్నారు. ఎన్నికలను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించిన పోలీసులకు, అధికారులకు, మీడియా ప్రతినిధులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ ఎన్నికల్లో బడుగు వర్గాలను దృష్టిలో పెట్టుకొని అందరికీ అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఒక రజకుడు, ఒక ఆర్య కటిక నాయకులు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు తదితరులకు అవకాశం కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. మైనారిటీలకు కూడా పెద్ద ఎత్తున ప్రాధాన్యత ఇచ్చామని, వారందరూ విజయం సాధించడం సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు. గత రెండేళ్లలో వార్డుల వారీగా చేసిన అభివృద్ధి పనులే పార్టీని గెలిపించాయని అన్నారు. భవిష్యత్తులోనూ పార్టీలకు సంబంధం లేకుండా అన్ని వార్డులను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఓడిపోయిన అభ్యర్థులు నిరాశకు గురికావాల్సిన అవసరం లేదని, మంచి భవిష్యత్తు కోసం కృషి చేయాలని, పదవుల్లో లేకున్నా ప్రజల్లో ఉండాలని పేర్కొన్నారు. ఈ ఎన్నికల ప్రక్రియలో తనకు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. చైర్మన్ పదవిపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు ఎంతోమంది యువతకు అవకాశాలు కల్పించామని పార్టీ కూడా యువత వైపు దృష్టిసారించిందని అదేవిధంగా చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎంపిక అధిష్టానం చూసుకుంటుందని న్యాయంగా పనిచేసిన వారు పార్టీకి అన్ని వేళల్లో కష్టపడ్డ వారికి గుర్తింపు ఉంటుందని చైర్మన్ ఎంపికలు పార్టీ నిర్ణయం కార్యకర్తల అభిప్రాయం సీనియర్ నాయకులు తదితరు కమిటీ సభ్యుల పరిధిలో ఉంటుందని అందరి అభిప్రాయాలను తను గౌరవిస్తానని ఎమ్మెల్యే శంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు...

# షాద్ నగర్ గడ్డపై "శంకర్ మార్క్"

### బిఆర్ఎస్ గులాబీ కోటను బద్దలు కొట్టిన కాంగ్రెస్

### 2 సీట్లకు పరిమితమైన మున్సిపాలిటీని 15 సీట్లకు పెంచి..

### షాద్ నగర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసంతో సరికొత్త రాజకీయం

### శంకరుడి చాణిక్య నీతి పై పార్టీ వర్గాల హర్షం

### మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి - శ్యామ్ సుందర్ రెడ్డి తదితర సీనియర్ నాయకుల సమన్వయం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 13 : ఎవరు అవునన్నా కాదన్నా గెలుపు కాంగ్రెస్ దే.. ఎలా గెలిచినా ఏదైనా విజయం విజయమే. మున్సిపాలిటీ పాలకవర్గాన్ని చేజిక్కించుకోవడం అంటేనే కాంగ్రెస్ కు గొప్ప విజయం. పోగొట్టుకున్న చోటనే వెతకాలి పట్టాలి.. ఇందులో ఎలాంటి శషభిశలు అవసరం లేదు. రామాయణంలో పిడకల వేటలా కొందరు కాంగ్రెస్ గెలుపు పై బీరాలు పలుకుతున్న తీరు కూడా చర్చకు వస్తుంది. షాద్ నగర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాటలు హామీలు నేడు నిజమయ్యాయి. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించినప్పుడే గొప్ప రాజకీయ నాయకులు అవుతారు. కారణాలు ఏవైనా కాంగ్రెస్ అనుకున్నది నెరవేర్చుకుంది. గత 9 ఏళ్లు బిఆర్ఎస్ ప్రభుత్వం పాలించిన వేళ కాంగ్రెస్ పార్టీ పాలకవర్గం అతలాకుతలం అయింది. అప్పట్లో మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం ఉన్నఫలంగా బిఆర్ఎస్ పార్టీలో చేరాక ఆనాడు జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రెండు అంటే రెండే కౌన్సిలర్ స్థానాలు వచ్చాయి. ఇప్పుడు అధికారం చేపట్టిన తర్వాత 15 స్థానాలను నేడు బిఆర్ఎస్ పార్టీ నుండి తీసుకోవడం మున్సిపల్ పీఠాన్ని చేజెక్కించుకోవడం అంత ఆషామాషీ కాదు. బిఆర్ఎస్ పార్టీ బలహీనంగా లేదని ఇక్కడ గమనించాల్సిన అంశం. ఆషామాషీగా ఈ స్థానాన్ని అంత ఈజీగా బిఆర్ఎస్ పార్టీ వదులుకోవడానికి సిద్ధంగా లేదు. దెబ్బతిన పులి బిఆర్ఎస్ అని మరవద్దు. అధికారం ఉన్న సమయంలో జాగ్రత్తగా పావులు కదిపి ఒక చాణక్య నీతిని అవలంబించి అనుకున్న గమ్యాన్ని చేరుకోవాల్సిన అవసరం ఉంది. గెలిచాక ఆ గెలుపు పై రామాయణంలో పిడకల వేటలా లోటుపాట్లు వెతకడం కొందరికి సాధారణమే. కానీ ఆ విజయానికి వెనుక ఉన్న ఇబ్బందుల స్థితిగతులను కూడా పరిశీలించుకోవాలి.

### అన్ని సామాజిక వర్గాలకు న్యాయం..

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభ్యర్థుల ఎంపిక తీరు స్థానిక ప్రజల మన్ననలు పొందుతుంది. బడుగు బలహీన వర్గాలు ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజల రాజకీయ చైతన్యం అభివృద్ధిపై దృష్టి సారించి సీట్లను కేటాయించడం విశేషంగా చెప్పవచ్చు. సమాజంలో చిన్న కులవృత్తులు చేసుకుని ఆరెకటిక, రజక, ముస్లిం మైనార్టీలు, ఓసి బీసీలను మిళితం చేసి అన్ని వర్గాలకు ఈరోజు కొత్తవారిని అందులో యువతను పెద్ద ఎత్తున ప్రోత్సహించిన ఘనత కూడా ఎమ్మెల్యేదే. సామాజిక వర్గాల కూర్పు చక్కగా చేసి వారిని మున్సిపల్ కౌన్సిల్ కు ఎంపిక చేసిన తీరు, ప్రచార హోరు సర్వత్ర ప్రశంసనీయమే. ఇక్కడ మరో విషయం ముఖ్యంగా చెప్పుకోవాలి.

బిఆర్ఎస్ పని అయిపోయిందని భావిస్తే తప్పే.. ఎందుకంటే బీఆర్ఎస్ ను ఎప్పుడు తక్కువ అంచనా వేయొద్దు. ఇంతకుముందు చర్చించుకున్నట్టు దెబ్బతిన్న పులి బీఆర్ఎస్. తన ఉనికిని ఎప్పుడు కోల్పోకుండా కాపాడుకునే ప్రయత్నం చేస్తుంది అందుకే రాజకీయ ఎత్తుగడలతో కుర్చీలు సాధించడం తెలివిగా ఓర్పుగా నేర్పుగా ముందుకు సాగడం కాంగ్రెస్ పార్టీకి సవాలుగా మిగిలింది. ఆ సవాళ్లను స్వీకరించి ముందుకు సాగి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన "మార్క్" ప్రదర్శించి మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించారు. బిఆర్ఎస్ పార్టీకి రెండు సీట్లు ఎక్కువ వచ్చిన, కాంగ్రెస్ పార్టీకి రెండు సీట్లు తక్కువగా వచ్చినా రాజకీయంగా ఏం జరగాలో అదే జరుగుతుంది. రెండు సీట్లు తక్కువ వచ్చాయని మున్సిపల్ పీఠం ఎక్కడం ఆపేయలేదు కదా..? అలా జరిగేది ఇలా జరిగేది అంటూ రామాయణంలో పిడకల వేటలా ఎత్తిపొడుపులు సమంజసము కాదనీ ఆలోచించుకోవాలి అంటున్నారు కాంగ్రెస్ నాయకులు. ఒక్క ఓటుతో గెలిచిన ఒక్క ఓటుతో ఓడిపోయిన గెలుపు గెలుపే ఓటమి ఓటమే అని గ్రహించాలి. బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ పీఠాన్ని లాగిందా లేదా చూడాలి..? గెలుపును వరించిందా లేదా చూడాలి. తప్పు ఒప్పులు అందరూ చేస్తారు. ప్రతి ఓటమి నుండి ఒక గుణపాఠం నేర్చుకోవాలి. విజయంగా ముందుకు సాగాలి. ఇక్కడ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పార్టీ నాయకులతో సమిష్టి కృషి చేశారు. తన సొంత మార్క్ రాజకీయాలతో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి సూచన సలహాలతో శ్యాంసుందర్ రెడ్డి మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తాండ్ర విశాల జడ్పిటిసి వెంకటరామిరెడ్డి బాలరాజ్ గౌడ్ చల్లా శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి కేకే కృష్ణ ఇంకా ఎందరో నేతల ఎత్తులు పై ఎత్తులు వారి సహకారం తదితర అంశాలు కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చాయి. ఈ విషయాన్ని ఎవరైనా కాదంటారా..?

### కాంగ్రెస్ పార్టీది విజయం అంతా ఈజీ కాదు..

కాంగ్రెస్ పార్టీకి విజయం అంత ఈజీగా లభించలేదు. ఏమాత్రం పొరపాటు చేసినా పీఠం చేజారేది. అనేక ప్రణాళికలు ఎత్తుగడలు రచించి ఏదో రకంగా 15 సీట్లను సాధించింది. అధికారం చేతిలో ఉన్నప్పటికీ ప్రజలను మెప్పించి ఒప్పించి ఓట్లు రప్పించుకోవడం అంత ఆషామాషీ విషయం కాదు. డబ్బే ప్రధానం అయితే అది అధికార, ప్రతిపక్ష పార్టీల వద్ద చాలా ఉంది, డబ్బులు వెదజలితే 28 సీట్లు కూడా క్లీన్ స్విఫ్ చేయాలి. అలాగని కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ రెండు బరితెగించలేదు కదా..? కానీ ఎవరి విధానాలు ఎవరి ఎవరి ఎత్తుగడలు వారివి.

### ఎస్.. ఎవరి ప్రయత్నాలు వారివి

ఎస్.. ఎవరి ప్రయత్నాలు వారివి. అధికారంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ హేమాహేమీలను ఎన్నికల్లో పిలుచుకొని వారితో ప్రచారం చేయించుకుంది. మంత్రి దామోదర్ రాజనర్సింహ మొదలు మరింత మంది పార్టీ నాయకులు ప్రచారం చేశారు. మంత్రి ఇతర ముఖ్య నాయకులు ప్రచారం చేసిన వార్డులో సుమారు 400 దాకా మెజార్టీ కూడా వచ్చిందన్న విషయం మర్చిపోకూడదు. గెలిచామా లేదా? అన్నదే ఇంపార్టెంట్. అదే బిజెపి విషయంలో కూడా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రచారానికి వచ్చి 9వ వార్డులో అశోక్ ను గెలిపించుకోగలిగారు. ఎవరి ఇష్టం వారిది. బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వకపోతే రెబల్గా స్వతంత్ర బరిలో నిలబడి 8 వ వార్డు అభ్యర్థి సుధీర్ విజయ విహారం చేశారు. ఇక్కడ ఎవరిని ఎక్కువ తక్కువ చేసి మాట్లాడలేం. మున్సిపల్ ఎన్నికల్లో ఎక్కడ కనిపించని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తెరవెనుక తనను నమ్ముకున్న వారిని కొందరిని గెలిపించుకున్నాడనీ ఇప్పుడు ప్రచారం జరుగుతుంది. ఇది అక్రమమా సక్రమమా? పక్కన పెడితే తన వారికోసం తాను కష్టపడడం తప్పులేదు. ఎన్నికలు అన్నప్పుడు ఎవరి ఎత్తుగడలు వారివి. గెలుపే ప్రధానం కావాలి. ఇక డబ్బుల పంపిణీ విషయానికి వస్తే ఎవరు సొక్కం సోలలు కాదు. అందరు ఓటర్లకు అన్ని పంచి పెట్టారు. దేశం కోసం ధర్మం కోసం అనే కాన్సెప్ట్ ఉన్నోళ్ళు కూడా మందులు చీరలు డబ్బులు పంచిన దాఖలాలు ఉన్నాయి మరి. ఎవరేం తక్కువ కాదు. ఏ పార్టీ ఏ నాయకుడు ఏం చేసినా తన మనుగడ కోసమే అన్న విషయం మర్చిపోవద్దు.

### ఇక అసలు విషయానికి వస్తే..

నియోజకవర్గంలో తుడిచిపెట్టుకుపోయిన కాంగ్రెస్ పార్టీని మళ్లీ బ్రతికించేందుకు నడుము కట్టిన వీర్లపల్లి శంకర్.. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల్లో బలంగా పార్టీని నిలిపిన అంజయ్య యాదవ్ ను ఓడించడం అంతా ఆషామాషీ కాదు. కానీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తనకున్న రాజకీయ పరిజ్ఞానం తన మార్క్ రాజకీయాలతో ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ వచ్చాడు. ఊరికేనే ఎమ్మెల్యే సీటు తమాషాకు ఎక్కలేదు. దాని వెనుక ఎంతో కష్టం దాగి ఉంది. పార్టీలో ఎవరూ లేని సమయంలో ఎంతో చాతుర్యంతో తిరిగి సొంతగూటికి అందరిని రప్పించాడు. అంతేకాదు పక్క పార్టీ వాళ్ళను కూడా తన పార్టీలోకి తెచ్చుకున్నాడు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, భీష్మ కిష్టయ్య, అదేవిధంగా శివశంకర్ గౌడ్, ఇతర పార్టీ నుండి మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, తాండ్ర విశాల రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి లాంటి హేమాహేమీలను ఎమ్మెల్యే శంకర్ తన పంచన చేర్చుకున్నారు. ఇది ఊరికే జరగలేదు. ఎంతో పరిజ్ఞానంతో భవిష్యత్తు రాజకీయాన్ని దృష్టిలో పెట్టుకుని చేసుకున్న ఒక ప్రణాళిక. కాంగ్రెస్ పార్టీకి లాభం జరిగిందా నష్టం జరిగిందా అంటే 100% లాభం జరిగిందని చెప్పాలి. బిఆర్ఎస్ మున్సిపల్ స్థానాన్ని కాంగ్రెస్ చేజెక్కించుకోవడం ఒక లక్ష్యం. అది తక్కువ సీట్లా? ఎక్కువ సీట్లా ? అన్న ప్రశ్న కాదు కచ్చితంగా తను కావలసిన మెజార్టీ సీట్లను మాత్రం ఎవరిపై ఆధారపడకుండా సాధించుకోగలిగింది. మ్యాజిక్ ఫిగర్ ను అందుకుంది. హంగ్ రాలేదు.. కాదు కాదు రానివ్వలేదు. పీఠం అధిష్టించి పాలకవర్గాన్ని సిద్ధం చేయడానికి ఎవరిని చేయి చాచి మద్దతు అడగలేదు. ఇక ఇప్పుడు చెప్పండి శంకర్ మార్క్ రాజకీయం ఎలా పకడ్బందీగా సాగిందో అర్థం చేసుకోవాలి. ఊకూకనే రాలే బిడ్డ కూసున్న సీటూ.. ఎదురించుకుంటు ఎక్కినరా ఒక్కొక్క మెట్టు.. పాట కాంగ్రెస్ అధినేత సీఎం రేవంత్ రెడ్డి అందుకే కాంగ్రెస్ పార్టీకి అంకితం చేశారు అని గమనించక తప్పదు..

## విద్యుత్ సరఫరాలో అంతరాయం


### కోడిచెర్ల సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మత్తులు, కొత్తూర్ ఏఈ రమేష్ గౌడ్,



షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 13: నేడు అనగా (14-02-2026) శనివారం రోజున 33/11 కేవీ కోడిచెర్ల సబ్‌స్టేషన్‌లో అత్యవసర మరమ్మత్తుల పనులు చేపట్టనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు ఈ పనుల కారణంగా ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు కోడిచెర్ల సబ్‌స్టేషన్ పరిధిలోని కోడిచెర్ల, కోడిచెర్ల తండా, పెంజర్ల, ఖాజగూడ గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. అందువల్ల ఆయా గ్రామాల వినియోగదారులు రైతులు వర్తక వాణిజ్య దారులు తమ దినచర్యలను ముందుగానే ప్రణాళిక చేసుకుని సహకరించాలని విద్యుత్ శాఖ విజ్ఞప్తి చేసింది మరమ్మత్తుల పనులు పూర్తి కాగానే విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడుతుందని అధికారులు తెలిపారు.

## వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయభేరీ మోగించింది

### 15వ వార్డు ఫలితంలో ఉత్కంఠ...



వైరా నేటి శుభోదయ: 15వ వార్డు ఫలితం పై సుమారు రెండు గంటల పాటు ఉత్కంఠ నెలకొంది. ఈ వార్డులో మొత్తం 1218 ఓట్లు పోలయ్యాయి. అయితే మొదట ఓట్ల లెక్కింపు సమయంలో కాంగ్రెస్ అభ్యర్థిని రాంపూడి రాజ్యలక్ష్మి పై సిపిఐ అభ్యర్థిని నల్లమోతు శైలజ 16 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అయితే మొత్తం 1218 ఓట్లకు గాను అభ్యర్థుల వారీగా విడగొట్టిన ఓట్ల సంఖ్య 1215 మాత్రమే తేలాయి. దీంతో మరో మూడు ఓట్ల మిస్సింగ్ పై రీకౌంటింగ్ నిర్వహించారు. అయితే ఆ మూడు ఓట్లు కూడా సిపిఐ అభ్యర్థిని శైలజ కు లభించాయి. చివరకు 19 ఓట్ల మెజార్టీ శైలజ కు వచ్చింది. కాంగ్రెస్ అభ్యర్థినికి పోస్టల్ బ్యాలెట్ ఒకటి రావడంతో సిపిఐ అభ్యర్థిని శైలజ 18 ఓట్లతో గెలుపొందినట్లు అధికారులు ప్రకటించారు. వైరా ఏసీపీ ఎస్.సారంగపాణి ఆధ్వర్యంలో కౌంటింగ్ కేంద్రం వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కొత్తగూడెంలో ఓడిపోలేదు : పొంగులేటి



ఖమ్మం, నేటి శుభోదయ ::: కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోలేదని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కొత్తగూడెంలో కాంగ్రెస్, సీపీఐ మధ్య స్నేహపూర్వక పోటీ జరిగిందని చెప్పారు. కాంగ్రెస్, సీపీఐ పార్టీలు కలిసి అక్కడ 45 డివిజన్లలో విజయం సాధించాయని, సీపీఐ తమ మిత్ర పక్షమని పొంగులేటి వ్యాఖ్యానించారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి శుక్రవారం రాత్రి మీడియాతో మాట్లాడారు.

# ప్రతీ ఒక్క హామీని నెరవేరుస్తా -అర్ధ సుధాకర్ రెడ్డి



నేటి శుభోదయ వికారాబాద్ 13 ఫిబ్రవరి : 10వ వార్డు అభ్యర్థి అర్ధ సుధాకర్ రెడ్డి గణవిజయం సాధించడం వార్డు ప్రజల్లో ఆనందం మరియు ఆశలను నింపింది. తనపై నమ్మకం ఉంచి విజయం అందించిన ప్రతి ఓటరుకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం తన వ్యక్తిగత విజయమేగాక, మొత్తం వార్డు ప్రజల విశ్వాసానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం తన మొదటి కర్తవ్యం అని స్పష్టం చేశారు. లక్ష్మీనగర్ తండా, చెంచుపల్లి, అనంతగిరిపల్లి ప్రాంతాలను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ఈ ప్రాంతాలను పట్టణానికి ఏమాత్రం తీసిపోకుండా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యం అని తెలిపారు. తాగునీరు, కాలువలు, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. అలాగే విద్య, ఆరోగ్యం, పారిశుద్ధ్యం వంటి అంశాల్లోనూ సమగ్ర అభివృద్ధి తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డు ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని, ప్రజలతో కలిసి పనిచేస్తూ పారదర్శక పాలన అందిస్తానని ఆయన వెల్లడించారు. ఎన్నికల సమయంలో చూపిన ప్రేమాభిమానాలను ఎప్పటికీ మరువనని, అందరి సహకారంతో 10వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అర్ధ సుధాకర్ రెడ్డి తెలిపారు.

# గెలవలేక కాంగ్రెస్ అనైతికంగావ్యవహరిస్తుంది

## - బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో అధికారంలో ఉండి కూడా ప్రజల ఆశీస్సులు పొందలేక, అధికారంలో ఉన్న కాంగ్రెస్ అనైతిక చర్యలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నిశితంగా విమర్శించారు. కొత్తగూడెం కార్పొరేషన్ 32 వ డివిజన్ లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన గుగులోత్ రాంబాబు ను పోలీసులతో బెదిరించి తీ సుకెళ్ళారని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా కాంగ్రెస్ వికృత చర్యలకు పాల్పడుతున్నదని ఎంపీ రవిచంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల దీవెనలతో గెలిచిన తమ అభ్యర్థులను బెదిరించి అక్రమంగా మేయర్ పీఠాన్ని దక్కించుకోవాలని కాంగ్రెస్ కుయుక్తులు పన్నుతుందని ఆయన మండిపడ్డారు. బెదిరించి రాంబాబును ఎత్తుకెళ్లిన పోలీసులు తిరిగి వెంటనే ఆయన కుటుంబ సభ్యులకు అప్పగించాలని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు. పోలీసులు అధికార పార్టీ కార్యకర్తల మాదిరిగా పనిచేస్తున్నారని ఆయన విమర్శించారు. పోలీసులు ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించకపోతే, భవిష్యత్తులో జరగబోయే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఎంపీ రవిచంద్ర హెచ్చరించారు. కొత్తగూడెం ప్రజల తీర్పును బీఆర్ఎస్ స్వాగతిస్తుందని, ప్రజలెదుర్కొంటున్న తక్షణ సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ ఇదేవిధంగా పోరాటాన్ని పోరాడుతుందని ఎంపీ వద్దిరాజు చెప్పారు.

# పూజా కార్యక్రమాలకు బియ్యం వితరణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ 59 వ డివిజన్ దానవాయిగూడెం లో శివరాత్రి పండుగ రోజు బ్రహ్మంగారి పూజా కార్యక్రమాలకు 25 కేజీల బియ్యం ఖమ్మం ఉమెన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్యామలాదేవి ఆర్థిక సహాయం చేసారు ఈకార్యక్రమంలో పాల్గొన్న వారు ఖమ్మం జిల్లా విశ్వబ్రాహ్మణ మహిళ మండలి అధ్యక్షురాలు గన్నోజు గోవిందమ్మ, ఖమ్మం నగర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం ఉపాధ్యక్షులు విజయగిరి సదానంద చారి, 59వడివిజన్ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం అధ్యక్షుడు తాటికొండ వెంకటాచారి, కోశాధికారి జుజ్జూరు వెంకటేశ్వరావు, కార్యవర్గ సభ్యులు చిట్టోజు రామబ్రహ్మచారి,బాజోజు కోటాచారి తదితరులు పాల్గున్నారు.

# మాది నేని సునీతను అభినందించిన నాయకులు



వైరా నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల్లోమాజీ రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ మార్గదర్శకత్వం, ఆదేశాలమేరకువైరామున్సిపాలిటీలో సీపీఎం, సీపీఐ బలపరిచిన టీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి శ్రీమతి మాదినేని సునీత 12వ వార్డులో గెలిచారు ఈ విజయానికి డివిజన్ ఇన్‌చార్జ్, ఆర్యవైశ్య ప్రముఖులు, ప్రముఖ న్యాయవాది, ఇమీడియట్ ఫాస్ట్ వాసవి క్లబ్ గవర్నర్ శ్రీ కొత్త వెంకటేశ్వరరావు సమన్వయం ముఖ్యకారణంగానిలిచింది.అలాగే ఖమ్మం కార్పొరేషన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్ మోహన్ రావు వనమా విశ్వేశ్వర రావు , కట్ట నాగేశ్వర రావు మిట్టపల్లి కిరణ్ , కొల్లా రాంబాబు రంగా వాసవి గ రంగా సత్యనారాయణ , గుంటుపల్లి దివాకర్ గుప్తా బచ్చు మురళీకృష్ణ ఆకుల సతీష్, గార్లపాటి సంతోష్ , బచ్చు ప్రసాద్, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి మాడపాటి వెంకటి మాడపాటి మల్లికార్జునరావు మాదినేని ప్రసాదు మాదినేని సత్యనారాయణ మరియు ఇతర ముఖ్య నాయకులందరి ఐక్యత, కృషి, సహకారంతో విజయం సాధ్యమైంది. మాది నేని సునీత కు శుభాకాంక్షలు తెలియజేశారు12వ వార్డులో సాధించిన ఈ విజయానికి శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజలకు సేవ చేసే మరిన్ని అవకాశాలు కలగాలని ఆకాంక్షిస్తున్నాము

# గిరిజనుడికి మేయర్ పదవి

## సిపిఐ నేత కూనంనేని సంచలన ప్రకటన



ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: కొత్తగూడెం కార్పొరేషన్‌లోని అత్యధిక వార్డుల్లో సిపిఐ ఎక్కువ డివిజన్లలో విజయం సాధించింది. మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు రెడీ అయింది. తాజాగా ఫలితాలపై ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. కొత్తగూడెంలో ప్రజలు సీపీఐని ఆదరించారు. కేటీఆర్ కూడా ఫోన్ చేసి మద్దతు ఇచ్చారు. ఇండిపెండెంట్లు కూడా మద్దతు ఇస్తున్నారు. మేయర్ పదవిని కైవసం చేసుకుంటాం. ఇప్పటివరకు మేము కాంగ్రెస్‌తో ఎలాంటి చర్చలు చేయలేదు. జాతీయ స్థాయిలో పార్టీ నిర్ణయం ప్రకారం ముందుకు వెళ్తాం. మేయర్ పదవిని గిరిజనులకే ఇస్తామని కూనంనేని సంచలన ప్రకటన చేశారు. ఇదిలా ఉంటే సీపీఐ ఏకైక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఇలాఖాలో ఆ పార్టీ మేయర్ పీఠాన్ని దక్కించుకోనుండటంతో ఆ పార్టీ వర్గాల్లో సరికొత్త ఉత్సాహం నెలకొంది.

# వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయభేరీ మోగించింది



వైరా నేటి శుభోదయం: వైరా మున్సిపాలిటీ పీఠం హస్తగతమైంది. మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో కాంగ్రెస్ ప్యానెల్ 13 వార్డుల్లో విజయం సాధించగా, బీఆర్ఎస్ ప్యానల్ 7 వార్డుల్లో గెలుపొందింది. మున్సిపాలిటీలోని 1, 3, 4, 6, 7, 9, 13, 14, 16, 17, 18, 20 వార్డుల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. 19వ వార్డులో కాంగ్రెస్ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. బీఆర్ఎస్ పార్టీ 2, 5, 8, 11, 13 వార్డులలో విజయం సాధించింది. 10వ వార్డును బీఆర్ఎస్ బలపరిచిన సిపిఎం, 15వ వార్డును సీపీఐ కైవసం చేసుకున్నాయి. 14వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ధీరావత్ వెంకటేశ్వర్లుకు అత్యధికంగా 430 ఓట్ల మెజార్టీ రాగా, 15వ వార్డులో సిపిఐ అభ్యర్థిని నల్లమోతు శైలజకు అత్యల్పంగా 18 ఓట్ల మెజారిటీ వచ్చింది. 13 కాంగ్రెస్. 7 బీఆర్ఎస్ వైరా మున్సిపాలిటీలోని 1వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి మద్దెల రవిపై కాంగ్రెస్ అభ్యర్థి మోరు శ్రీకాంత్ 121 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. శ్రీకాంత్ కు 618, మద్దెల రవికి 497 ఓట్లు లభించాయి. 2వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని బత్తుల గీతపై బీఆర్ఎస్ అభ్యర్థిని తిరుపతి శివకుమారి 402 ఓట్ల మెజారిటీతో గెలుపొందింది. శివకుమారికి 717, బత్తుల గీతకు 315 ఓట్లు లభించాయి. 3వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి కారుకొండ బోసుపై కాంగ్రెస్ అభ్యర్థిని బొర్రా ఉమాదేవి 154 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. బొర్రా ఉమాదేవికి 531, కారుకొండ బోసుకు 377 ఓట్లు లభించాయి. 4వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థిని నిమ్మతోట జయమ్మ పై కాంగ్రెస్ అభ్యర్థిని నిమ్మతోట శ్రావణి 223 ఓట్ల మెజార్టీతో గెలుపొందింది. శ్రావణికి 504 , నిమ్మతోట జయమ్మకు 281 ఓట్లు లభించాయి. 5వ వార్డులో సిపిఐ అభ్యర్థి మిట్టపల్లి రాఘవరావుపై బీఆర్ఎస్ అభ్యర్థిని కట్టా స్వరూప రాణి 178 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. స్వరూపరాణికి 506 , రాఘవరావుకు 328 ఓట్లు లభించాయి. 6వ వార్డులో సిపిఎం అభ్యర్థిని మాదినేని రజనిపై కాంగ్రెస్ అభ్యర్థిని కాపా చంద్రకళ 286 ఓట్ల మెజార్టీతో గెలుపొందింది. చంద్రకళకు 528, రజనికి 242 ఓట్లు లభించాయి. 7వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి పణితి శాంతయ్యపై కాంగ్రెస్ అభ్యర్థి పణితి సైదులు 176 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 13వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థిని మాదినేని నాగరాణిపై కాంగ్రెస్ అభ్యర్థిని.. సైదులకు 529 , శాంతయ్యకు 353 ఓట్లు లభించాయి. 8వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కన్నెగంటి నాగేశ్వరరావుపై బీఆర్ఎస్ అభ్యర్థి చిలక చిన్న కోటయ్య 294 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. చిన్నకోటయ్యకు 675, నాగేశ్వరరావుకు 381 ఓట్లు లభించాయి. 9వ వార్డులో సిపిఎం అభ్యర్థిని గుడిమెట్ల రజితపై కాంగ్రెస్ అభ్యర్థి కట్ల సంతోష్ 185 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. సంతోష్ కు 656, రజితకు 471 ఓట్లు లభించాయి. 10వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని బొడ్డు త్రివేణి పై సిపిఎం అభ్యర్థి కిన్నెర కృష్ణ 292 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కృష్ణకు 722, త్రివేణి కి 430 ఓట్లు లభించాయి. 11వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కొల్లి రమేష్ పై బీఆర్ఎస్ అభ్యర్థి దొంతెబోయిన వెంకటేశ్వర్లు 379 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. వెంకటేశ్వర్లకు 796, రమేష్ కు 417 ఓట్లు లభించాయి. 12వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని మిట్టపల్లి కృష్ణవేణిపై బీఆర్ఎస్ అభ్యర్థిని మాదినేని సునీత 30 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. సునీతకు 393, కృష్ణవేణికి 363 ఓట్లు లభించాయి. 13వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థిని మాదినేని నాగరాణిపై కాంగ్రెస్ అభ్యర్థిని ముళ్ళపాటి విజయలక్ష్మి 230 ఓట్ల మెజారిటీతో గెలుపొందింది. విజయలక్ష్మికి 490, నాగరాణికి 260 ఓట్లు లభించాయి. 14 వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి వాంకుడోత్ వీరన్న పై కాంగ్రెస్ అభ్యర్థి దీరావత్ వెంకటేశ్వర్లు 430 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. వెంకటేశ్వర్లకు 793, వీరన్న కు 363 ఓట్లు లభించాయి. 15వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని రాంపుడి రాజ్యలక్ష్మిపై సిపిఐ అభ్యర్థిని నల్లమోతు శైలజ 18 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. శైలజకు 611, రాజ్యలక్ష్మి కి 593 ఓట్లు లభించాయి. 16వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి రాచబంటి బాలకృష్ణపై కాంగ్రెస్ అభ్యర్థి రాచబంటి బలరామయ్య 87 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. బలరామయ్యకు 572 బాలకృష్ణ కు 485 ఓట్లు లభించాయి. 17వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థిని రాచర్ల పద్మపై కాంగ్రెస్ అభ్యర్థిని బత్తుల సుమతి 241 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సుమతికి 605, పద్మకు 364 ఓట్లు లభించాయి. 18 వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థిని రాచబంటి శ్రీదేవి పై కాంగ్రెస్ అభ్యర్థిని గోరింట్ల శ్రీదేవి 279 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. గోరింట్ల శ్రీదేవి కి 745, రాచబంటి శ్రీదేవికి 466 ఓట్లు లభించాయి. 19వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థిని దామ ఉమాపై కాంగ్రెస్ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థిని చింతనిప్పు సులోచన 124 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సులోచనకు 575, ఉమకు 451 ఓట్లు లభించాయి. 20వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థిని ఆదూరి రాధపై కాంగ్రెస్ అభ్యర్థిని ఉంద్రు వరలక్ష్మి 428 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. వరలక్ష్మికి 670, రాధకు 242 ఓట్లు లభించాయి.

# ఏదులాపురంలో కాంగ్రెస్ విజయకేతనం

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, ఏదులాపురం మున్సిపాలిటీ మొత్తం వార్డులు 32 గాను,15వ వార్డు కాంగ్రెస్ ఏకగ్రీవం అయిెంది. 31 వార్డులలో కాంగ్రెస్ 23,సిపిఐ-3,సిపిఎం -2,బిఆర్ ఎస్ -2ఇండిపెండెంట్ - 1 గెలుపొందారు.

**1వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతమల్ల రవీంద్ర నాథ్ విజయం.**


2వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు సరూప విజయం
3వ వార్డు స్వాతంత్ర అభ్యర్థి కొమరగిరి సత్యవతి విజయం.
4వ వార్డు కాంగ్రెస్ బోయిన కుమారి విజయం.
5వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బానోతు నాగేంద్ర ప్రసాద్ విజయం
6వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఏమి రెడ్డి శివదేవి విజయం
7వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బుర్ర మహేష్ విజయం.
8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి సంగాని సుశీల విజయం.
9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కందుకూరి శేషమ్మ విజయం.
10వ వార్డు బిఆర్ ఎస్ అభ్యర్థి పేరుమల్లపల్లి మరియమ్మ విజయం,
11వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పేరం వెంకటలక్ష్మి విజయం సాధించింది.
12వ వార్డు బిఆర్ ఎస్ అభ్యర్థి మెర్రీ మేకల సత్యనారాయణ విజయం
13వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బైరి కోటేశ్వరావు విజయం,
14 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి తమ్మినేని నవీన్ విజయం.
15వ వార్డు తమ్మినేని మంగతాయి ( ఏకగ్రీవం)
16 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇనప రాంబాబు విజయం
17వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గుండుగొర్ల కృష్ణకుమారి విజయం
18వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పొందూరి అరుణ విజయం.
19వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మాలాది శిరీష విజయం
20 వ వార్డు సిపిఎం అభ్యర్థి గుది మల్లయ్య విజయం.
21 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కోటమర్తి సునీత విజయం.
22వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి సోము వెంకటరెడ్డి విజయం
23వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పోక బర్తని అనిత విజయం
24వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బానోత్ భాస్కర్ విజయం
25వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కడవ నవీన్ కుమార్ విజయం.
26వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బానోతు దివ్య విజయం
27వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి భూక్య పూలచంద్ విజయం
28వ వార్డు సిపిఐ దండి రంగారావు విజయం,
29 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి వెంపటి ఉమ వి జయం,
30వ వార్డు సిపిఐ అభ్యర్థి దండు శ్రీజ విజయం
31వ వార్డు సిపిఎం అభ్యర్థి ఊరిడి హైమవతి విజయం.
32 వ వార్డు సిపిఐ అభ్యర్థి మామిళ్ళ శ్రీనాథరెడ్డి విజయం సాధించారు.

# వైరా కాంగ్రెస్లో "కట్టప్పలు"

## 8 వార్డుల్లో పొడుచుకున్న వెన్నుపోట్లు
## అయినా 3 వార్డుల్లో గెలిచిన కాంగ్రెస్
## మరో 5 వార్డుల్లో కాంగ్రెస్ పరాజయం

ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో కట్టప్పలు తెరమీదకు వచ్చారు. మున్సిపాలిటీలోని 8 వార్డుల్లో మూడు కాంగ్రెస్ వర్గాలు వెన్నుపోటుకు కత్తులు దూసుకున్నాయి. అయితే 3 వార్డుల్లోని కాంగ్రెస్ అభ్యర్థులు ఈ వెన్నుపోట్ల కత్తుల గాయాల నుంచి సురక్షితంగా బయటపడ్డారు. మరో 5 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు వెన్నుపోటు రాజకీయాలకు బలయ్యారు. వైరా మున్సిపాలిటీలోని 6, 7, 8, 9, 10, 11, 12, 15 వార్డుల్లో వెన్నుపోటు రాజకీయం జరిగిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. 6వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కాపా చంద్రకళ, 7వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పణితి సైదులు, 8 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా నాగేశ్వరరావు, 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కట్ల సంతోష్, 10వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బొడ్డు త్రివేణి, 11 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కొల్లి రమేష్, 12 వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థిని మిట్టపల్లి కృష్ణవేణి, 15వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి రాంపూడి రాజ్యలక్ష్మి పై వెన్నుపోట్లు రాజకీయాలు జరిగాయని ప్రచారం జరుగుతోంది . అయితే వెన్నుపోట్ల రాజకీయాల నుంచి 6, 7, 9 వార్డుల కాంగ్రెస్ అభ్యర్థుల సురక్షితంగా మంచి మెజార్టీతో బయటపడ్డారు. 8, 10, 11, 12, 15 వార్డులోని కాంగ్రెస్ అభ్యర్థులు కట్టప్పల వల్ల ఓటమిని చవిచూశారు. 6,8, 9,10,11,15 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించేందుకు ఓ బలమైన వర్గం ప్రయత్నించిందని ప్రచారం జరుగుతోంది . అయితే వారి ప్రయత్నాలు 8,10, 11, 15 వార్డుల్లో సఫలీకృతమయ్యాయి. 6,9 వార్డుల్లో వారి ప్రయత్నాలు విఫలమయ్యాయి. 9వ వార్డులో బలమైన వర్గం చేసిన వ్యతిరేకతకు ప్రతిగా 12వ వార్డులో మరో బలమైన వర్గం వెన్నుపోటు పొడిచిందని ప్రచారం జరుగుతుంది. 7వ వార్డులోని కాంగ్రెస్ అభ్యర్థి పై అక్కడ టికెట్ ఆశించి భంగపడిన అధికార పార్టీ కి చెందిన మంత్రి వర్గం వారు వెన్నుపోటు పొడిచేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. కాంగ్రెస్ వెన్నుపోటు రాజకీయాలు వైరాలో సంచలనంగా మారాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానం చైర్మన్ విషయంలో స్పష్టమైన నిర్ణయం తీసుకుంటుందా, లేదా ఇలాంటి వెన్నుపోట్ల వ్యవహారంతో ఇరుకున పడుతుందా తెలియాలంటే వేచి చూడాల్సిందే.

# కాంగ్రెస్ నేత సైదాబాబు కు పరామర్శ వెల్లువ



ఖమ్మం, నేటి శుభోదయ ::: అనారోగ్యంతో బాధపడుతున్న వి. వెంకటాయపాలెం సొసైటీ మాజీ చైర్మన్ రావూరి సైదుబాబు( 15 వడివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ భర్త) ను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పరామర్శించారు. శుక్రవారం ఖమ్మం లోని నివాసానికి వెళ్లిన మేయర్ పునుకొల్లు నీరజ సైదుబాబు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మేయర్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వారితో ఉప మేయర్ ఫాతిమా జోహార, తదితరులు ఉన్నారు.

# 14వ వార్డు ప్రజల విజయమిది

## కౌన్సిలర్ గుంటుకు లక్ష్మి శ్రీనివాస్



గజ్వేల్, 13 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో విజయం సాధించిన గుంటుకు లక్ష్మి శ్రీనివాస్ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆశీస్సులతో, వార్డు ప్రజల అండదండలతో ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ గెలుపును 14వ వార్డు ప్రజలకే అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. తనపై నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని ఎప్పటికప్పుడు గుర్తించి, పరిష్కరించే దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో రాత్రింబవళ్లు కష్టపడి తన గెలుపు కోసం సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మరియు శ్రేయోభిలాషులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# అమ్మ ఆశయం నెరవేరుస్తా

## చైర్మన్ అభ్యర్థి గడ్డం అనన్య



నేటి శుభోదయ వికారాబాద్ 13 ఫిబ్రవరి: 17వ వార్డు చైర్మన్ అభ్యర్థి గడ్డం అనన్య గణ విజయం సాధించడం పట్ల వార్డు ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది. తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన ప్రతి ఓటరికి ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం తనది మాత్రమే కాదని, వార్డు ప్రజలందరి ఆశీస్సులు, నమ్మకం, కష్టపడిన ప్రతి కార్యకర్త శ్రమ ఫలితమని పేర్కొన్నారు. తన మొదటి ప్రాధాన్యం 17వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమేనని స్పష్టం చేశారు. పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, వీధి దీపాలు, కాలువల నిర్మాణం వంటి ప్రాథమిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని, త్వరితగతిన పరిష్కరించేందుకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తన తండ్రి గడ్డం ప్రసాద్ కుమార్ మార్గదర్శకత్వం, అలాగే తన తల్లి స్వర్గీయ శైలజమ్మ ఆశీస్సులే తనకు బలమని భావోద్వేగంగా చెప్పారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే దిశగా పనిచేస్తానని వెల్లడించారు. అలాగే మొత్తం వికారాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ను మోడల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో సమిష్టిగా కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సహకారం, కార్యకర్తల అంకితభావం ఉంటే వికారాబాద్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం సాధ్యమని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

# మొక్కల సంరక్షణ మన బాధ్యత : హమాలీ కార్మికులు



**గజ్వేల్ నియోజకవర్గం 13 జనవరి 2026 నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా :** గజ్వేల్ మండలం అక్కారం గ్రామం గ్రామ పెద్దమనిషి బుడుగె కనకయ్య ఆదేశానుసారం శివకేశ గోదాంలో పనిచేసే హమ్మలి కార్మికులు గోదాం వద్దగల మామిడి చెట్లక నీరు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, పర్యావరణ మార్పుల నేపథ్యంలో ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ప్రతి మనిషి ఒక మొక్కను నాటాలని, నాటిన మొక్కను మహా వృక్షంగా మార్చేది మనం పోసే నీరు మాత్రమేనని తెలిపారు. మనిషికి ఆహారం ఎంత ముఖ్యమో, మొక్కల ఎదుగుదలకి నీరు అంతే ముఖ్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎండాకాలంలో ఎండల తీవ్రతకు మనుషులకు, మూగజీవాలకు, మొక్కలు కూడా నీరు చాలా అవసరమని, చెట్లు గాలి నాణ్యతను మెరుగుపరుస్తాయని, వర్షపు నీటి సంరక్షణకు తోడ్పడతాయని కాబట్టి మన ఇంటి ఆవరణలో మొక్కను నాటి, వాటికి నీరు పోసి పర్యావరణాన్ని కాపాడుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదగారి చంద్రం, కుమ్మరి యాదగిరి, స్వామి, అశోక్, రాయవరం బిక్షపతి, బుడిగె కనకయ్య, అక్కారం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు




గజ్వేల్, 13 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. మొత్తం 20 వార్డులకు గాను బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని తన పట్టును నిరూపించుకుంది.పార్టీల వారీగా గెలుచుకున్న స్థానాలు: బీఆర్ఎస్: 11 వార్డులు, కాంగ్రెస్ : 07 వార్డులు, బీజేపీ : 01 వార్డు, స్వతంత్రులు : 01 వార్డు.

1. కప్పు మమత పోచయ్య, బీఆర్ఎస్
2. గోలి మమత సంతోష్, బీఆర్ఎస్
3. కాముని మురళి, బీఆర్ఎస్
4. రొట్టెల శ్రీనివాస్, బీజేపీ
5. మన్నే రూప వెంకటేష్, బీఆర్ఎస్,
6. బొగ్గుల స్వప్న సురేష్, బీఆర్ఎస్
7. మన్నే విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్
8. ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్
10. కోట బాబు రాజు, బీఆర్ఎస్
11. కొలిచేలిమేల భవానీ, బీఆర్ఎస్
12. నరసింహా రెడ్డి, కాంగ్రెస్
13. మర్కంటి భాగ్యలక్ష్మి, బీఆర్ఎస్
14. గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్, కాంగ్రెస్
15. నక్క సంతోషి రాములు, కాంగ్రెస్
16. నాయిని సత్యలక్ష్మి, కాంగ్రెస్
17. కళ్యాణ్ కర్ పద్మా భాయి నర్సింగ రావు, బీఆర్ఎస్
18. మామిడి శ్రీదర్, బీఆర్ఎస్
19. గంగిశెట్టి చందన, బీఆర్ఎస్
20. అత్తెల్లి శ్రీనివాస్, స్వతంత్ర.

# కొత్తగూడెం మేయర్ పోస్టు

## సీపీఐకి బీఆర్ఎస్ ఓపెన్ ఆఫర్

## సీపీఐకి ఓపెన్ ఆఫర్



హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఈ సందర్భంగా సీపీఐకి కేటీఆర్ అన్ కండిషనల్?గా ఓఫెన్ ఆఫర్ ప్రకటించారు. కొత్తగూడెం కార్పొరేషన్?లో హంగ్ పరిస్థితి ఏర్పడటంతో ఇక్కడ మేయర్ సీటు కోసం సీపీఐకి మద్దతు ఇచ్చేందుకు సిద్ధమని చెప్పారు. సింగరేణి బొగ్గుకుంభకోణం మేము భయటపెట్టాక పెద్దపల్లి జిల్లా క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్?కు సీపీఐ బహిరంగంగా మద్దతు ఇచ్చిందని దాంతో కొత్తగూడెంలో సీపీఐకి మేము మద్దతు ఇచ్చేందుకు సిద్ధమేనన్నారు. ఈ విషయాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతో సైతం మాట్లాడానన్నారు. కాంగ్రెస్, బీజేపీని నిలువరించడం కోసం ఈ నిర్ణయాంతో ఉన్నామని కేటీఆర్ ప్రకటించారు.

### రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త సమీకరణం

కొత్తగూడెంలో 60 డివిజన్లకు గాను కాంగ్రెస్, సీపీఐకి చెరో 22 స్థానాలు ఉన్నాయి. మిగతా చోట్ల బీఆర్ఎస్ 8, బీజేపీ1, సీపీఎం 1, స్వతంత్రులు 6 చోట్ల గెలుపొందారు. ఇక్కడ కూనంనేని, ఎంపీ రఘురామిరెడ్డి ఇద్దరికీ చెరో ఎక్స్ అఫీషియోతో ఉపయోగించుకున్నా హంగ్ పరిస్థితే ఉంది. ఇప్పుడు బీఆర్ఎస్ ఆఫర్ తో సీపీఐ కోర్టులో బంతి ఉంది. అయితే ఇక్కడ బీఆర్ఎస్ ఆఫర్ ను సీపీఐ అంగీకరిస్తే తెలంగాణ రాజకీయాల్లో ఇదో సరికొత్త సమీకరణంగా మారుతుంది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నాటి నుంచి సీపీఐ కాంగ్రెస్ తో పొత్తు లేదా ఫ్రెండ్లీ పోటీలో కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు బీఆర్ఎస్ తో జత కడితే ఇది ఆసక్తికర పరిణామంగా మారనుంది.

# మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తా

## కౌన్సిలర్ కళ్యాణ్ కర్ పద్మభాయ్ నర్సింగరావు



గజ్వేల్, 13 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో 17వ వార్డు బి.ఆర్.ఎస్. కౌన్సిలర్ అభ్యర్థిగా ఘనవిజయం సాధించిన కౌన్సిలర్ కళ్యాణ్ కర్ పద్మాభాయ్ నర్సింగరావు ఓటర్లకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కళ్యాణ్ కర్ పద్మాభాయ్ నర్సింగరావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గెలిపించిన 17వ వార్డు ప్రజలందరికీ ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, ఈ విజయం తనది కాదు.. వార్డు ప్రజల విజయమని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తన సొంత సమస్యలుగా భావించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తన గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన బి.ఆర్.ఎస్. నాయకులకు, కార్యకర్తలకు, మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ ముఖ్యంగా 17వ వార్డు మహిళలకు, యువకులకు, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వార్డు అభివృద్ధిలో రాజీ పడకుండా పనిచేస్తానని, నీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని, అభివృద్ధి పథంలో 17వ వార్డును ఆదర్శంగా నిలుపుతానని స్పష్టం చేశారు.

# ఈ విజయం 4వ వార్డు ప్రజలకు అంకితం

## మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తా

## బిజెపి కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్



గజ్వేల్, 13 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో 4వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థిగా ఘనవిజయం సాధించిన రొట్టెల శ్రీనివాస్ ఓటర్లకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రొట్టెల శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గెలిపించిన 4వ వార్డు ప్రజలందరికీ ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, ఈ విజయం తనది కాదు. వార్డు ప్రజల విజయమని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తన సొంత సమస్యలుగా భావించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తన గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వార్డు అభివృద్ధిలో రాజీ పడకుండా పనిచేస్తానని, నీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని, అభివృద్ధి పథంలో 4వ వార్డును ఆదర్శంగా నిలుపుతానని ఆయన స్పష్టం చేశారు.

# మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తా

## ఆరవ వాడు కౌన్సిలర్ బొగ్గుల స్వప్న సురేష్



గజ్వేల్ నియోజకవర్గం 13 ఫిబ్రవరి 2026 : **(నేటి శుభోదయ):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో 6వ వార్డు బి.ఆర్.ఎస్. కౌన్సిలర్ అభ్యర్థిగా ఘనవిజయం సాధించిన కౌన్సిలర్ బొగ్గుల స్వప్న సురేష్ ఓటర్లకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బొగ్గుల స్వప్న సురేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గెలిపించిన 6వ వార్డు ప్రజలందరికీ ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, ఈ విజయం తనది కాదని, వార్డు ప్రజల విజయమని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తన సొంత సమస్యలుగా భావించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తన గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన బి.ఆర్.ఎస్. నాయకులకు, కార్యకర్తలకు, మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ ముఖ్యంగా 6వ వార్డు మహిళలకు, యువకులకు, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వార్డు అభివృద్ధిలో రాజీ పడకుండా పనిచేస్తానని, నీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని, అభివృద్ధి పథంలో 6వ వార్డును ఆదర్శంగా నిలుపుతానని స్పష్టం చేశారు.

# అరుదైన రికార్డ్ గాయని మాలతి వశం

## గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ లో ప్రవేశం
## 121 మంది గాయకులు
## 121 పాటలతో సంచలనం



ఖమ్మం, కల్చరల్, నేటి శుభోదయ ::: ఈ రోజుల్లో అవార్డులు చాలా సులభంగా పొందవచ్చు. కాసులు కురిపిస్తే మన ఇంటికే నడిచి వచ్చేవి కొన్నయితే అడ్డదారిలో లభించేవి మరికొన్ని.వాటికి విలువ,విశ్వసనీయత ఎంతమాత్రమూ లేవన్నది సత్యం.అవి కేవలం అలంకార ప్రాయాలే.అర్హతలు పరిశీలించి స్క్రూటినీ చేసిన పిమ్మట ప్రభుత్వం అధికారికంగా ఇచ్చే అవార్డులకు విలువ ప్జల్లో గౌరవం దక్కుతుంది.అయితే ఇవి సైతం ఇటీవలి పైరవీలు బారినపడి మసకబారుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. రికార్డులు సాధించడం అంత సులభం కాదు అంత ఆషామాషీ కాదు. కళారంగంలో రికార్డ్ కోసం ఏ ప్రక్రియ చేపట్టినా కళాకారులు,ప్రేక్షకులు,న్యాయ నిర్ణేతలు,లైవ్ టెలికాస్ట్ సాక్షిగా





జరుగుతుంది. అందరి సమక్షంలో రికార్డ్ సృష్టించినపుడు మాత్రమే దానికి విలువ జనామోదం లభిస్తుంది.ఖమ్మం గాన సంచలనం వంజా మాలతి నాయుడు గాన ప్రక్రియలో ఏ ప్రయోగం చేసినా సంచలన విజయం సాధిస్తోంది. ఖమ్మం నగర ప్రజల సాక్షిగా 2024 లో 32 గంటల నిర్విరామంగా 400 పాటలు పాడి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం పొంది అంతర్జాతీయ అవార్డుల గ్రహీత గా అందరిచేత గుర్తింపు పొందారు.తాజాగా గురువారం హైదరాబాద్ లో 121 మంది గాయకులతో 121 సినిమా పాటలు ఆలపించి గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ లో ప్రవేశం పొంది మరో ప్రపంచ రికార్డును నెలకొల్పి సంచలనం సృష్టించారు. అనితర సాధ్యమైన రికార్డులు కైవసం చేసుకోవడంలో,అసాధ్యమనుకున్నదాన్ని సుసాధ్యం చేయడంలో మాలతి సిద్ధహస్తురాలు.

### అవార్డుల గోపురం- రికార్డుల శిఖరం



గాయని మాలతి ఉభయ తెలుగు రాష్ట్రాలలో లెక్కకు మించి సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రధాన గాయనిగా పాల్గొని ఆయా సంస్థల అందించిన అవార్డుల బాపతు జ్ఞాపికలతో ఆమె ఇల్లు నిండిపోయిందంటే అతిశయోక్తికాదు.ఎన్డీసీయే జాతీయ అవార్డు, వంశీ గ్లోబల్ మ్యూజిక్ అవార్డు, గాత్రరత్న, గానరత్న వంటి అవార్డులను తన ప్రదర్శనల ద్వారా సంపాదించుకున్నారు. ఇక రికార్డులు అంత తేలికగా ఆమె వశం కాలేదు.కఠోర పరిశ్రమ,అకుంఠిత దీక్ష,పట్టుదల, అంకిత భావం తోడుగా చెమట చిందిస్తేనే ఆమె సొంతమయ్యాయి. ఇష్టమైన ప్రక్రియను కష్టపడి సాధన చేసి వేదికపై అలసటను సైతం లెక్కించక మొక్కవోని దీక్షతో అనితర సాధ్యమైన రికార్డులను సాధించగలిగారు.

### ప్రముఖుల సమక్షంలో గోల్డెన్ స్టార్ గా మాలతి

తెలంగాణ రాష్ట్ర తొలి అసెంబ్లీ స్పీకర్ మధుసూదనాచారి,మాజీ పార్లమెంట్ సభ్యులు సముద్రాల వేణుగోపాలాచారి,వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ జాతీయ సమన్వయకర్త బింగి నరేందర్ గౌడ్,ప్రముఖ గాయకుడు కొప్పోలు ప్రవీణ్ కుమార్,తెలంగాణ జానపద గాయకుడు బోలే,గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ జాతీయ సమన్వయకర్త పద్దు వెంకట్,దక్షిణ భారత సమన్వయకర్త సయ్యద్ బాజీ,న్యాయ నిర్ణేతల సమక్షంలో గోల్డెన్ స్టార్ ప్రపంచ రికార్డ్ ధృవీకరణ పత్రం మాలతి అందుకున్నారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా జిల్లేపల్లి రమేష్,కల్లూరు మౌనిక వ్యవహరించారు.

### అనూహ్య స్పందన

రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన గాయనీ గాయకులు గాయని మాలతి ఈవెంట్ కు భారీగా తరలి రావడం ఆశ్చర్యం కలిగించే మానదు. అనూహ్య స్పందన ఇది.ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి 40 మంది గాయనీ గాయకులు హాజరుకావడం విశేషం.హైదరాబాద్ సిటీ,వరంగల్,నల్గొండ లతో పాటు ఆంధ్రప్రదేశ్ నుంచి గాయనీగాయకులు రావడం గమనార్హం.116 మంది గాయకులని అనుకుంటే 121 మంది పాల్గొనడం జరిగింది. హాజరైన వారందరూ మాలతి మీద వున్న అభిమానం ఇంత దూరం రప్పించిందని,ఆమె మంచితనం,అరమరికలు లేని కలివిడితనం ఇంతమందిని సంపాదించుకోవడానికి దోహదపడ్డాయని అభిప్రాయపడ్డారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రులు పొంగులేటి, భట్టి మార్క్

## కడుపులో కత్తులు పెట్టుకొని తిరుగుతూ ఫలించిన మంత్రి పొంగులేటి వ్యూహాలు మున్సిపల్ ఎన్నికలతో కాంగ్రెస్ పార్టీ లో పెరిగిన జోష్

## మధిర, వైరా మున్సిపాలిటీ పై మూడు రంగుల జెండా



హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ హవా కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకున్న కాంగ్రెస్ పార్టీ రోజు రోజుకు ఆదరణ లభిస్తోంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన దూకుడు ప్రదర్శిస్తుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒకటి కార్పొరేషన్, 7 మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన హవాను చూపించింది. 118 వార్డుల్లో 84 స్థానాలు కైవసం చేసుకుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన మార్క్ ను చూపించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అసెంబ్లీ గేటు తాకనీయను అన్నట్టుగానే ఈ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఘోరంగా ఓడించారు. ఖమ్మం జిల్లాలోని వైరా, మధిర మున్సిపాలిటీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తన వ్యూహాలను రచించి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు పట్టు బిగించారు. దాంతో పాటు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన నియోజకవర్గంలో కొత్తగా ఏర్పాటైన ఏదులాపురం మున్సిపాలిటీలో తన సత్తాను మరోసారి చాటారు. కల్లూరు, సత్తుపల్లి, ఇల్లందు, అశ్వారావుపేట మున్సిపాలిటీ, కొత్తగూడెం కార్పొరేషన్ లలో విపక్షాలను టార్గెట్ చేసి ప్రసంగాలు రెట్టింపు ఉత్సాహాన్ని నింపింది. బీఆర్ఎస్, సీపీఎం పార్టీల అభ్యర్థులను కంటి మీద కునుకు లేకుండా వ్యూహాలు రచించారు.

### మధిర, వైరా మున్సిపాలిటీ పై మూడు రంగుల జెండా

పట్టు వదలని విక్రమార్కుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అని మరో మారు రుజువయ్యింది. మధిర మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందేనని పట్టుబట్టి ఓవైపు పార్టీ శ్రేణులను కదిలించారు, పోరాట స్ఫూర్తిని నింపారు. మరోవైపు రాబోయే 50 సంవత్సరాలకు సరిపడా మధిర అభివృద్ధికి చేస్తున్న కృషిని ఓటర్లకు తానే స్వయంగా వివరించి వారి మనసు గెలిచి ఘన విజయం సాధించారు. అన్ని తానై ముందుకు నడిచిన భట్టి విక్రమార్క తిరుగులేని ప్రజా నాయకుడని తాను ఓ క్యాడర్ లీడర్ అని మరోసారి నిరూపించుకున్నారు. భట్టి విక్రమార్క ఏ పని చేసిన పద్ధతి ప్రకారం చేస్తారు ఫలితం సాధిస్తారని మరోసారి స్పష్టమైంది. గత పది సంవత్సరాలు మన పార్టీ అధికారంలో లేదు, మున్సిపాలిటీ కూడా మన చేతిలో లేదు ఆ పార్టీ అభివృద్ధి నిధులు కూడా మంజూరు చేయలేదు ఈ సమయంలో మధిర ఎమ్మెల్యేగా మున్సిపాలిటీ బోర్డు పై ఒత్తిడి తెచ్చి పనులు చేయించడం సాధ్యం కానీ పని అని విజ్ఞుడైన, ప్రజాస్వామ్యవాది భట్టి విక్రమార్క మౌనంగా భరించారు. తిరిగి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది డిప్యూటీ సీఎం గా ఆర్థిక, విద్యుత్తు, ప్రణాళికా శాఖ మంత్రిగా కీలక బాధ్యతలు చేతికి వచ్చాయి.

### కడుపులో కత్తులు పెట్టుకొని తిరుగుతూ

ఇదే అదును తనను వరుసగా ఎమ్మెల్యేగా నాలుగు సార్లు గెలిపించిన మధిర ప్రజల రుణం తీర్చుకునే అవకాశం దక్కింది అని భావించిన డిప్యూటీ సీఎం తన ఏళ్ల నాటికలను సహకారం చేసుకునేందుకు వ్యూహాత్మకంగా పావులు కదిపారు. రాజకీయ పొత్తులు, కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు, ఎన్నికల ప్రచారం, అభివృద్ధి ఎత్తుగడ ప్రతి అంశంలో అనుకున్నట్టు ముందుకు వెళ్లి అద్భుత విజయాన్ని ప్రజానాయకుడు మన భట్టి విక్రమార్క అందిపుచ్చుకున్నారు. కడుపులో కత్తులు పెట్టుకొని తిరుగుతూ, నిత్యం విమర్శలతో విషం చిమ్మే విపక్షాలను పల్లెత్తు మాట అనకుండా, చిన్న అల్లరి లేకుండా అదరక, బెదరక తాను నమ్మిన పద్ధతుల్లో ముందుకెళ్లి భట్టి భేష్ అనిపించుకున్నారు. మధిర మున్సిపాలిటీలో ఏ పార్టీ బలం ఎంతో వాస్తవంగా వివరించి టిడిపి తో కూటమిగా బరిలో దిగారు. 22 వార్డుల్లో టిడిపి బలపరిచిన స్వతంత్ర అభ్యర్థులు మూడు వార్డుల్లో పోటీలో నిలవగా మిగిలిన 19 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీలో నిలబడ్డారు.

### ఫలించిన మంత్రి పొంగులేటి వ్యూహాలు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏదులాపురం, కల్లూరు, సత్తుపల్లి, అశ్వారావుపేట, ఇల్లందు మున్సిపాలిటీ, కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఎంపిక నుంచి ప్రచారం వరకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన మార్క్ ను చూపించారు. అయా మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో తన ప్రసంగాల్లో బీఆర్ఎస్ పార్టీ టార్గెట్ చేస్తూ ముందు సాగారు. ఎన్నికల చివరి రోజున కమ్యునిస్టు పార్టీలను, బీఆర్ఎస్ పార్టీని నాయకులకు అల్టిమేట్ వార్నింగ్ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే ఈ ఎన్నికల్లో కూడా తన మార్క్ ను చూపించారు. ఖమ్మం జిల్లాలో 118వార్డులో 84 స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. దాంతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు, అశ్వారావుపేట, కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకున్నారు. ఎదులాపురం, సత్తుపల్లి, కల్లూరు, అశ్వారావుపేట, ఇల్లందు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ హస్తగతం చేసుకుంది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ 21 స్థానాలకు సరిపెట్టుకుంది. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ మరింత జోష్ పెరిగే అవకాశం ఉందని రాజకీయ నాయకులు చెప్తున్నారు.

### మున్సిపల్ ఎన్నికలతో కాంగ్రెస్ పార్టీ పెరిగిన జోష్

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కు జోష్ పెరిగింది. ఏ ఎన్నికై న కాంగ్రెస్ పార్టీ దే హవా అనట్టు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోష్ పెరిగింది. గతంలో సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తన పట్టు కొనసాగించిన ఈ మున్సిపల్ ఎన్నికల్లో మాత్రం తన సత్తాను చాటి ప్రతిపక్షాలను మట్టుకరిపించింది.

# ప్రియాంక గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

## మున్సిపల్ ఎన్నికల్లో గెలుపుపై సీఎంకు ప్రియాంక అభినందనలు



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ఫలితాలపైన చర్చ జరిగింది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంపై ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని ఆమె ప్రత్యేక్యంగా అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నందున కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం కట్టబెట్టారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రియాంక గాంధీకి తెలియజేశారు.

# ఎనిమిదవ వార్డు ప్రజల విజయమిది




గజ్వేల్ నియోజకవర్గం13 ఫిబ్రవరి 2026 : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో విజయం సాధించిన గూగులోతు రమేష్ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆశీస్సులతో, వార్డు ప్రజల అండదండలతో ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ గెలుపును 8వ వార్డు ప్రజలకే అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. తనపై నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని ఎప్పటికప్పుడు గుర్తించి, పరిష్కరించే దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో రాత్రింబవళ్లు కష్టపడి తన గెలుపు కోసం సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మరియు శ్రేయోభిలాషులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎనిమిదో వార్డుకు ఇన్చార్జిగా వచ్చిన ప్రభాకర్ గుప్తకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## బిజెపి పార్టీకి విజయం చేకూర్చిన అభ్యర్థులకు శుభాకాంక్షలు

### పెద్దింటి నవీన్ కుమార్



నేటి శుభోదయ వికారాబాద్ 13 ఫిబ్రవరి : భారతీయ జనతా పార్టీ తరపున వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన గౌరవనీయులైన కౌన్సిలర్లందరికీ హృదయపూర్వక అభినందనలు. 5వ వార్డు నుండి విజయం సాధించిన శ్రీమతి స్రవంతి శ్యామ్ రెడ్డి, 24వ వార్డు నుండి గెలుపొందిన రుచిత సాయిచరణ్ రెడ్డి, 28వ వార్డు నుండి విజయం సాధించిన టి. లావణ్య సురేందర్ బాబు, 33వ వార్డు నుండి గెలిచిన అనిల్ యాదవ్ విజయాలు ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచాయి. ఈ విజయాలు కేవలం అభ్యర్థుల వ్యక్తిగత గెలుపు మాత్రమే కాకుండా, ప్రజలు అభివృద్ధి, పారదర్శకత మరియు ప్రజాసేవ పట్ల ఉంచిన నమ్మకానికి నిదర్శనం. బీజేపీ పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వం మరియు స్థానిక స్థాయిలో చేసిన కృషికి ప్రజలు ఇచ్చిన మద్దతే ఈ విజయాలకు మూలాధారం. ఈ సందర్భంలో బీజేపీ అభ్యర్థులను గెలిపించిన ప్రతి ఓటరుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. రాష్ట్ర మరియు జిల్లా స్థాయి నాయకులు అందించిన మార్గదర్శకత్వం, అహర్నిశలు శ్రమించిన పార్టీ కార్యకర్తల త్యాగం, అభిమానుల అంకితభావ ఈ విజయాన్ని సాధ్యంచేశాయి. మీ విశ్వాసం మా బలం, మీ మద్దతు మా ప్రేరణ. ప్రజల ఆశయాలను నెరవేర్చడం, వార్డుల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయడం, పారదర్శక పాలన అందించడం---ఇవే మా ప్రధాన లక్ష్యాలు. ప్రజాసేవే మా ధ్యేయంగా ముందుకు సాగుతామని హామీ ఇస్తున్నాముఅని పెద్దింటి నవీన్ కుమార్ తెలిపారు

## బద్నాం వ్యూహామే బెడిసి కొట్టింది

### ఏదులాపురం మున్సిపాలిటీ లో చెయ్యి ఎత్తి జై కొట్టిన ఉద్యోగులు

### గులాబీ పార్టీ కి సెల్ఫ్ గోల్ షాక్

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలంలోని నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ కి జరిగిన ఎన్నికలలో ప్రతిపక్ష కారు పార్టీ కి బిగ్ షాక్ తగిలింది. సిపియం మిత్రపక్షంగా పోటీ చేసిన వార్డు లలో కేవలం నాలుగు (రెండుం రెండు) స్థానాలలో మాత్రమే గెలుపు పరిమితమైంది. ఖమ్మం శివారు ప్రాంతమైన ఏదులాపురం మున్సిపాలిటీ లో 45వేల మంది ఓటర్లుండగా, అందులో సుమారు 8వేల ఓట్లు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల కుటుంబాల ఓట్లు ఉన్నాయి. ఓట్ల పండుగకు ఒకరోజు ముందు పాలేరు నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి పొంగులేటి ఆయా ఉద్యోగ సంఘాల నేతలతో కాన్ఫరెన్స్ ఫోన్ కాల్ మాట్లాడారని, ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా అధికార పార్టీ ఉద్యోగ సంఘాల నాయకులతో ఇలా చేయటమేమిటని మీడియా సమావేశం పెట్టి మరీ బిఆర్ ఎస్ నాయకులు ఒక ఆడియో ను రిలీజ్ చేయటం రాష్ట్రంలో కలకలం రేగింది. దీనికి మంత్రి పొంగులేటి కూడా గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. ఓటు హక్కు ఉన్న ఎవరినైనా నా పార్టీ కోసం ఓటు అభ్యర్థించ వచ్చని ధీటుగా సమాధానం చెప్పారు. అయితే ఈ రోజు వెల్లడించిన ఫలితాలను విశ్లేశిస్తే గులాభీ పార్టీ సెల్ఫ్ గోల్ చేసుకున్నట్లు స్పష్టమౌతుంది. సుమారు 20 వార్డులలో విస్తరించియున్న ఉద్యోగుల ఓట్లను ఒక్క మీడియా సమావేశం ద్వారా దూరం చేసుకున్నారనేది సారాశం. ఫోన్ కాల్ లో అమాత్యులు పొంగులేటి కి ఉద్యోగ సంఘాల నేతలు వివరించిన 20 వార్డులలో 15 వార్డులలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. తమను రాజకీయాలలోకి లాగి, తమపై అక్కసు వెళ్ళగక్కారనే కోపంతోనే ఆయా సంఘాల ఓటర్లు ఏకపక్ష ఓటింగ్ చేశారనే అభిప్రాయం రాజకీయ వర్గాలలో వ్యక్తమౌతోంది. ఓటింగ్ పూర్తైన తరువాత ఈ ఆడియో బయటపెడితే వారి ఓటమి కి అధికార దుర్వినియోగమనే ఓ కారణమన్నా దొరికేదని అంతర్గత చర్చ కొనసాగుతుంది.


## ప్రశాంతంగా పురపాలక ఎన్నికల కౌంటింగ్

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపల్ కౌంటింగ్ సెంటర్ లో కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలోని 5 మున్సిపాలిటీలకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపల్ కౌంటింగ్ సెంటర్ లో గురువారం కౌంటింగ్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ నుండి అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి 5 మునిసిపాలిటీల కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా, కల్లూరులో ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలో 2 రౌండ్ ల చొప్పున కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టి ఫలితాలు ప్రకటించామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

### ఘనంగా 2కె వాకథాన్ నిర్వహణ




ఖమ్మం, నేటి శుభోదయ ::: భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్ బి ఐ) మార్గదర్శకాల మేరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు - 2026 లో భాగంగా శుక్రవారం ఖమ్మం నగరంలో 2కె వాకథాన్‌ను విజయవంతంగా నిర్వహించారు. బ్యాంకింగ్ నిబంధనలు, ముఖ్యంగా (కెవైసి) అప్‌డేట్స్ , సైబర్ మోసాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులు పాల్గొన్నవారిలో ఈ వాకథాన్‌లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిఎం హనుమంత రెడ్డి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్.ఎమ్ రాజశేఖర్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆర్.ఎమ్ ప్రసన్న కుమార్, ఖమ్మం లీడ్ జిల్లా మేనేజర్ ఏ. రవి ప్రసాద్, డిపిఎం ఆంజనేయులు, వివిధ బ్యాంకుల ఏపీఎంలు, సిఎఫ్ఎల్, కౌన్సిలర్లు, ఇతర బ్యాంకు సిబ్బంది, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమ వివరాలను ప్రారంభించారు . ఈ వాకథాన్ స్థానిక ఎస్‌బిఐ జడ్పీ బ్రాంచ్ వద్ద ప్రారంభమైంది. ముగింపును నగరంలోని పటేల్ స్టేడియం వద్ద ముగిసింది. సుమారు 120 మంది బ్యాంక్ ఉద్యోగులు , ప్రజలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా బ్యాంకింగ్ అధికారులు మాట్లాడుతూ పెరుగుతున్న డిజిటల్ లావాదేవీల నేపథ్యంలో ప్రజలు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని, అనవసరమైన లింక్‌లను క్లిక్ చేయవద్దని మరియు తమ వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలను ఎవరికీ తెలపకూడదని సూచించారు.






# మన్యం లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు..

### ముఖ్యమంత్రి ఆదేశాలు బేఖాతరు..

- మారుమూల గ్రామాల్లో కూడా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులు..
- చింతూరు డివిజన్లో నాలుగు మండలాల్లో సుమారు 2000 పైగా బెల్ట్ షాపులు..
- ఏంఆర్పి ధర కంటే అధిక ధరకు మద్యం అమ్మకాలు..
- గిరిజనుల జీవితాలను నాశనం చేస్తున్న మద్యం సిండికేట్..
- లైసెన్స్ షాప్ లో కనపడని మద్యం బ్రాండ్లు..
- నిద్రవస్థలో ఆబ్కారీ శాఖ అధికారులు..

### మాఫియా గా ఏర్పడి లక్షలు దండుకుంటున్న మద్యం వ్యాపారులు..

(నేటి శుభోదయ) పోలవరం జిల్లా ప్రతినిధి : పోలవరం జిల్లా చింతూరు డివిజన్ లోని మద్యం మాఫియా కు అడ్డుకట్ట లేకుండా పోయింది.. డివిజన్ లోని నాలుగు మండలాల్లో ప్రభుత్వం అనుమతి పొందిన మద్యం దుకాణాలు 9 ఉండగా .. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులు మాత్రం 2వేలకు పైమాటే ప్రతి చిన్న కు గ్రామంలో కూడా మంచినీళ్ళు దొరక్క పోయిన మందు మాత్రం పుష్కలం గా దొరుకుతుంది. మద్యం వ్యాపారులు అందరూ కలిసి ఒక సిండికేట్ గా ఏర్పడి లైసెన్స్ షాప్ లో అన్ని బ్రాండ్ల మద్యం లేకుండా నిత్యం ప్రజలు తాగే బ్రాండ్లు అన్ని బెల్ట్ షాపులు కు సరఫరా



చేస్తున్నారు.. చింతూరు డివిజన్ కేంద్రం లో ఒక అడ్డా ఏర్పాటు చేసుకొని బెల్ట్ షాపులు వ్యాపారస్తులకు అక్కడినుండి సరఫరా చేస్తున్నారు.. ఈ మాఫియా అంత కలిసి మన్యం లోని గిరిజనుల




జీవితాలను నాశనం చేస్తు వారి జేబులకు చిల్లులు చేస్తున్నారు.. మద్యం అమ్మకాలు నిత్యం ఇదే విధంగా జరుగుతున్నాయి.. ఒక సంవతం నాలుగు నెలల పాటు ఈ తంతు ఇదే విధంగా జరుగుతున్నాయి. నిత్యం వినియోగదారులు ఎన్ని గొడవలు చేసిన మద్యం వ్యాపారులు మాత్రం వారికి నచ్చిన రీతిలోనే వ్యాపారం సాగిస్తున్నారు.. అదే కాకుండా మద్యం బాటిళ్లను ఏం ఆర్ పి ధరకు మాత్రమే విక్రయించాలి అయినను వారు ఒక్కో బాటిల్ కు సుమారు ఒక 50 రూపాయల అధికగా అమ్ముతున్నారు. స్వయాన ముఖ్యమంతి చేసిన ఆదేశాలను సైతం వారు పట్టించుకోకుండ్ ఇష్టానుసారం చేస్తున్నారని పలువులు ఆరోపిస్తున్నారు.. ఇది ఇలా ఉండగా ఈ వ్యవహారాన్ని అంత చింతూరు కి చెందిన ఒక మద్యం వ్యాపారి అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఇద్దరు వ్యాపారుల కనుసన్నల్లోనే ఈ అక్రమ దందా అంతా జరుగుతుండటం విశేషం.. అయినా కూడా సంబంధిత ఆబ్కారీ శాఖ వారు మాత్రం వారి ముడుపులు వారు తీసుకుంటూ అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు.. ఇకనైనా ఆబ్కారీ వారు వారి మొద్దు నిద్ర వదిలి స్పందించి ప్రభుత్వం అనుమతి ప్రకారం గానే మద్యం అమ్మకాలు జరగాలని అదే విధంగా చూడాలని పలువురు రాజకీయ నాయకులు, ప్రజలు కోరుతున్నారు..




# కౌన్సిలర్లుగా దంపతులు

### చైర్మన్, వైస్ చైర్మన్ కూడా వీరే..?

### కౌన్సిలర్ లుగా గెలుపొందిన దంపతులు

### మీడియా ఫ్యామిలీ నుంచి కౌన్సిలర్ లు

### అప్పటి మాజీలు ఇప్పుడు తాజా కౌన్సిలర్లు

ఖమ్మం, నేటి శుభోదయ ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావు మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు వెల్లడి అయ్యాయి. మున్సిపాలిటీ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మొత్తం 22 వార్డులలో 17 మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. బిఆర్ఎస్ పార్టీ నుండి ఇద్దరు అభ్యర్థులు గెలుపొందారు. బిజెపి పార్టీ నుండి ఒక అభ్యర్థి గెలుపొందారు. ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు. మొత్తం మీద నూతనంగా ఏర్పడిన అశ్వారావుపేట మున్సిపాలిటీలో తొలిసారి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరింది.

#### కౌన్సిలర్ లుగా గెలుపొందిన దంపతులు

అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల్లో ప్రముఖ కాంగ్రెస్ నేత జూపల్లి రమేష్ బాబు జూపల్లి శశికళ దంపతులు కాంగ్రెస్ పార్టీ నుండి వార్డు కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేశారు. 6వ వార్డు నుంచి జూపల్లి శశికళ, 13వ వార్డు నుంచి జూపల్లి రమేష్ బాబు లు పోటీచేసి గెలుపొందారు. జూపల్లి శశికళ మున్సిపల్ చైర్మన్, జూపల్లి రమేష్ బాబు వైస్ చైర్మన్ రేసులో ఉన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికలో అధికారంగా ప్రకటించనున్నారని తెలుస్తుంది. ఒకే ఇంటి నుండి కౌన్సిలర్లు గా గెలుపొందడమే కాకుండా చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు కూడా దక్కనున్నాయని ప్రచారంతో వీరి ఎన్నిక ప్రత్యేకతను సంతరించుకుంది.



#### మీడియా ఫ్యామిలీ నుంచి కౌన్సిలర్ లు

కౌన్సిలర్ గా గెలుపొందిన వారిలో విలేకరులు వారి భార్యలు ఉన్నారు. సీనియర్ విలేకరి కొల్లి రవికిరణ్ బీఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి 7వ వార్డ్ కౌన్సిలర్ గా గెలుపొందారు. పాత్రికేయ, రాజకీయ రంగాల్లో అనుభవజ్ఞుడైన కొల్లి రవికిరణ్ స్థానికంగా ప్రజాధరణ కలిగి ఉన్నారు. విలేకరి కట్టా శ్రీనివాసరావు సతీమణి కట్టా సింధుజా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి 4వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందారు. ఈమె తండ్రి చిరంజీవి నాయుడు సిపిఐ(ఎం) పార్టీ జిల్లా స్థాయి నాయకుడుగా రాజకీయాల్లో ఉన్నారు. మరో విలేకరి నక్కా సత్యనారాయణ సతీమణి కారం కనకదుర్గ కాంగ్రెస్ పార్టీ నుండి 9వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందారు. ఈమె అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల్లో 373 ఓట్ల అత్యధిక మెజారిటీతో గెలుపొందడం విశేషం. కారం కనకదుర్గ పై పోటీ చేసి ఓటమిపాలైన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఊకే సుమలత కూడా విలేకరి తాళం ధర్మ సతీమణి కావడం మరో విశేషం. ఇంకో విలేఖరి షేక్ వలీపాషా సతీమణి షేక్ రెహనా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేసి 8వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందారు.

#### అప్పటి మాజీలు ఇప్పుడు తాజా కౌన్సిలర్లు

7వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన కొల్లి రవికిరణ్ 2014లో అశ్వారావుపేట గ్రామపంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో గెలుపుకు దూరమయ్యారు. ఆ తర్వాత 2015లో పేరాయిగూడెం ఎంపీటీసీ గా గెలుపొందారు. మళ్లీ ఇప్పుడు మున్సిపల్ వార్డు కౌన్సిలర్ గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ నుండి 10వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన మిండా హరిబాబు 2014 గ్రామపంచాయతీ ఎన్నికల్లో పేరాయిగూడెం వార్డు మెంబర్ గా గెలుపొంది ఉప సర్పంచ్ గా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 2019 మండల పరిషత్ ఎన్నికల్లో పేరాయిగూడెం ఎంపీటీసీగా గెలుపొందారు. ఇప్పుడు మళ్లీ మళ్ళీ మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్ గా గెలుపొందడంతో హ్యాట్రిక్ సాధించినట్లు అయ్యింది. కాంగ్రెస్ పార్టీ నుండి పోటీచేసి 12వ వార్డ్ కౌన్సిలర్ గా గెలుపొందిన అట్టం రమ్య 2019 గ్రామపంచాయతీ ఎన్నికల్లో అశ్వారావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచిగా గెలుపొందారు. ఇప్పుడు మళ్లీ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందారు. ఇలా మాజీలు తాజాగా గెలవడం విశేషంగా మారింది.

## మున్సిపాలిటీల్లోనూ కాంగ్రెస్ జోరు

### డీసీసీ కార్యాలయంలో సంబరాలు

### ముఖ్య అతిథులుగా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీ ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్ కే పట్టం కట్టారని అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నూతి సత్యనారాయణ గౌడ్ నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు,పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అద్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్క శేఖర్ గౌడ్,కార్పొరేటర్లు రాపర్తి శరత్,మిక్కిలినేని మంజుల నరేంద్ర, జిల్లా కాంగ్రెస్ నాయకులు కిలారి అనిల్ కుమార్,కిలారి వెంకటరమణ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెగ్రిపోతుల అంజనీ కుమార్ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజాపాలన గావిస్తూ అమలు చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి బలంగా నాటకపోయాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పని అయిపోయిందని కారు కూతలు కూస్తున్న ప్రతిపక్ష నేతలకు నాయకులకు ఈ ఎన్నిక ఒక చెంపపెట్టువంటిదని అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రుల పర్యవేక్షణలో ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయి వరకు తీసుకెళ్లగలిగామని అన్నారు. గ్రామాలే కాకుండా పట్టణాల్లోనూ కాంగ్రెస్ ఆదిపత్యమే నడుస్తుందని ప్రతిపక్ష పార్టీలు ఇది గమనించి అభివృద్ధికి సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, నగర ఓ బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్,విప్లవ కుమార్, ముక్రం,వాసిం, ఫరీద్ ఖాద్రి, బచ్చలకూరి నాగరాజు, వీరయ్య గౌడ్, బొమ్మ ఉదయ్, కిరణ్, బెజ్జం గంగాధర్,ప్రతిభారెడ్డి,చంద్రిక, లక్ష్మీ, మంగ, సుగుణ భవాని,నీలవేణి తదితర నాయకులు పాల్గొన్నారు.



## తోక పట్టుకున్న కేటీఆర్

### ఓడ మీదున్నప్పుడు ఓడ మల్లన్న

### ఓడ దాటాక బోడి మల్లన్న సామెత




హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఒకప్పుడు కమ్యూనిస్టులను "తోక పార్టీలుగా" అన్న గులాబీ నాయకత్వం అభివర్ణించారు. ఇప్పుడు అదే కమ్యూనిస్టుల మద్దతు కోసం ముందడుగు? వేస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వయంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంభశివరావుకు ఫోన్ చేసి కొత్తగూడెం మేయర్ ఎన్నికకు బేషరతుగా మద్దతు ఇస్తామని హామీ ఇచ్చినట్టు సమాచారం. అదే కమ్యూనిస్టుల అండతో 2022 లో మునుగోడు ఉప ఎన్నికల్లో 2022 లో గెలుపు సాధించిన బీఆర్ఎస్ మునుగోడు గెలుపు తర్వాత విమర్శలు చేసింది. ఇప్పుడు మళ్లీ జట్టు కట్టే ప్రయత్నం చేస్తోంది. ఇదేనా గులాబీ రాజకీయాల కొత్త వ్యూహం? అని చెప్పక తప్పదు. ప్రజలు అంత గమనిస్తున్నారు.

## ప్రమాదవశాత్తు మరణించిన

### తుమ్మల నరసింహారెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన -తోట రామారావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: 48వ డివిజన్ స్థానిక వెంకటేశ్వర నగర్ ప్రాంత నివాసితుడు తుమ్మల నరసింహారెడ్డి రానున్న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తమ ఇంటి బిల్డింగును శుభ్రపరుస్తూ అకస్మాత్తుగా క్రిందకు జారిపడి మృతి చెందారు. వారి మృతి సమాచారం తెలిసిన వెంటనే జిల్లా బిఆర్ ఎస్ నాయకులు తోట రామారావు వెనువెంటనే వారి ఇంటికి వెళ్ళి కుటుంబ దిక్కును కోల్పోయి శోకసముద్రంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను ఓదారుస్తూ వారికి మనోధైర్యాన్ని ఇచ్చి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పార్థివ దేహం పై పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తోట రమేష్,చిన్న మల్లేశం, బాలరాజు, కిరణ్ కుమార్, వీరందర్, రవీందర్, కునుపురి మహేష్, కునుపురి మధు, తదితరులు పాల్గొన్నారు.



# గోరీగ హరీష్ మెమోరియల్ 2026 క్రికెట్

## టోర్నమెంట్ ప్రారంభించిన -తోట రామారావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: సారథి నగర్ ప్రాంతంలోని బీరప్ప గుడి ప్రక్కన గోరిగా హరీష్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ 2026 బుధవారం ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా బిఆర్ ఎస్ నాయకులు తోట రామారావు పాల్గొని ఆటలో పాల్గొంటున్న వివిధ టీమ్లను పరిచయం చేసుకుని వారికి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేయడం జరిగింది. తదనంతరం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమంలో భాగంగా వివిధ టీమ్ల ప్రతినిధులు బౌలింగ్ చేయగా జిల్లా బిఆర్ ఎస్ నాయకులు తోట రామారావు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.

### కార్యక్రమాన్ని ఉద్దేశించి



తోట రామారావు మాట్లాడుతూ యువత అత్యంత ఉత్సాహంగా పాల్గొనే ఆట క్రికెట్ అని ఈ క్రికెట్ పోటీల్లో అనేకమంది దాతలు ముందుకొచ్చి ప్రోత్సహిస్తుంటారని. మన ప్రాంతంలో ప్రతి సంవత్సరం అనేక టీముల ఆధ్వర్యంలో మన సారథి నగర్ ప్రాంతంలో ఈ టోర్నమెంట్ క్రికెట్ నిర్వహించటం చాలా శుభ పరిణామం అని వారికి ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఈ కార్యక్రమంలో మా వంతు సహాయ సహకారాలు ఉంటాయని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వంగాల వెంకట్ , చేతి కృష్ణ, బాబా, కిషన్ నాయక్, మధు, మహేష్ రవీందర్, వీరేందర్ ఆకుల సత్యం, నిమ్మల నవీన్, షమ్మీ, బాజీ, తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ) ఫిబ్రవరి 13.: ధర్పల్లి మండలం దుబ్బాక గ్రామంలో శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మారెడ్డి నర్సరీని పరిశీలించారు. వర్షకాలంలో మొక్కలు నాటేందుకు 2600 మొక్కలను పెంచేందుకు విత్తనాలను ఆయన పరిశీలించారు. నాణ్యమైన విత్తనాలను నాటి వాటిని పరిరక్షించాలని ఆయన సూచించారు. వాటికి నీరు తదితర సదుపాయాలను కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు.

# జీవితాంతం రుణపడి ఉంటా

## చిగుళ్లపల్లి రమేష్




నేటి శుభోదయ వికారాబాద్ 13 ఫిబ్రవరి : 18వ వార్డు ప్రజల విశ్వాసంతో గెలుపొందిన కాంగ్రెస్ కౌన్సిలర్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ జీవితాంతం రుణపడి ఉంటానని భావోద్వేగంగా తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని, అభివృద్ధి కార్యక్రమాల్లో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. 18వ వార్డులో ఉన్న మౌలిక వసతుల సమస్యలను గుర్తించి, వాటిని దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. అలాగే గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో, మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య అధ్యక్షతన వికారాబాద్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. పట్టణాభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ప్రజల సమస్యలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతో 18వ వార్డును ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దడం తన లక్ష్యమని పేర్కొన్నారు.

# ఇది సమిష్టివిజయం -మల్లిఖార్జున గౌడ్



నేటి శుభోదయ వికారాబాద్ 13 ఫిబ్రవరి : వికారాబాద్ మున్సిపల్ 31వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మల్లికార్జున గౌడ్ తనపై విశ్వాసం ఉంచి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ మరొక్కసారి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో ఉదయం నుంచి రాత్రి వరకు శ్రమించి, గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను తనకు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. తన విజయం వ్యక్తిగత విజయమేమీ కాదని, ఇది 31వ వార్డు ప్రజల సమిష్టి విజయం అని పేర్కొన్నారు. ప్రచార సమయంలో ప్రజలు చెప్పిన తాగునీటి సమస్య, కాలువలు, రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకొని, వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల స్వయం సహాయక సంఘాలకు మరింత ప్రోత్సాహం, వృద్ధులకు సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై కూడా దృష్టి సారిస్తానని తెలిపారు. తనకు అండగా నిలిచిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరి సహకారంతో వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానని స్పష్టం చేశారు. రాజకీయ భేదాభిప్రాయాలు పక్కనపెట్టి, వార్డులోని ప్రతి కుటుంబాన్ని తన కుటుంబంగా భావించి సేవ చేస్తానని చెప్పారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం తన మొదటి బాధ్యతగా తీసుకొని, ఎప్పుడైనా అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మల్లికార్జున గౌడ్ తెలిపారు.

# దివ్యాంగ విద్యార్థులకు ఆర్ట్స్ అండ్ కల్చరల్ పోటీలు




అమలాపురం, ఫిబ్రవరి 13: దివ్యాంగ పిల్లలు ప్రత్యేక ప్రతిభ కలవారని జిల్లా కలెక్టర్ డా .ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. వారికి సరైన వేదిక, ప్రోత్సాహం, మార్గదర్శకత్వం అందిస్తే అద్భుతాలు సృష్టించ గలరన్నారు. దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేకంగా స్థానిక అంబేద్కర్ భవన్‌లో పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సహిత విద్యా విభాగం నిర్వహిస్తున్న జిల్లాస్థాయి ఆర్ట్స్ అండ్ కల్చరల్ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలు ఫిబ్రవరి 11,12 తేదీలలో నిర్వహించబడుతున్నాయి. పోటీలు దివ్యాంగ విద్యార్థుల సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, ప్రతిభను వెలికితీసే మంచి అవకాశమని పేర్కొన్నారు. ప్రతి బాలుడికి సమాన విద్యా అవకాశాలు కల్పించడం సమగ్ర శిక్ష లక్ష్యమని, సహిత విద్యా విభాగం చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉన్న రిజర్వేషన్ల ద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించే అవకాశాలు మెరుగుపడతాయన్నారు. పోటీల్లో పాల్గొనే ప్రతి విద్యార్థి విజేతేనని, గెలుపు, ఓటములు కేవలం ఫలితాలేనన్నారు. కళలు వ్యక్తిత్వ వికాసానికి గొప్ప సాధనమని, భావ వ్యక్తీకరణకు మార్గం చూపుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఇంటర్, టెన్త్ క్లాస్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి..!!

## జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా



కడప, ఫిబ్రవరి 13 : రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్, టెన్త్ క్లాస్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లను జిల్లాలో పటిష్టంగా చేపట్టాలని జేసీ డా. నిధి మీనా సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి ఇంటర్మీడియట్, టెన్త్ క్లాస్ పరీక్షల సన్నద్ధత, మహాశివరాత్రి ఉత్సవాలలో వసతులు, భద్రతా ఏర్పాట్లు, సానుకూల ప్రజా దృక్పథం, డాక్యుమెంట్ అప్ లోడ్, కోర్టు బిల్డింగుల కోసం స్థల సేకరణ, కొత్త జిల్లాల్లో నూతన కోర్టు భవనాల కోసం స్థల సమస్యలు తదితర అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జూమ్ ద్వారా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరవ్వగా.. స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా జేసీ డా. నిధి మీనా




హాజరయ్యారు. సిఎస్ వీసీ ముగిసిన అనంతరం సంబంధిత అధికారులతో జేసీ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సూచనల మేరకు జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, ప్రత్యేక అమలు కార్యక్రమాలతో పాటు.. ప్రధానంగా పారదర్శకంగా పిజిఆర్ఎస్ అమలు, సజావుగా గ్యాస్ సరఫరా, నాణ్యమైన విద్యుత్ సరఫరా, ప్రజా రవాణా వ్యవస్థలో ప్రయాణీకులకు సంతృప్తికరమైన సేవలు అందించడం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో అన్ని రంగాల్లో జరిగిన, జరుగుతున్న అభివృద్ధిపై ప్రతి వారం ప్రగతి నివేదికలను జిల్లా కలెక్టర్ కు అందజేయాలన్నారు. అలాగే.. ఇంటర్మీడియట్, టెన్త్ క్లాస్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లను పక్కాగా నిర్వహించాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను చేపట్టాలన్నారు. మహా శివరాత్రి ఉత్సవాల



సందర్భంగా జిల్లాలోని 16 ప్రధాన శైవ క్షేత్రాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, ఎలాంటి కొరత లేకుండా వసతులను సమకూర్చేలా రెవెన్యూ, పోలీసు, దేవాదాయ శాఖల అధికారులు, ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధులపై దృష్టి, మాధకద్రవ్యాల నిరోధం, గ్రామవార్డు సచివాలయాల్లో సేవల మెరుగు.. తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై క్రమం తప్పకుండా మీటింగ్స్ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముండ్లపాటి పిచ్చయ్యకు దళిత సేవా సంఘం నాయకులుఘనసన్మానం

బద్వేల్/కడప పిబ్రవరి 13: స్వాతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు పేరును నేషనల్ అవార్డు పొందిన దళిత నాయకులు ముండ్లపాటి పిచ్చయ్యకు శుక్రవారం నాడు దళిత సేవా సంఘం కార్యాలయంలో దళిత నాయకులు ఘనంగా సత్కరించారు, దళిత జాతిలో పుట్టిన దళిత నాయకుడు పిచ్చయ్య ను సన్మానించడం మన బాధ్యత అని, దళితుల సమస్యల పట్ల కథ కొద్ది శతాబ్దాలుగా పోరాటం చేస్తున్న ఈయనకు నేషనల్ స్థాయిలో అవార్డు రావడం గర్వించదగ్గ విషయమని అన్నారు, కడప జిల్లా దళిత వేదిక అధ్యక్షులు చిన్న ఓబిగాండ్ల ఓబయ్య మరియు దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర నాయకులు ఎన్ చిన్నయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది, ఈ సందర్భంగా దళిత వేదిక జిల్లా అధ్యక్షులు ఓబయ్య మాట్లాడుతూ దళితులకు అవార్డు రావడం అనేది గొప్ప విషయమని రాబోవు కాలంలో మరిన్ని అవార్డులు పొందాలని, దళితుల అభివృద్ధి పట్ల ఎంతో కృషి చేయాలని, ఎక్కడ ఏ సమస్య వచ్చినా అక్కడ పోరాటం చేసే పిచ్చయ్యను గౌరవించడం మన సంప్రదాయం అన్నారు, ఈ కార్యక్రమంలో బద్వేల్ డివిజన్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ సి నారాయణ, దళిత సీనియర్ నాయకులు బత్తలకూరి కేశవయ్య, ఓ ఎస్ వి ప్రసాద్ చిన్నయ్య ఓ రవి తదితరులు పాల్గొని ఘనంగా సత్కరించారు శుక్రవారం నాడు దళిత సేవా సంఘం కార్యాలయంలో దళిత నాయకులు ఘనంగా సత్కరించారు, దళిత జాతిలో పుట్టిన దళిత నాయకుడు పిచ్చయ్య ను సన్మానించడం మన బాధ్యత అని, దళితుల సమస్యల పట్ల కథ కొద్ది శతాబ్దాలుగా పోరాటం చేస్తున్న ఈయనకు నేషనల్ స్థాయిలో అవార్డు రావడం




గర్వించదగ్గ విషయమని అన్నారు, కడప జిల్లా దళిత వేదిక అధ్యక్షులు చిన్న ఓబిగాండ్ల ఓబయ్య మరియు దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర నాయకులు ఎన్ చిన్నయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది, ఈ సందర్భంగా దళిత వేదిక జిల్లా అధ్యక్షులు ఓబయ్య మాట్లాడుతూ దళితులకు అవార్డు రావడం అనేది గొప్ప విషయమని రాబోవు కాలంలో మరిన్ని అవార్డులు పొందాలని, దళితుల అభివృద్ధి పట్ల ఎంతో కృషి చేయాలని, ఎక్కడ ఏ సమస్య వచ్చినా అక్కడ పోరాటం చేసే పిచ్చయ్యను గౌరవించడం మన సంప్రదాయం అన్నారు, ఈ కార్యక్రమంలో బద్వేల్ డివిజన్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ సి నారాయణ, దళిత సీనియర్ నాయకులు బత్తలకూరి కేశవయ్య, ఓ ఎస్ వి ప్రసాద్ చిన్నయ్య ఓ రవి తదితరులు పాల్గొని ఘనంగా సత్కరించారు

# రైతులు పండించిన అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధరలు కల్పించి ఆ ధరలను చట్టబద్ధం చేయాలి

## అఖిలపక్ష రైతు సంఘాల డిమాండ్




కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 13: కర్నూల్ ఎస్టియు భవనందు ఫిబ్రవరి 7న జాతీయ కిసాన్ జాగృతి యాత్ర ప్రారంభమైంది. ఈ యాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు నిర్వహించబడుతుందన్నారు. ఈ యాత్ర 40 రోజులు కొనసాగుతుంది, ఈ యాత్రలో ఢిల్లీ హర్యానా మధ్యప్రదేశ్ ఉత్తర ప్రదేశ్ తమిళనాడు కేరళ కర్ణాటక రాష్ట్రాల నుండి అఖిలపక్ష జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగాఅఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో సదస్సు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం అధ్యక్షతన నిర్వహించడం జరిగినదన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా జాతీయ కిసాన్ జాగృతి యాత్ర లో పాల్గొన్న నాయకులు జల్దీర్ సింగ్ దలేవాల,పంజాబ్ రాష్ట్రం ఇంద్రజిత్ సింగ్ పొన్నెవాల రాజస్థాన్ రాష్ట్రము దేవరాజ్ కుమార్, కర్ణాటక రాష్ట్రం



అరుణ్ పటేల్, మధ్యప్రదేశ్ రాష్ట్రం అభిమన్యు కోహార్, హర్యానా రాష్ట్రం సోము అలక్, పంజాబ్ రాష్ట్రం వారలు మరియు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి రామచంద్రయ్య, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్రయ్య, పంపన గౌడ్ పంపన గౌడ్, స్వరాజ్య ఐక్యవేదిక పోతులూరి శేఖర్, రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకన్న, రైతు సంఘం సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి రాజా సాహెబ్, సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి సిపిఐ నగర సహాయ కార్యదర్శి చింతల మహేష్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దంబళం శ్రీనివాసరావు, కల్లూరు మండలం రైతు సంఘం కార్యదర్శి బి రాముడు, రైతు సంఘం నాయకులు కారన్న చదువుల కాశి గోపాల్ కృష్ణ రాజు, రైతు నాయకులు పుల్లన్న, దొడ్డి పాడు భాష తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ కిసాన్ జాగృతి నాయకులు జల్దీర్ సింగ్ దలేవాలా మరియు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం 2014లో ఎన్నికల ముందు రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పి అధికారం చేపట్టి పది సంవత్సరాలైనా రైతులను వ్యవసాయాన్ని గాలికి వదిలేసిందని వారు విమర్శించారు 2019లో భారత దేశంలోని వ్యవసాయాన్ని రైతులను ఆదుకోవాలని రైతులు పండించిన అన్ని రకాల పంటలకు మినిమం సపోర్ట్ ప్రైస్ అంటే కనీసం మద్దతు ధరలు కల్పించి ఆ ధరలకు చట్టబద్ధం చేయాలని డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని ఢిల్లీ సరిహద్దుల్లో 13 నెలలు రైతులు ఉద్యమం చేశారు ఆ ఉద్యమంలో పంజాబ్ హర్యానా మధ్యప్రదేశ్ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల రైతులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. మరియు 520 రైతు సంఘాలు ఏ ఐ ఐకె ఎస్ మహాసభ సంపూర్ణమద్దతుప్రకటించాయిఆఉద్యమంలో భాగస్వాములయ్యారు. ఆ ఉద్యమంలో నేను 132 రోజులు నిరవధిక నిరాహార దీక్ష చేపట్టిన సందర్భంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఒక కమిటీ వేసి ఆ కమిటీ కి లిఖితపూర్వకమైన హామీ ఇచ్చింది కానీ ఇంతవరకు ఆ హామీని అమలు చేయని కారణంగా కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ఈ యాత్ర కొనసాగించి మార్చి 19న ఢిల్లీ రామ్ లీలా మైదానంలో పెద్ద ఎత్తున బహిరంగ సభ ర్యాలీని చేపడతామని ఆ సభకు ఏపీ రాష్ట్ర నుంచి కూడా పెద్ద ఎత్తున రైతు నాయకులు రైతులు కదలి రావాలని పిలుపునిచ్చారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం గానీ రాష్ట్రాలలో అధికారం ఉన్న ప్రభుత్వాలు గాని రైతులను పట్టించుకోవడం లేదు రైతు సమస్యలను పట్టించుకోవడం లేదు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం వలన ప్రతిసంవత్సరం మూడు లక్షల కోట్లు నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రైతులు అప్పుల భారం పెరిగి ఎక్కువ శాతం ఆత్మహత్యలు చేసుకున్నారని ఆ దిశగా మన దేశంలో నాలుగు లక్షల పైబడి రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని వ్యవసాయం గిట్టుబాటు కాక వ్యవసాయం వదలి రైతులు వలస కూలీలుగా మారుతున్నారన్నారు. మరియు నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం అమెరికాతో చేసుకొన్న వాణిజ్య ఒప్పందాలు మన దేశ వ్యవసాయాన్ని రైతులను పూర్తిగా నాశనం చేస్తుందని మన రైతులకు ఉరితాడు వేసినట్లేనని తెలిపారు. కావున పార్టీలకు అతీతంగా రైతుల సమస్య అందరికి సమస్య అని భావించి రైతులు ఒక్కటై ఉద్యమించిన అవసరం ఎంతైనా ఉంది వారు తెలిపారు. 2023 విద్యుత్ సాధన చట్టాన్ని 2025 విద్యుత్ చట్టాన్ని రద్దుచేసి రైతులకు ఉచిత విద్యుత్ విధానాన్ని అమలు చేయాలని రైతులు తీసుకున్న పంట రుణాలు మాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇవి అమలు చేస్తే రైతులు వ్యవసాయం సంక్షేమం నుండి గట్టెకుతాయని వారు తెలిపారు. లేని పక్షంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

# జాతీయ కిసాన్ జాగృతి యాత్రకు కిసాన్ కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు




కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 13: జాతీయ కిసాన్ జాగృతి యాత్రకు కిసాన్ కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి తెలియజేశారు. కర్నూలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బి క్రాంతి నాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం ఎస్టియు భవన్ లో జరిగిన అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో జాతీయ కిసాన్ జాగృతి యాత్ర ఫిబ్రవరి 7న ప్రారంభమై కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు దేశ వ్యాప్తంగా 40 రోజులు చేపట్టి మార్చి 19న ఢిల్లీలో రామ్ లీలా మైదానంలో ముగింపు సభ ఉంటుందని ఈ యాత్రలో కేరళ, తమిళనాడు, కర్ణాటక ,ఢిల్లీ ,పంజాబ్, హర్యానా రాష్ట్రాల నుంచి జాతీయ రైతు సంఘం నాయకులు ఈ యాత్రలో రావడం జరుగుతుందన్నారు. ఢిల్లీలో రైతు సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ పెద్ద ఎత్తున సంయుక్త కిసాన్ మోర్చా 525 సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతు ఉద్యమం 13 నెలలు జరిగిందన్నారు. ఆ ఉద్యమంలో జాతీయ రైతు నాయకులు జల్దీర్ సింగ్ జలేవాల130 రోజులు నిరాహార దీక్ష చేపట్టిన సందర్భంగా బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం లిఖితపూర్వక హామీ ఇచ్చిందన్నారు. మరల బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టి 20 నెలలు గడచిన రైతు సమస్యలు అమలు చేయని కారణంగా అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో జాతీయ కిసాన్ జాగృతి యాత్ర చేపట్టవలసి వచ్చింది ప్రధాన డిమాండ్లు వ్యవసాయ రంగానికి డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని రైతుల పండించిన అన్ని రకాల పంటలకుజ2ం50 శాతం



గిట్టుబాటు ధరలు కల్పించి ఆ ధరలను చట్టబద్ధం చేయాలని 2023 విద్యుత్ సవరణ చట్టాలను రద్దుచేసి ఉచిత విద్యుత్ విధానాన్ని అమలు చేయాలని 2025 విత్తన చట్టాన్ని రద్దు చేయాలని విబి జీ రాంజీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని జాతీయ కిసాన్ జాగృతి యాత్ర చేపట్టడం జరుగుతుందని సూర్యప్రకాశ్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ జగ్జిత్ సింగ్ దళివాల,రాజస్థాన్ ఇందర్జిత్ ఫన్నీ వాళ, హర్యానా అభినయ కోహార్, మధ్యప్రదేశ్ అరుణ్ పటేల్, పంజాబ్ సోను అలోక్, కర్ణాటక నాగరాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక


# అనంతపురం జిల్లాలో ఎస్సీ/ఎస్టీలకు స్మశాన స్థలాల కేటాయింపుపై డిమాండ్



అనంతపురం ఫిబ్రవరి 13: అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఎస్సీ/ఎస్టీ వర్గాలకు చెందిన అనేక గ్రామాలలో స్మశానాల కోసం ప్రత్యేక స్థలాలు లేని సమస్య ఇప్పటికీ కొనసాగుతోంది. జిల్లాలో మొత్తం 563 గ్రామాలలో ఈ వర్గాలకు స్మశాన స్థలాల లేమి ఉన్న నేపథ్యంలో, ఈ సమస్యపై గతంలో వివిధ దశల్లో సంబంధిత అధికారులకు సమగ్ర వివరాలతో పలు వినతిపత్రాలు సమర్పించాము. ఉమ్మడి జిల్లాలో గ్రామ కమిటీల ఏర్పాట్ల సమయంలో 1075 గ్రామాలపై సమాచారం సేకరించి, స్మశాన స్థలాల అవసరంపై ప్రత్యేకంగా అర్జీలు అందజేశాము. ఇప్పటివరకు ఉమ్మడి జిల్లాలో 282 గ్రామాలకు స్మశాన స్థలాలు కేటాయించబడినప్పటికీ, అనంతపురం జిల్లాలో ఇంకా 408 గ్రామాలకు స్మశానాల కోసం భూములు కేటాయించాల్సిన అవసరం ఉంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రత్యేక వారోత్సవ కార్యక్రమంగా తీసుకుని సమీక్ష నిర్వహిస్తే, ఎస్సీ/ఎస్టీ స్మశానాల స్థలాల సమస్య త్వరితగతిన పరిష్కారం అవుతుందని అధికారుల దృష్టికి తీసుకువచ్చాము. ఈ సందర్భంగా బి.సి.ఆర్ దాస్, హరి గోపాల్, దబ్బల శ్రీరాములు, ఎన్.ఎన్. కుంట సూరి, సప్లయర్ శివ, జ్యోతి, జె.సి. శేఖర్, శ్రీకాంత్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత క్యూలైన్ ద్వారా శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివార్ల దర్శనం చేసిన జిల్లా కలెక్టర్

## సుమారు 20 నిమిషాల్లో మల్లన్న దర్శనం పూర్తి



శ్రీశైలం / నంద్యాల, ఫిబ్రవరి 13 :- ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీశైలం దేవస్థానంలో కొలువై ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివార్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఉచిత క్యూలైన్ ద్వారా సాధారణ భక్తులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్యూలైన్లలో భక్తులకు అందిస్తున్న సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు. ఉచిత దర్శన క్యూలైన్ల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, శానిటేషన్ సదుపాయాలు, వైద్య సేవలు తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్యూలైన్లలో తాగునీటి సదుపాయం నిరంతరంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, పారిశుద్ధ్య ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారికి కలుగుతున్న ఇబ్బందుల గురించి తెలుసుకొని, అవసరమైన తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ప్రత్యేక దర్శనాల కంటే సాధారణ భక్తులకు ప్రాధాన్యతనిస్తూ నిర్వహించిన సమర్థవంతమైన ఏర్పాట్ల ఫలితంగా సుమారు 20 నిమిషాల్లోనే శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివార్ల దర్శనం పూర్తి చేయగలిగామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉచిత క్యూలైన్ ద్వారా భక్తులకు తక్షణ దర్శనం కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామన్నారు. మహాశివరాత్రి వేళల్లో భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో, భక్తులు సంయమనం పాటిస్తూ, శివనామ స్మరణతో, దేవాలయ నియమ నిబంధనలు అనుసరిస్తూ దర్శనం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# శ్రీశైలంలో పాగాలంకరణ ఏర్పాట్లను పరిశీలించిన

## జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ



శ్రీశైలం / నంద్యాల జిల్లా, ఫిబ్రవరి 13:- మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో శివరాత్రి రోజు నిర్వహించబడనున్న పాగాలంకరణ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుక్రవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాన్ కూడా ఈ పరిశీలనలో పాల్గొన్నారు. పాగా అలంకరణ దర్శనం కోసం ఏర్పాటు చేసిన క్యూ లైన్లను, భక్తుల రాకపోకల మార్గాలను, భద్రతా చర్యలను కలెక్టర్ మరియు ఎస్పీ సమగ్రంగా తనిఖీ చేశారు. దర్శనార్థం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సక్రమమైన మార్గదర్శకాలు, తాగునీటి సౌకర్యం, వైద్య సహాయం వంటి మౌలిక సదుపాయాలను సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రత్యేకంగా పాగాలంకరణ సమయంలో భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లు, భద్రతా బందోబస్తు తదితర అంశాలపై పోలీసు శాఖతో సమన్వయం కొనసాగించాలని సూచించారు. భక్తుల ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకుని అదనపు సిబ్బందిని నియమించి, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ అవసరమైన సూచనలు ఇవ్వాలని పేర్కొన్నారు. భక్తులు సంయమనం పాటిస్తూ అధికారుల సూచనలు అనుసరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, రెవెన్యూ, పోలీసు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత క్యూలైన్ ద్వారా వచ్చే భక్తులకు సమగ్ర సదుపాయాలు

శ్రీశైలం / నంద్యాల, ఫిబ్రవరి 13 :- శ్రీశైలం క్షేత్రంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉచిత క్యూలైన్ ద్వారా వచ్చే భక్తులకు అన్ని విధాలా సమగ్ర సదుపాయాలు కల్పించినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. భక్తుల సౌకర్యం, భద్రత, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ఏర్పాట్లు పటిష్టంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం సాధారణ భక్తులతో కలిసి ఉచిత క్యూలైన్‌లో ప్రయాణించిన జిల్లా కలెక్టర్, శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో స్వామి, అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. క్యూలైన్‌లో భక్తులతో మమేకమై వారి అభిప్రాయాలు, సూచనలు స్వయంగా తెలుసుకున్నారు. దర్శన సమయం, క్యూలైన్ నిర్వహణ, తాగునీరు, వైద్య సదుపాయాలు, విశ్రాంతి ఏర్పాట్లపై భక్తులను అడిగి వివరాలు సేకరించారు. సర్శనానంతరం స్వామివారి ఉచిత లడ్డు ప్రసాదాన్ని భక్తులకు స్వయంగా పంపిణీ చేశారు. లడ్డు కౌంటర్ల వద్ద టోకెన్ విధానం, క్రమబద్ధమైన సరఫరా ప్రక్రియ, నిల్వలు, భక్తుల రద్దీ నియంత్రణ తదితర అంశాలను పరిశీలించారు. ప్రసాద పంపిణీ వేగవంతంగా, పారదర్శకంగా జరుగుతున్నదీ నిర్ధారించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అదనపు సిబ్బంది నియామకం, మార్గదర్శక బోర్డులు వంటి ఏర్పాట్లను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా, క్యూలైన్ ద్వారా భక్తులతో కలిసి దేవస్థానం నిర్వహిస్తున్న అన్నదాన సత్రానికి వెళ్లిన కలెక్టర్, సహపంక్తిగా కూర్చొని భోజనం చేశారు. భోజన నాణ్యత, వంటశాల పరిశుభ్రత, తాగునీటి సరఫరా, వడ్డింపు విధానం, కూర్చునే ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. భక్తులకు గౌరవప్రదంగా, వేగవంతంగా భోజనం అందేలా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల దృష్ట్యా రోజురోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా పరిశుభ్రత, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య సదుపాయాలు, తాగునీటి సరఫరా, భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భక్తుల సూచనలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన మార్పులు చేయాలని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర ప్రణాళికతో ఏర్పాట్లు చేపట్టామని, ప్రతి విభాగం నిరంతరం పర్యవేక్షణలో ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు.



# సేవ్ ఆర్డిటి ఎస్ఫ్ఆర్ఎ రెన్యువల్ కోసం కేంద్ర పార్లమెంటు స్థాయిలో ఉద్యమానికి సిద్ధం - బిఎస్పీ

అనంతపురం ఫిబ్రవరి 13: నేడు స్థానిక ఆర్డిటి ప్రధాన కార్యాలయంలో ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ అయిన మాంచో ఫెర్రర్ ని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు అయిన చిందనూరు నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి, రాయల సీమ జోన్ కో-ఇంచార్జి మరియొక రాష్ట్ర కార్యదర్శి గద్దల నాగభూషణం, బిఎస్పీ జిల్లా అధ్యక్షులు కాసాని నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అంకె కుళ్లాయప్ప, జిల్లా అడ్వైజరీ కమిటీ సభ్యులు హరిప్రసాద్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.... ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ అయిన మాంచో ఫెర్రర్ కి బుకే అందించి, శాలువతో సత్కరించి, గత కొన్ని నెలలుగా జరుగుతున్న సేవ్ ఆర్ డి టి ఎఫ్ సి ఆర్ ఐ రెన్యువల్ సమస్య పై ఆయనను విషయాలు అడిగి తెలుసుకున్నారు.... ఈ చర్చలో భాగంగా ప్రభుత్వం వారు ఎస్ఫ్ఆర్ఎ రెన్యువల్ చేస్తామనే హామీ ఇచ్చారు కానీ ఇప్పటి వరకు ఎటువంటి అనుమతులు అధికారికంగా అందలేదని ఇదే పరిస్థితి కొనసాగితే ఆర్డిటీ కి సంబంధించిన వైద్య సేవలు నిలిపివేయడంతో పాటు, ఆర్డిటి ఆసుపత్రి లు మూసివేయడం జరుగే పరిస్థితులు నెలకొన్నాయి, అని బహుజన సమాజ్ పార్టీ నాయకులకు మాంచో ఫెర్రర్ తెలపడం జరిగింది. కావున ప్రభుత్వ అనుమతుల కోసం వేచిసూసే పరిస్థితి తప్పా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో సంస్థ ఉంది అని, స్థానిక నిధుల ద్వారా అతి కష్టం మీద ప్రస్తుతం సేవలు కొనసాగుతున్నాయని, ఈ పరిస్థితుల్లో ఆర్డిటి ఎస్ఫ్ఆర్ఐ రెన్యువల్ జరగకపోతే మొత్తం సేవలు నిలిపివేయడంతో పాటు, ఆర్డిటి సంస్థ ను నడపలేమని మాంచో ఫెర్రర్ బిఎస్పీ నాయకులకు తెలపడం జరిగింది.... తరువాత బిఎస్పీ రాష్ట్ర నాయకులు అయిన చిందనూరు నాగరాజు రాష్ట్ర కార్యదర్శి మరియు రాయలసీమ జోనల్ కో-ఇన్చార్జి మరియు మరియొక రాష్ట్ర కార్యదర్శి గద్దల నాగభూషణం మాంచో ఫెర్రర్ తో మాట్లాడుతూ పేద, బడుగు, బలహీనవర్గాల కోసం ఆర్డిటి సంస్థ సేవలు, బహుజనుల కోసం ఆర్డిటి విద్య, వైద్యం అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందనీ, సంస్థ సేవలు నిలిపివేయడంతో ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ, బహుజనులకు తీవ్ర ప్రభావం వారిమీద పడుతుందని, వారి జీవితాలు ఆర్డిటి పై ఆధారపడి ఉన్నాయని, అంతేకాకుండా దాదాపు 3000 మంది ఆర్డిటి ఉద్యోగస్తులు రోడ్డున పడే పరిస్థితులు నెలకొన్నాయి అని, ఇందులో అన్ని సామాజిక వర్గాలకు చెందిన ఉద్యోగులు ఉన్నారని దాదాపు 99% శాతం స్థానికులు, భారతీయులేననీ, మరీ ముఖ్యంగా ఇందులో 47% మహిళా ఉద్యోగులే ఉన్నారు అని తెలిపారు. అంతేకాకుండా సంవత్సరానికి 8లక్షలకు పైగా వైద్య సేవలు పొందుతున్నారని, అనంతపురం జిల్లాలో 47% శాతం వైద్య సేవలు ఆర్డిటి ఆసుపత్రుల ద్వారా అందజేస్తున్నారని, కావున ఆర్డిటి ఎస్ఫ్ఆర్ఐ రెన్యువల్ జరగకపోతే లక్షల మంది పేద ప్రజలు నష్టపోయే అవకాశముంటుందని, ఇదే పరిస్థితితులు కొనసాగితే బిఎస్పీ జిల్లా కమిటీ ద్వారా ఈ సమస్యను బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మరియు రాష్ట్ర నాయకత్వంతో చర్చించి రాష్ట్ర నాయకత్వం ద్వారా బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహెన్ కుమారి మాయావతి దృష్టి కి కూడా తీసుకెళ్లి కేంద్ర స్థాయిలో ఢిల్లీలోని పార్లమెంట్ లో ఎంపీ లను కూడగట్టి, పార్లమెంట్ లో ఆర్డిటి ఎస్ఫ్ఆర్ఐ రెన్యువల్ సమస్య పై చర్చలు జరిగేలా, కేంద్ర ప్రభుత్వంలో చలనం వచ్చేలా ఆర్డటి ఎస్ఫ్ఆర్ఐ రెన్యువల్ జరిగేలా బిఎస్పీ ముందుండి కేంద్ర స్థాయిలో ఉద్యమాన్ని తీసుకెళ్లి కచ్చితంగా ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ,బడుగు, బలహీన వర్గాల ప్రజలందరికీ న్యాయం జరిగేలా తిరిగి సేవలు కొనసాగేలా కచ్చితంగా కృషి చేస్తామని, ఈ సందర్భంగా ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ కి మరియు మీడియా వారికి తెలియజేయడం జరుగుతున్నది....



# చేనేతలందరికీ ఉచిత విద్యుత్



అమరావతి, ఫిబ్రవరి 13 : ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి నేతన్నలకు ఉచిత విద్యుత్ అందజేయనున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. చేనేత వృత్తిలో కొనసాగే వారందరికీ ఈ పథకం వర్తింపజేయనున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా మూడో రోజు శుక్రవారం శాసనమండలిలో ప్రశ్నోత్తర సమయంలో వైసీపీ సభ్యులు మురుగుడు హనుమంతరావు అడిగిన ప్రశ్నకు రాష్ట్ర చేనేత, జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత పైవిధంగా సమాధానం చెప్పారు. పోగును వస్త్రంగా మార్చి మనుష్యుల ఆత్మగౌరవాన్ని కాపాడే మహనీయులు నేతన్నలని కొనియాడారు. చేనేతలకు అన్న ఎన్టీఆర్ తొలుత అండగా నిలుస్తే, 2014-19లో సీఎం చంద్రబాబునాయుడు పాలన నేతన్నలకు స్వర్ణయుగంలా గడిచిందని తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి నేతన్నలకు ఉచిత విద్యుత్ అందజేయబోతున్నామన్నారు. చేనేత వృత్తిలో ఉన్న వారందరూ ఉచిత విద్యుత్ కే అర్హులేనన్నారు. మగ్గం నేసే నేతన్నలకు 200 యూనిట్ల అందజేయబోతున్నామని, దీనివల్ల ఆయా నేతన్నల కుటుంబాలకు నెలకు రూ.720లు, ఏడాదికి రూ.8,640లు ఆదా కానుందన్నారు. మర మగ్గం నేసే నేతన్నలకు 500 యూనిట్లు ఉచితంగా సరఫరా చేయనున్నామని, దీనివల్ల ఆయా కుటుంబాలకు రూ.1,800లు, ఏడాదికి రూ.21,600 ఆర్థికంగా మేలు చేకూరనుందన్నారు. 2014-19 మాదిరిగా కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత కూడా థ్రిఫ్ట్ ఫండ్ నిధులు అందజేస్తున్నామన్నారు. అవసరమైన మేరకు చేనేత సహకార సంఘాల నుంచి చేనేత వస్త్రాలు కొనుగోలు చేస్తున్నామని, గతంలో చేనేత సహకార సంఘాలకు పెట్టిన బకాయిలు కూడా చెల్లిస్తున్నామని వెల్లడించారు. 50 ఏళ్ల నిండిన నేతన్నలకు పెన్షన్లు ఇచ్చిన ఘనత సీఎం చంద్రబాబుదేనని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత నేతన్నలకు ఇచ్చే పెన్షన్ల మొత్తాన్ని రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచామని, నేటి వరకూ రూ.495 కోట్లు పెన్షన్ల రూపంలో అందజేశామని వెల్లడించారు.

### దారి మళ్లిన రూ.120 కోట్లు రాబడతాం...

నేతన్నల కష్టాలకు గత ప్రభుత్వమే కారణమని మంత్రి సవిత స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఆప్కోను నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. ఆప్కో పేరుతో కేంద్రం నుంచి తీసుకొచ్చిన రూ.120 కోట్లు గత దారి మళ్లించిందన్నారు. ఆ నిధులు ఏవిధంగా వాడారో కూడా తెలియడం లేదన్నారు. దారి మళ్లిన రూ.120 కోట్లను రాబట్టడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారని, ఈ విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతోందని స్పష్టం చేశారు. ఏళ్ల తరబడి ఆప్కోలో మురుగు పోతున్న పాత స్టాక్ ను తొలగించి కొత్తగా కొనుగోలు చేసిన వస్త్రాలను అమ్మకాలకు పెడుతున్నామన్నారు. దీనివల్ల ఆప్కోలో అమ్మకాలు గణనీయంగా పెరిగాయన్నారు. చేనేత వస్త్రాల అమ్మకాలు మరింత పెరిగేలా టాటా, తనేరియా, బిర్లా సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నామన్నారు. వస్త్రాల తయారీలో నేతన్నల స్కిల్ పెరిగేలా బాపట్ల, గుంటూరు, తూర్పు గోదావరి, తిరుపతి, సత్యసాయి జిల్లాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

### నూతన పాలసీతో 2 లక్షల మందికి ఉపాధి

చేనేత రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో సీఎం చంద్రబాబు నాయుడు నూతన టెక్స్ టైల్స్ పాలసీని రూపకల్పన చేశారని మంత్రి సవిత తెలిపారు. ఈ పాలసీ ద్వారా రాష్ట్రంలో రూ.10 వేల కోట్ల పెట్టుబడులు రాబట్టే చర్యలు తీసుకుంటున్నామన్నారు. నూతన పాలసీతో చేనేత రంగంలో రెండు లక్షల మందికి ఉపాధి కల్పించాలన్నది ప్రధాన ఉద్దేశమన్నారు. చేనేత ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేసి చేనేత వస్త్రాల అమ్మకాలను పెంచామన్నారు. ఈ కామర్స్ లోనూ చేనేత అమ్మకాలు చేస్తున్నామని, ఆన్ లైన్ సేల్స్ ద్వారా అమ్మకాలు మరింత పెరిగాయని తెలిపారు. గత ప్రభుత్వంలో నేతన్న భరోసా పథకం మాత్రమే అమలు చేసి చేతులు దులుపుకుందని, ఈ పథకం అమలులో అర్హత లేని వైసీపీ కార్యకర్తలకు 40 వేల మందికి లబ్ధి చేకూర్చారని మంత్రి సవిత మండిపడ్డారు.

# సైనిక సంక్షేమానికి అండగా 'యోగ' రామారావు

## సైనిక సంక్షేమ నిధికి రూ. లక్ష విరాళం



శ్రీకాకుళం, ఫిబ్రవరి 13: భరతమాత ముద్దుబిడ్డలైన దేశ రక్షకుల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. యోగా గురువు, రామారావు ఉచిత గురుకుల సంస్థ (హైదరాబాద్) సహకారంతో 'సైనిక సంక్షేమ నిధి'కి ప్రకటించిన లక్ష రూపాయల చెక్కును శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ చేతులు మీదగా జిల్లా సైనిక సంక్షేమ అధికారి శైలజ కి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమరవీరుల కుటుంబాలకు, గాయపడిన సైనికుల పిల్లల ఉన్నత చదువులకు ఈ నిధి ఎంతో తోడ్పడుతుందన్నారు. రామారావు సేవలు స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. సైనిక సంక్షేమ శాఖ సిబ్బంది బైరి మురళి పాల్గొన్నారు.

# పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం




శ్రీకాకుళం, ఫిబ్రవరి 13: త్వరలో జరగనున్న ఇంటర్మీడియట్, పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఏపీ సచివాలయంలోని సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి ఆయన పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి జిల్లాలో పరీక్షల సన్నద్ధత, ఇతర అభివృద్ధి పనులపై సీఎస్‌కు వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, ఫర్నిచర్, విద్యుత్ వంటి మౌలిక వసతులను ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత పాటిస్తూ, ఎక్కడా అక్రమాలకు తావులేకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ సేవల్లో 'సానుకూల ప్రజా దృక్పథం' పెంపొందించడం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్ ప్రక్రియను వేగవంతం చేయడంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా స్థాయి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రీ-సర్వే సమస్యల పరిష్కారమే లక్ష్యం



శ్రీకాకుళం, ఫిబ్రవరి 13: రీ-సర్వే ప్రక్రియలో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులను అధిగమించి, రైతులకు పారదర్శకమైన సేవలు అందించడమే ప్రాధాన్యతగా పనిచేయాలని సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జోషుల పేర్కొన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రెవెన్యూ, సర్వే అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. శ్రీకాకుళం ఆర్డీఓ సాయి ప్రత్యూష, ఏడీ జోషుల ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణలో రీ-సర్వే అనంతరం ఎదురవుతున్న క్షేత్రస్థాయి సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ.. రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లో జాయింట్ ఎల్పిఎం, అలాగే విస్తీర్ణంలో ఉన్న వ్యత్యాసాలను తక్షణమే సరిచేయాలని ఆదేశించారు. పొరపాట్లను సవరించడం ద్వారా భూ యజమానులకు భరోసా కల్పించాలని భూ రికార్డులు పక్కాగా ఉంటేనే ప్రభుత్వ పథకాలు రైతులకు సక్రమంగా, త్వరితగతిన అందుతాయని వారు స్పష్టం చేశారు. రీ-సర్వే వల్ల రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా, క్షేత్రస్థాయిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని వివరించారు. భూముల సరిహద్దులు, విస్తీర్ణం లెక్కల్లో కచ్చితత్వం పాటించాలని సిబ్బందికి సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో శ్రీకాకుళం డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, ఆర్.ఎస్.డి.టిలు, మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లు, వి.ఆర్.ఓలు పాల్గొన్నారు.

# 17న జాతీయ నులి పురుగుల నిర్మూలన దినము"

కడప ఫిబ్రవరి 13: మానవుల శరీరంలో నులి పురుగులు ఉండడం వలన రక్తహీనత పోషకాల లోపము, ఆకలి మందగించడం, బలహీనత, కడుపు నొప్పి , వికారం, విరేచనాలు మరియు మలంలో రక్తము పడుట వంటి సమస్యలతో భాధపడటమే కాకుండా ఎదుగుదల లోపిస్తుంది. ముఖ్యంగా పిల్లలు మరియు కౌమారులలో ఈ సమస్యను అధిగమించడానికి : 17.02.2026వ తేదిన "జాతీయ నులి పురుగుల నిర్మూలన దినము" సందర్బంగా దేశ వ్యాప్తంగా 01 నుండీ 02 సంవత్సరాలలోపు పిల్లలకు 200 మిగ్రా. మరియు 03 నుండీ 19 సంవత్సరాలలోపు పిల్లలకు "ఆల్బెండజోల్" 400 మిగ్రా. మాత్రలు పాఠశాలలు, కళాశాలలు మరియు అంగన్వాడి కేంద్రములలో మధ్యాహ్న భోజనం తరువాత మింగిస్తారు. పాఠశాలలకు వెళ్ళని పిల్లలు అంగన్ వాడి కేంద్రములలో మింగించడం జరుగుతుంది. నులి పురుగుల నివారణ మందు తీసుకోవడం ద్వారా రక్తహీనత నియంత్రించబడి పోషకాల గ్రాహ్యత పెరగడమే కాకుండా వ్యాధినిరోధక శక్తి పెరిగి ఏకాగ్రత మరియు,నేర్చుకోగల సామర్థ్యం పెరుగుతుంది. ఈ సందర్భంగా అన్ని పాఠశాలలు మరియు అంగన్వాడి కేంద్రాలలో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత,(గోర్లు కత్తిరించుకోవడం, భోజనానికి ముందు, మల విసర్జన తరువాత చేతులు సబ్బుతో కడుక్కోవడం )కాళ్ళకు చెప్పులు ధరించడం, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకుండా మరుగు దొడ్లను వాడటం , వంటి అంశాలపై "ఆరోగ్యవిద్య" ద్వారా అవగాహన కల్పిస్తారు . జిల్లా వ్యాప్తంగాప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలు మరియు అంగన్ వాడి కేంద్రాలలో 1నుండి 19 సంవతరాలలోపు పిల్లలకు 17.02.2026 తేదీన మరియు 24.02.2026 తేదిన నులి పురుగుల నివారణ మందు మింగిస్తారు. వైద్య ఆరోగ్యసిబ్బంది, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు, ఆశా కార్యకర్తలు మరియు అంగన్ వాడి కార్యకర్తలు, స్వయం సహాయక బృందాలు, కలసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుచున్నాము.

# రెడ్ డ్రెస్ లో మానస అందాలు..





సోషల్ మీడియాను ఈ మధ్య సెలబ్రిటీలు పాపులారిటీ సంపాదించుకోవడానికి ఆయుధంగా మలుచుకుంటున్నారు. అందులో భాగంగానే అందాలు ఆరబోస్తూ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా తమ ట్రెండీ ఫ్యాషన్స్ తో అటు ఫ్యాషన్ ప్రియులను కూడా మెప్పిస్తున్నారు. ముఖ్యంగా తమ డ్రెస్ సెన్స్ తో అమ్మాయిలకు సరికొత్త ఫ్యాషన్ ను పరిచయం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మధ్యకాలంలో కాలేజ్ కి వెళ్ళే అమ్మాయిలు కూడా హీరోయిన్స్ డ్రెస్సింగ్ ను ఫాలో అవుతున్నారు అంటే ఇక సెలబ్రిటీలు ఏ రేంజ్ లో యువతను ఆకట్టుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు. కాలానుకనుగుణంగా చాలా అందంగా తయారవుతూ అభిమానులను ఆకట్టుకుంటున్న ఈ ముద్దుగుమ్మలు.. అటు ఫాలోవర్స్ ని కూడా పెంచుకుంటున్నారు. ఒకవైపు అందాలు ఆరబోస్తూ మరొకవైపు కొన్ని ఉత్పత్తులను ప్రమోట్ చేస్తూ భారీగా ఆదాయాన్ని పెంపొందించుకుంటున్న విషయం తెలిసిందే . ఇదిలా ఉండగా ఇప్పుడు తన అందంతో ఆకట్టుకోవడమే కాకుండా తన సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఇలా ఘాటు మిర్చీలా రెడ్ డ్రెస్ లో ఫోటోలు షేర్ చేసి అందరినీ ఆకట్టుకుంది మానస వారణాసి.అందం , అభినయంతో అభిమానులను ఆకట్టుకునే ఈ చిన్నది సింపుల్ స్టైల్ తో మనసుకు హత్తుకునేలా ఫోటోలకు ఫోజులిచ్చింది. విషయంలోకి వెళ్తే.. సంతోష్ శోభన్ హీరోగా మానస వారణాసి హీరోయిన్గా తెరకెక్కుతున్న చిత్రం కపుల్ ఫ్రెండ్లీ . ఫిబ్రవరి 14వ తేదీన వాలెంటైన్స్ డే సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో ఇటీవల మంగళవారం హైదరాబాదులో ఒక ప్రెస్ మీట్ నిర్వహించింది. చిత్ర బృందం. అందులో భాగంగానే తన అద్భుతమైన డ్రెస్సింగ్ సెన్స్ తో అందర్నీ ఆకట్టుకున్న ఈమె.. అవే ఫోటోలను ఫోటోషూట్ నిర్వహించి సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఇందులో సింపుల్ స్టైల్ తో ఆకట్టుకుంటూనే మరొకవైపు గార్జియస్ లుక్ లో కనిపించి ఆడియన్స్ హృదయాలను దోచుకుంది. అసలు గుట్టు విప్పిన నిఖిల్ ఇకపోతే ఈ లుక్ లో ఈమెను చూసిన కొంతమంది అభిమానులు జూనియర్ అనుపమ అంటూ కామెంట్ కూడా చేస్తున్నారు. మొత్తానికైతే మానస వారణాసి పంచుకున్న ఈ లేటెస్ట్ ఫోటోషూట్ విపరీతంగా వైరల్గా మారింది. ఇకపోతే వాలెంటైన్స్ డే సందర్భంగా తన సినిమా విడుదలవుతున్న నేపథ్యంలో.. తాజాగా నిర్వహించిన ప్రెస్ మీట్ లో మానస వారణాసి మాట్లాడుతూ.. ప్రేమపై తన అభిప్రాయాన్ని చెప్పుకొచ్చింది. మనం మన ఇంట్లో మన కుటుంబ సభ్యుల మధ్య ఎంత భద్రతగా ఫీల్ అవుతామో ..ప్రేమికుడి వద్ద అంతే భద్రతగా ఉండాలి. అదే అసలైన ప్రేమకు నిర్వచనం అంటూ చెప్పుకొచ్చింది.. మొత్తానికైతే అటు తన నటనతోనే కాదు ఇటు అద్భుతమైన అభిప్రాయాలను పంచుకుంటూ వార్తల్లో నిలుస్తోంది మానస వారణాసి. మానస వారణాసి తెలంగాణకు చెందిన మోడల్.. కోకోకోల మ్యూజిక్ హాల్ 2021 భారతదేశం తరపున మిస్ వరల్డ్ పోటీలలో ప్రాతినిధ్యం వహించి పదవ స్థానంలో నిలిచింది.



# పవర్‌స్టార్ కోసం క్రేజీ ప్లాన్.. ఫ్యాన్స్‌కు పూనకాలే?

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ -ఓజీ- బ్లాక్ బస్టర్‌తో మళ్లీ ట్రాక్‌లోకి వచ్చేశారు. సుజీత్ డైరెక్ట్ చేసిన ఈ మూవీ పవన్ ఫ్యాన్స్‌ని ఫుల్ ఖుషీ చేసింది. బాక్సాఫీస్ వద్ద భానీ విజయాన్ని సాధించి వసూళ్ల పరంగానూ రికార్డులు సృష్టించింది. గత ఏడాది విడుదలైన సౌత్ సినిమాల్లో అత్యధిక వసూళ్లని రాబట్టిన మూవీగా నిలిచింది. పవన్ యుఫోరియా కారణంగా ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్లమేర కలెక్షన్స్‌ని రాబట్టిన విషయం తెలిసిందే. ఈ మూవీ అందించిన జోష్‌తో పవన్ ఇప్పుడు -ఉస్తాద్ భగత్‌సింగ్-లో నటిస్తున్న విషయం తెలిసిందే.-గబ్బర్‌సింగ్- వంటి బ్లాక్ బస్టర్ హిట్ మూవీ తరువాత హరీష్ శంకర్, పవన్ కల్యాణ్ కలిసి చేస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో, సినీ లవర్స్‌లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇందులో పవన్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నాడు. శ్రీలీల, రాశీఖన్నా హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. దర్శకుడు దశరథ్ స్క్రీన్‌ప్లే అందిస్తున్న ఈ మూవీ షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇప్పటికే అంచనాలు పెంచేసిన ఈ క్రేజీ యాక్షన్ డ్రామాని మార్చి 26న భారీ స్థాయిలో రిలీజ్ చేస్తున్నారు. సత్యదేవ్, అశుతోష్ రాణా, నవాబ్ షా, గౌతమి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. దళపతి విజయ్ హిట్ మూవీ -థేరీ- దీనికి ఆధారమని ప్రచారం జరుగుతోంది. కానీ హరీష్ శంకర్ మాత్రం ఇది రీమేక్ కాదని వాదిస్తున్నాడు. ఇదిలా ఉంటే దీని తరువాత పవన్ కల్యాణ్ స్టైలిస్ డైరెక్టర్ సురేందర్‌రెడ్డితో ఓ భారీ యాక్షన్ డ్రామాని చేయనున్న విషయం తెలిసిందే.



వక్కంతం వంశీ స్టోరీ అందిస్తున్న ఈ మూవీని రామ్ తాళ్లూరి నిర్మించనున్నారు. ఇది అన్నా దమ్ముల నేపథ్యంలో సాగే పవర్ ఫుల్ స్టోరీ అని తెలుస్తోంది. అసలు గుట్టు విప్పిన నిఖిల్ అంతా ఓకే మరి తమ్ముడిగా పవన్‌కు ఎవరు నటిస్తారు? అన్నది ఇప్పుడు అందరిలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఓ క్రేజీ హీరోని పవన్‌కు సోదరుడి క్యారెక్టర్ కోసం సురేందర్ రెడ్డి ట్రై చేస్తున్నారట. తను ఓకే అంటే థియేటర్లలో పూనకాలేనని తెలుస్తోంది. ఇంతకీ పవన్ కల్యాణ్‌కు తమ్ముడిగా సురేందర్‌రెడ్డి ట్రై చేస్తున్న యంగ్ హీరో మరెవరో కాదని, రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ అని ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. ప్రస్తుతం విజయ్ దేవరకొండ -రౌడీ జనార్థన-, -రణబాలి- వంటి పాన్ ఇండియా సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఈ రెండు కూడా తనకు చాలా ఇంపార్టెంట్. ఇలాంటి సమయంలో విజయ్ దేవరకొండ...పవన్ కోసం తమ్ముడిగా నటిస్తాడంటే కష్టమే. ఆ అవకాశం లేదు. కానీ సురేందర్‌రెడ్డి ట్రై చేస్తే అవుతుందని ఓ వర్గం అంటున్నారు. ఏది ఏమైనా వరుస పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్న విజయ్ దేవరకొండ ..సురేందర్‌రెడ్డి ఆఫర్‌ని అంగీకరించే అవకాశమే లేదని, పవన్‌కు తను తమ్ముడి కనిపింకపోవచ్చని రౌడీ ఫ్యాన్స్ అంటున్నారు.

# మినీ ఫ్రాక్ లో పిచ్చెక్కిస్తున్న సిమ్రాన్ చౌదరి..



ఒకవైపు సినిమాలతో బిజీగా ఉంటూనే.. మరొకవైపు అభిమానులను అలరించడానికి నిత్యం పరితపిస్తున్న హీరోయిన్స్ ఎంతోమంది ఉన్నారు. ముఖానికి మేకప్ వేసుకుని కెమెరా ముందు దర్శనమిచ్చే ఈ అమ్మాయిలు.. తమ అందాలతో యువతను విపరీతంగా అలరిస్తున్నారు అనడంలో సందేహం లేదు. నిత్యం సినిమా షూటింగ్ లతో బిజీగా ఉండే ఈ హీరోయిన్స్ అభిమానులను ఎప్పటికప్పుడు అలరించడానికి భిన్న విభిన్నమైన వస్త్రధారణలతో అలరిస్తున్న విషయం తెలిసిందే. ఇకపోతే ఫోటోషూట్ అంటూ ప్రత్యేకంగా కొన్ని ప్రదేశాలను కూడా ఎంపిక చేసుకొని తమ అందాలతో ఆడియన్స్ హృదయాలను దోచుకుంటున్నారు. అందులో భాగంగానే ప్రముఖ యంగ్ బ్యూటీ సిమ్రాన్ చౌదరి కూడా తన అందాలతో ఆకట్టుకోవడానికి మరోసారి అభిమానుల ముందుకు వచ్చేసింది. అయితే ఈసారి తన ఫోటోషూట్ ను టెన్నిస్ కోర్టు నుంచి షేర్ చేసుకోవడం గమనార్హం. స్కై బ్లూ అండ్ వైట్ మినీ స్కర్ట్ ధరించి తన అందాలతో మెస్మరైజ్ చేసింది. పైగా ఉల్లి పొరలాంటి వైట్ కలర్ షర్ట్ ధరించి పలు రకాల ఫోజులతో యువతను విపరీతంగా ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా సిమ్రాన్ చౌదరి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడమే కాకుండా అమ్మడి అందానికి ముగ్ధులవుతున్నారు. విశ్వక్ సేన్ పాగల్, అథర్వ వంటి చిత్రాలతో భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న సిమ్రాన్ చౌదరి ఈ ఏడాది 'వనవీర' సినిమాతో కొత్త సంవత్సరాన్ని ప్రారంభించింది. 2026 జనవరి 1న విడుదలైన తెలుగు యాక్షన్ డ్రామా చిత్రంగా వచ్చిన ఈ చిత్రానికి అవినాష్ తిరువీధుల దర్శకత్వం వహించారు. నందు విజయ్ కృష్ణ తో కలిసి నటించారు. పౌరాణిక ప్రేరేపిత యాక్షన్ చిత్రమే కానీ అంచనాలు పెద్దగా లేకపోవడం వల్ల ఈ సినిమా బాక్సాఫీస్ వద్దగా రాణించలేదు. ఈ చిత్రానికి వివేక్ సాగర్ సంగీతాన్ని అందించారు. మరోవైపు టీవీ సిరీస్ 'మిషన్ తఫాసీ' లో కూడా నటిస్తోంది. ప్రస్తుతం ఇది షూటింగ్ దశలో ఉన్న విషయం తెలిసిందే. అలాగే తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న 'ఈ నగరానికి ఏమైంది?' సీక్వెల్ లో కూడా నటిస్తోంది. ప్రస్తుతం ఈ నగరానికి ఏమైంది రిపీట్ ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా షూటింగ్ జరుపుకుంటుంది. కాలేజ్ ఫ్రెండ్షిప్, ఫన్, కలలు వంటి అంశాలను మిళితం చేస్తూ చాలా సహజంగా చూపించిన ఈ నగరానికి ఏమైంది అనే సినిమా అప్పట్లో సూపర్ హిట్ గా నిలిచింది . ఇప్పుడు ఆ సినిమాకు కొనసాగింపుగా ఈ నగరానికి ఏమైంది రిపీట్ అంటూ ప్రేక్షకుల ముందుకు రానున్నారు. అక్టోబర్ లేదా నవంబర్ నెలలో ఈ సినిమాను విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కూడా శరవేగంగా సాగుతోంది. మొత్తానికైతే సిమ్రాన్ చౌదరి ఇలా ఒకవైపు వరుస సినిమాలలో హీరోయిన్గా నటిస్తూనే.. మరొకవైపు అందాలు ఆరబోస్తూ అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది.



# 2027:టాప్ క్రేజీ పాన్ ఇండియా మూవీస్ ఇవే!





పాన్ ఇండియా సినిమాల ప్రవాహం తరువాత ఎక్కడా చూసినా, ఏ నోట విన్నా వినిపిస్తున్న మాట సౌత్..సౌత్.. బాలీవుడ్ ప్రభావం భారీగా తగ్గడం, క్రేజీ స్టార్ల సినిమాలు బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్లుగా మారడంతో సౌత్‌తో పాటు నార్త్ ప్రేక్షకులు కూడా ఇప్పుడు సౌత్ సినిమాల జపం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది సౌత్ నుంచి భారీ క్రేజీ సినిమాలు బాక్సాఫీస్ వద్ద సందడి చేయబోతున్నాయి. వేల కోట్ల మేర బిజినెస్ చేయడానికి రెడీ అవుతున్నాయి. అందులో టాప్ 4 సినిమాలపై ఇప్పుడు ప్రత్యేకమైన చర్చ జరుగుతోంది. 2027లో అత్యంత హైప్‌పి సొంతం చేసుకున్న సినిమాలు రజనీ-కమల్‌ల కాంబినేషన్‌ల రానున్న భారీ మల్టీస్టారర్ ఒకటి. ఇదే తరహాలో అల్లు అర్జున్, అట్లీల కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ పాన్ వరల్డ్ మూవీ మరొకటి. జక్కన్న, సూపర్ స్టార్ మహేష్‌బాబుల తొలి కాంబినేషన్‌లో రూపొందుతున్న -వారణాసి- మూడవది. క్రేజీ సినిమాలతో దర్శకుడిగా ప్రత్యేకతను చాటుకుంటున్న సందీప్‌రెడ్డి వంగ, ప్రభాస్ కలయికలో రూపొందుతున్న మోస్ట్ యాంటిసీపేటెడ్ మూవీ -స్పిరిట్- నాలుగవది. ఈ వరుసలో రజనీ- కమల్ మూవీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిందే. దాదాపు 46 విరామం తరువాత మళ్లీ వీరిద్దరు కలిసి చేస్తున్న భారీ మల్టీస్టారర్ మూవీగా దీన్ని చెబుతున్నారు. డార్క్ కామెడీ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ మూవీకి -జైలర్- డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించనున్నాడు. ఇటీవలే దీనికి సంబంధించిన ఓ ప్రోమోని కూడా షూట్ చేసినట్టుగా తెలిసింది. ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలున్నాయి. 80వ దశకం నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా దీన్ని నెల్సన్ తెరకెక్కించబోతున్నాడు. బిజినెస్ కూడా రికార్డు స్థాయిలో జరగనున్న ఈ మూవీ 2027లో వన్ ఆఫ్ ద టాప్ టాక్డ్ మూవీగా నిలుస్తుందని తెలుస్తోంది. -పుష్ప 2- వంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తరువాత బన్నీ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ డైరెక్షన్‌లో భారీ పాన్ వరల్డ్ మూవీకి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. దీపిక పదుకునే మెయిన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీని హాలీవుడ్ స్టార్ సూపర్ హీరో మూవీగా తెరకెక్కిస్తున్నారు. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలోనే అత్యంత భారీ బడ్జెట్ ఫిల్మ్‌గా దీన్ని రూపొందిస్తున్నారు. రష్మిక మందన్న, మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. అయితే రష్మిక ఇప్పటికే సెట్‌లోకి ఎంట్రీ ఇవ్వడం, యాక్షన్ ఘట్టాల్లో పాల్గొనడంతో సినిమాపై అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి. హాలీవుడ్ టెక్నీషియన్‌లు ఈ మూవీకి వర్క్ చేస్తున్నారు. ఇది వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక సూపర్‌స్టార్ మహేష్ బాబు, జక్కన్నల తొలి కాంబినేషన్‌లో రూపొందుతున్న మూవీ -వారణాసి-. పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక విలన్ పాత్రలో నటిస్తుండగా గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రకాష్ రాజ్ కీలక పాత్రలో కనిపించనున్న ఈ మూవీని టైమ్ ట్రావెల్, మైథలాజికల్ డ్రామాగా రాజమౌళి తెరకెక్కిస్తున్నాడు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారిన ఈ మూవీ వచ్చే ఏడాది ఏప్రిల్ 7న రిలీజ్ కానుంది. ప్రభాస్ నటిస్తున్న భారీ యాక్షన్ డ్రామా -స్పిరిట్-. సందీప్‌రెడ్డి వంగ దర్శకుడు. ప్రకాష్‌రాజ్, కాంచన, వివేక్ ఓబెరాయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. త్రిప్తి దిమ్రీ హీరోయిన్. ప్రభాస్ ఫస్ట్ టైమ్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్న ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాతో బాక్సాఫీస్ రికార్డ్స్‌ని తిరగరాయాలని సందీప్‌రెడ్డి వంగ ప్లాన్ చేస్తున్నాడు. వచ్చే ఏడాది మార్చి 5న పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. వీటితో పాటు -రామయణ 2- కూడా వచ్చే ఏడాదే రానుంది. 2027 దీపావళికి ఈ భారీ మూవీని రిలీజ్ చేయబోతున్నారు. ఫస్ట్ పార్ట్ 2026 దీపావళి సందర్భంగా నవంబర్ 8న రిలీజ్ కాబోతోంది.

# బాలయ్య, వంశీతో మూవీ.. పవన్ డైరెక్టర్ ప్లాన్ ఏంటి?

టాలీవుడ్ లో ఇంట్రెస్టింగ్ కాంబినేషన్లకు ఎప్పుడూ స్పెషల్ క్రేజ్ ఉంటుందని చెప్పాలి. అలాంటి మరొక కాంబో ఇప్పుడు ఫిక్స్ అయినట్లు టాక్ వినిపిస్తోంది. నటసింహం నందమూరి బాలకృష్ణ, ప్రముఖ నిర్మాత నాగవంశీ, దర్శకుడు హరీష్ శంకర్ కాంబోలో మూవీ దాదాపు ఖరారైనట్లు వార్తలు వస్తున్నాయి. మరికొద్ది రోజుల్లో అధికారిక ప్రకటన కూడా రానుందని వినికిడి అయితే చాలా కాలంగా బాలయ్యతో సినిమా చేయాలన్న ప్రయత్నంలో ఉన్న హరీష్ శంకర్ కు ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ దొరికిందన్న టాక్ వినిపిస్తోంది. నిజానికి మాస్ ఎంటర్టైన్మెంట్ సినిమాలు తీయడంలో హరీష్ శంకర్ టాలెంట్ తెలిసిందే. గబ్బర్ సింగ్, మిరపకాయ్, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ వంటి సినిమాలతో తన మార్క్ చూపించారు. ముఖ్యంగా స్టార్ హీరోలను మాస్ ఆడియన్స్ కు మరింత దగ్గర చేయడం ఆయన స్పెషాలిటీ. మిస్ ఇండియా కిరీటం మిస్ అయినా.. వెండితెర 'రంభ'గా ఆమె మేజిక్ తగ్గలేదు! ఇప్పుడు బాలయ్య బాడీ లాంగ్వేజ్ కు సరిపోయే పవర్ ఫుల్ స్టోరీ రెడీ చేశాడని సమాచారం. నాగవంశీ నిర్మాణంలో భారీ బడ్జెట్ తో ఆ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లనుందట. అయితే హరీష్ శంకర్ ప్రస్తుతం ఫామ్ లో లేరనే అభిప్రాయం చాలా మందిలో ఉంది. ఇటీవల రవితేజతో చేసిన మిస్టర్ బచ్చన్ సినిమా భారీ అంచనాల మధ్య విడుదలై బాక్సాఫీస్ వద్ద తీవ్ర నిరాశ కలిగించింది. డిజాస్టర్ గా నిలిచిన ఆ సినిమా తర్వాత హరీష్ కెరీర్ పై ప్రశ్నలు తలెత్తాయి. సాధారణంగా ఇలాంటి సమయంలో హీరోలు దర్శకుల సెలెక్షన్ విషయంలో జాగ్రత్త పడుతుంటారు. ఫ్లాప్ ట్రాక్ లో ఉన్న దర్శకులకు సినిమా చేసే ఛాన్స్ ఇవ్వడంలో కొంత వరకు ఆలోచిస్తారు. కానీ బాలయ్య మాత్రం వేరు. కథ నచ్చితే దర్శకుడి గత రిజల్ట్స్ ను పెద్దగా పట్టించుకోరని తెలిసిందే.టాలెంట్ ను నమ్మి అవకాశాలు ఇవ్వడం బాలయ్య స్టైల్. ఆ కారణంతోనే ఇప్పుడు హరీష్ శంకర్ కు ఛాన్స్ దక్కినట్లు తెలుస్తోంది. మరో విషయమేమిటంటే ఇప్పుడు హరీష్ శంకర్.. ఉస్తాద్ భగత్ సింగ్ మూవీతో బిజీగా ఉన్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో చేస్తున్న ఆ సినిమా మీద భారీ అంచనాలు ఉన్నాయి. మంచి హిట్ గా నిలిస్తే హరీష్ కు మళ్లీ మాస్ డైరెక్టర్ గా స్ట్రాంగ్ రీఎంట్రీ దక్కే అవకాశం ఉంది. అప్పుడు బాలయ్య ప్రాజెక్ట్ కూ మరింత బూస్ట్ వచ్చే ఛాన్స్ ఉంది. మార్కెట్, బిజినెస్ పరంగా కూడా హైప్ పెరుగుతుందనే చెప్పాలి. ఏదేమైనా బాలయ్య- హరీష్ శంకర్ కాంబో నిజమైతే మాస్ ప్రేక్షకులకు పండగే. పవర్ ఫుల్ డైలాగులు, యాక్షన్ ఎలిమెంట్స్, ఎమోషన్స్ తో పక్కా కమర్షియల్ ఎంటర్టైనర్ మూవీ రూపొందే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో అఫీషియల్ అనౌన్స్మెంట్ కోసం అభిమానులు ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు.

